ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం   fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 188 పేజీలు: 18+16 వెల: 6.50

ఆర్టికల్ 370 రద్దుకు ఐదేళ్లు పూర్తి
సర్వేలో ట్రంప్‌ను దాటేసిన కమలా హారిస్ 5లో

# బంగ్లాదేశ్‌లో సైనిక పాలన



## కొనసాగుతున్న 'కోటా' హింస

ప్రధాని షేక్ హసీనా రాజీనామా

మిలిటరీ హెలికాప్టర్‌లో దేశం వీడిన ప్రధాని

పాలన పగ్గాలు చేపట్టిన ఆర్మీ చీఫ్



**ధాకా, ఆగస్టు 5:** బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం కుప్పకూలింది. బంగ్లాదేశ్ విముక్తి కోసం పోరాడిన అమరవీరుల కుటుంబాల్లోని వారికి ఉద్యోగాల్లో 30శాతం రిజర్వేషన్లపై అట్టుడికిపోయిన బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ అమలవుతోంది. రానురాను తీవ్రతరం కావడంతో బంగ్లాదేశ్‌లో ఆర్మీ చీఫ్ పాలన >>3

## యూపిలో హిండన్ ఎయిర్‌బేస్ నుంచి లండన్‌కు షేక్ హసీనా


**న్యూఢిల్లీ,ఆగస్టు 5:** బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా భారత్ మీదుగా లండన్ వెళ్లేందుకు మార్గం సులభతరంచేసుకున్నారు. ధాకానుంచి ఆమె బయలుదేరిన ఆర్మీ హెలికాప్టర్ ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోఉన్న హిండన్ ఎయిర్‌బేస్‌లో దిగింది. అక్కడినుంచే ఆమె నేరుగా లండన్‌కు ప్రత్యేక విమానంలో వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు.76 ఏళ్ల ఐదుపర్యాయాలు >>3

# పెట్టుబడులతో రండి

## తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు మీరే..

## న్యూజెర్సీలో ప్రవాసులతో సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు5:** రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళనానికి వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా దారి పొడవునా భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'తెలంగాణ మీ జన్మ భూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్‌గా లభిస్తుంది' అని ఎన్నారైలలో ఉత్సాహం నింపారు. గత సంవత్సరం టిపిసిసి అధ్యక్షుని హోదాలో అమెరికాకు వచ్చాను, పదేండ్లపాటుసాగిన దుష్పరిపాలనను, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన >>2



న్యూజెర్సీలో కాగ్నిజెంట్ సిఇఒ రవికుమార్‌ను సత్కరిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు, సిఎస్ శాంతకుమారి, జయేశ్ రంజన్

## హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

### 15 వేల మంది యువతకు ఉద్యోగాలు

### సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధి బృందం చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు5:** ప్రపంచ స్థాయిలో ఐటీ రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో దాదాపు 15వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. 20వేల మంది ఉద్యోగులుండేలా పది లక్షల స్థలంలో ఈ సెంటర్‌ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశం >>2



## స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర

### న్యూజెర్సీ ప్రవాసుల సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు5:** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ స్కిల్ యునివర్సిటీ'కి చైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ అధినేత, పద్మభూషణ్ ఆనంద్ మహీంద్రా వ్యవహరిస్తారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఆదివారం నూజెర్సీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ చైర్మన్‌గా వ్యవహరించాలని తాను కోరటంతో ఆనంద్ మహీంద్రా అంగీకరించారని,కొద్ది రోజుల్లోనే ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. తెలంగాణ యువతను ప్రపంచంలోనే ఉత్తమ నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన, తెలంగాణ >>2

కవిత బెయిల్‌పై విచారణ వాయిదా 7లో



## మెరుగు పడిన రాష్ట్ర ఆదాయం

### అదనంగా రూ.3 వేల కోట్లు

### ఆదాయం రూ.48,790 కోట్లు

### రూ.45,320 కోట్ల ఖర్చు

**హైదరాబాద్, అగస్టు 5, ప్రభాతవార్త:** ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి క్వార్టర్‌లో (ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ) రాష్ట్ర ఖజానాకు అన్ని విధాలుగాను మొత్తం 48.790 కోట్ల రూపాయలు చేరింది. ఇందులో వ్యయం 45,320 కోట్ల రూపాయలుగా ఉంది. అలాగే రెవెన్యూ లోటు 3,652 కోట్ల రూపాయలుగా కాగా, ఆర్థిక లోటు 13,171 కోట్ల రూపాయలుగా ఉంది. ఈ మేరకు ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి గాను ఆదాయ, వ్యయాలకు సంబంధించిన లెక్కల నివేదికను రాష్ట్ర ఆర్థిక శాఖ రూపొందించింది. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జూన్ >>2

# కెసిఆర్‌కు కోర్టు నోటీసులు

## మేడిగడ్డ కేసులో వచ్చేనెల 5న హాజరుకావాలన్న న్యాయస్థానం

## మరో 8 మందికి నోటీసులు జారీచేసిన భూపాలపల్లి కోర్టు



**భూపాలపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు చెప్పుకుంటున్న మేడిగడ్డ బ్యారేజి వ్యవహారంలో మాజీ సీఎం కేసిఆర్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు సెప్టెంబర్ 5న వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. మాజీ సీఎం కేసిఆర్‌తో సహా మరో 8 మందికీ నోటీసులు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి పట్టణంకు చెందిన సామాజికవేత్త నాగవెల్లి రాజలింగమూర్తి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను స్వీకరించిన కోర్టు సెప్టెంబర్ 5న విచారణ జరపనున్నట్లు పేర్కొంది. గతంలో భూపాలపల్లి ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపల్ జ్యూడిషియల్ మెజిస్టేట్ కోర్టులో విచారణ అనంతరం రివిజన్ పిటిషన్ దాఖలు చేయటంతో ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జీ విచారణ జరపనున్నారు. మేడిగడ్డ కుంగుబాటుపై గత ఏడాది అక్టోబర్ 25న భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో నాగవెల్లి రాజలింగమూర్తి పిర్యాదు చేశారు. తర్వాత జిల్లా ఎస్పీ, డిజిపిలకు కూడా విచారణ జరపాలని కోరుతూ పిర్యాదు చేయటం జరిగింది. పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయనందున కోర్టును ఆశ్రయించినట్లు నాగవెల్లి రాజలింగమూర్తి రివిజన్ పిటిషన్‌లో పేర్కొన్నారు.

**మేడిగడ్డలో ఏమి జరిగింది...**

కోట్లాది రూపాయల వ్యయంతో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవటానికి అప్పటి సీఎం కేసిఆర్ ప్రజాధనంను దుర్వినియోగం కావటంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం నీరుకారిపోయిందని, ప్రాజెక్టులోని ఎడవ పిల్లర్ కుంగిపోయిందని, ఇందుకు కారకులైన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌తో పాటు ఇందుకు కారకులైన వారిపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని భూపాలపల్లి ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలైంది. గతంలో రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీ, స్థానిక పోలీసులకు పిర్యాదు చేసినప్పటికి రాజకీయపరమైన ఒత్తిళ్లతో అప్పట్లో కేసునమోదు కాలేదు. దీంతో హైకోర్టును ఆశ్రయించారు.

**మొత్తం 8 మందిపై విచారణ**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డకు డిజైన్ మొదలు నిర్మాణంలో నాణ్యతాలోపం, నిర్వహణలో నిర్లక్ష్యం వరకు అప్పటి సీఎం కేసిఆర్, ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు, ఇరిగేషన్ సెక్రటరీ రజత్‌కుమార్, సీఎంఓ కార్యదర్శి స్మితసబర్వాల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ హరిరామ్, చీఫ్ ఇంజనీర్ శ్రీధర్, ప్రాజెక్టు కాంట్రాక్ట్ దక్కించుకున్న మెఘా నిర్మాణ సంస్థ అధినేత కృష్ణారెడ్డి, బ్యారేజి నిర్మించిన ఎల్అండ్‌టీ జనరల్ మేనేజర్ సురేష్‌కుమార్‌లను పిటిషనర్ ప్రతివాదులను చేయటంతో భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జీ జూలై 28న ఉత్తర్వులు జారీ చేయగా ఈ మేరకు వారికి నోటీసులు అందినట్లు సమాచారం. కేసిఆర్‌తో సహా ఎనిమిది మందిపై ఐపీసీ సెక్షన్ 120బి, 420, 386, 406, >>2

# పరిశ్రమలు పెట్టేందుకు వస్తే యువతను ప్రోత్సహిస్తాం


## రుణాలతో పాటు అన్ని వసతులు కల్పిస్తాం

### అన్నిరంగాల విస్తరణతోనే మధిర సమగ్రాభివృద్ధి

### రూ.44 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన

### యేడాదికి రూ.20 వేలకోట్లు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు

### ఇండస్ట్రియల్ పార్క్‌కు భూమిపూజలో డిప్యూటీ సిఎం భట్టి



మధిరలో ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రసంగిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి

**మధిర,ఆగస్టు5 ప్రభాతవార్త:** వ్యవసాయాధారిత ప్రాంతంగా ఉన్న మధిర నియోజకవర్గంలో వ్యవసాయంతో పాటు పారిశ్రామికీకరణ,సేవారంగాల విస్తరణతో ఆప్రాంతాన్ని సమగ్రాభివృద్ధి చేసేందుకు సిద్దంగా ఉన్నానని మధిర శాసనసభ్యులు, డిప్యూటీ సిఎం మల్లుభట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మధిర మండల పరిధిలోని యండపల్లిరెవెన్యూలో సుమారు 84ఎకరాలలో ఏర్పాటుకానున్న ఎంఎస్ఎంఇ ఇండస్ట్రియల్ పార్క్‌కు గాను భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా మధిర నియోజకవర్గ ప్రజల కల సాకారం కానున్నదన్నారు. మధిర ప్రాంతం పూర్తిగా వ్యవసాయాధారిత ప్రాంతంగా ఉన్నదని, ఇది తప్ప ప్రత్యామ్నాయ ఆదాయమార్గాలు లేవన్నారు. ఈప్రాంతంలోని రైతులు,కూలీలు, ఇతర వర్గాలకు చెందిన వారి పిల్లలు ఉన్నతవిద్యాభాసం >>2

# పెద్దవాగు మరమ్మతుల కోసం కేంద్ర సాయం కోరండి

## గోదావరి నదీ యాజమాన్య బోర్డు తెలుగు రాష్ట్రాలకు సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు5:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల కొట్టుకుపోయిన పెద్దవాగు ప్రాజెక్టు మరమ్మతులు,ఇతర పనుల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం పొందే అవకాశాన్ని పరిశీలించాలని గోదావరినదీ యాజమాన్య బోర్డు రెండు తెలుగు రాష్ట్రాలకు సూచించింది. డ్యామ్ రీహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్,కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అండ్ వాటర్ మేనేజ్‌మెంట్ పథకాల ద్వారా నిధుల కోసం ప్రయత్నించాలని జిఆర్ఎంబీ చైర్మన్ ముకేశ్ కుమార్ సిన్హా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంజనీర్లకుతెలిపారు. పెదవాగు ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై రెండు రాష్ట్రాల ఇంజనీర్లతో బోర్డు హైదరాబాద్ జలసౌధలో సమావేశమైంది. చైర్మన్ ముకేశ్‌కుమార్ సిన్హా నేతృత్వంలో జరిగిన సమావేశంలో గోదావరి బోర్డు సభ్యులు రాజీవ్‌కుమార్ కనోడియా, ఎస్ఈ ప్రసాద్‌తో పాటు తెలంగాణ నుంచి ఈఈ సురేశ్,ఏపీ నుంచి ఎస్ఈ దేవ ప్రకాశ్, ఇతర ఇంజనీర్లు హాజరయ్యారు. పెద్దవాగు ప్రాజెక్టు పరిస్థితి, ఇటీవల కొట్టుకుపోయిన ఉదంతంలో జరిగిన నష్టం,మరమ్మతుల గురించి సమావేశంలో ఇంజనీర్లువివరించారు. ప్రాజెక్టుకు తక్షణ మరమ్మతులు, ఆధునీకరణకు సంబంధించి గతంలో తీసుకున్న చర్యలు,సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు. రెండు రాష్ట్రాలు గతంలో అంగీకరించిన విధానంగా నిధుల నిష్పత్తిని కొనసాగించాలని జిఆర్ఎంబీ చైర్మన్ సూచించినట్లు తెలిసింది. తక్షణ మరమ్మతుల కోసం రూ.మూడున్నర కోట్ల వరకు అవసరమవుతాయని జిఎంఆర్‌బీ అంచనా వేసినట్లు సమాచారం. డ్యామ్ రీహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం ద్వారా ఆనకట్ట,సంబంధిత పనులు కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అండ్ వాటర్ మేనేజ్‌మెంట్ పథకం ద్వారా కాల్వలు,సంబంధిత పనులకు దరఖాస్తు చేయాలని రెండు రాష్ట్రాల ఇంజనీర్లకు సూచించినట్లు తెలిసింది. గత నెలలో కురిసిన భారీ వర్షాలు వరద పోటెత్తడంతో భద్రాద్రి,కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉమ్మడి రాష్ట్ర ప్రాజెక్టు పెద్దవాగుకు 250 మీటర్ల పొడవున గండి పడిని విషయం తెలిసిందే. దీంతో ఇటు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలు,అటు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లింది.



# సాగర్‌లో కృష్ణమ్మ పరవళ్లు

## నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీ వరద

### 14 గేట్లు ఎత్తి నీటి విడుదల

**నాగార్జునసాగర్ 5 ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా ఈ సంవత్సరం పూర్తిస్థాయిలో రెండు పంటలకు సాగునీరు అందిస్తామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ నీటి సామర్థ్యానికి >>2

# అలుగుపారకుండా అలసిన చెరువు

## అన్నదాత కళ్లలో ఇంకుతున్న ఆనందం

### 21శాతం అధిక వర్షపాతం

### రాష్ట్రంలో నమోదైనా.. సగమైనా నిండని 21వేల చెరువులు

### మత్తడిదుంకుతున్న చెరువులు 3247 లోపే..

### 75 శాతం పైగా నీరు నిండిన చెరువులు 6735



జులై రెండోవారం వరకు పావు వంతైనా నీరురాక కళావిహీనంగా ఉన్న కొత్తపల్లి చెరువు



కరీంనగర్ మండంలోని చామనపల్లి అప్పన్న చెరువు



కరీంనగర్ జిల్లా చెర్లభూత్కూర్‌లోని ఊర చెరువు

**హైదరాబాద్, ఆగస్టు 5,ప్రభాతవార్త:** తెలంగాణలో చెరువులు అలుగు పారకుండా అలసిపోతున్నాయి.తెలంగాణ వ్యాప్తంగా సాధరణ వర్షాపాతం 395.8 మి.మి కంటే 21శాతం అధికంగా అంటే 477.9 మి.మి వర్షాపాతం నమోదైంది. ఈయేడు 17 జిల్లాలో అత్యధిక వర్షాపాతం 16జిల్లాలో సాధారణ వర్షాపాతం నమోదైంది. తెలంగాణలో ఎక్కడ కూడా లోటు వర్షాపాతం నమోదు కాలేదు. దుర్భిక్షవాతావర్ణం నెలకొనకపోయినా 21,296 చెరువులు సగం కూడా నిండకపోవడంతో అన్నదాత కళ్ళలో ఆనందం ఇంకిపోతున్నది . గత ఏడాది ఆగస్టు 5తేది నాటికి 570 ఎం.ఎం వర్షాపాతం నమోదు కావడంతో 21378 చెరువులు అలుగుపారుతూ నిండు కుండలను తలపించాయి. తెలంగాణ వ్యాప్తంగా 34716 చెరువుల్లో గత ఏడాది జళకళ సంతరించుకొంది. నైరుతి రుతుపవనా కాలంలో తెలంగాణలో 51 వర్షపురోజులు ఇప్పటికి నమోదైనా రాష్ట్రంలోని 47శాతం చెరువులలోకి కనీసం పావువంతు నీరు చేరలేదు. రైతులు పంటలు సాగు చేస్తూన్నా తీవ్రమై అనిశ్చితికి >>2



సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో భేటీ అయిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో గవర్నర్ జిష్ణుదేవ్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు5:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం సాయంత్ర ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిశారు. పార్లమెంట్ భవనంలోని అమిత్‌షాను ఆయన కార్యాలయంలో గవర్నర్ కలిశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను కేంద్ర హోం మంత్రికి గవర్నర్ వివరించారు.

## పరిశ్రమలు పెట్టేందుకు వస్తే
# యువతను ప్రోత్సహిస్తాం

>> చేసినా ఉపాధి అవకాశాల కోసం వేచిచూడాల్సిన పరిస్థితి ఉన్నదన్నారు. ప్రస్తుతం ఏర్పాటుచేయనున్న ఇండస్ట్రియల్‌పార్క్‌తో స్వశక్తితో పరిశ్రమలను నెలకొల్పేందుకు ఆలోచన లక్ష్యంతో ఉన్న వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. 84ఎకరాలలో ఏర్పాటుకానున్న పార్క్‌లో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు 33శాతం,బిసిలు,మహిళలకు భూకేటాయింపులో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే 500,1000,1500చ.గ.లుగా విభజించి కేటాయింపులు సరసమైన ధరలకు కేటాయించడం జరుగుతుందన్నారు. రూ.44కోట్లను అన్నిరకాలుగా ఈప్రాంతం అభివృద్ధి చేసేందుకు మౌళికసదుపాయాల కల్పనకు కేటాయించడం జరిగిందన్నారు. ఔత్సాహికులకు అన్నిరకాల ప్రోత్సాహకాలను అందించం జరుగుతుందని, ప్రభుత్వం ద్వారా బ్యాంకుల నుండి రుణాలను అందించేందుకు కూడా తోడ్పాటు ఉంటుందన్నారు. ప్రధానంగా వ్యవసాయాధారిత చిన్న,మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ఎక్కువ అవకాశం ఉందన్నారు. మధిర ప్రాంతం తెలంగాణ-ఆంధ్రరాష్ట్రాల సరిహద్దులో ఉన్నందున ప్రస్తుతం కొనసాగుతున్న రహదారుల విస్తరణతో పాటు కొత్తగా గ్రీన్‌ఫీల్డ్‌హైవే నిర్మాణంలతో అనుసంధానం ఉండనున్న నేపథ్యంలో మార్కెటింగ్ అవకాశాలు కూడా ఎక్కువగా ఉండనున్నాయన్న ఆశాభావం వ్యక్తంచేసారు. ఎక్కువ ఆదాయం వచ్చే రంగాలను ఎంచుకోవడం,అందిపుచ్చుకోవాలన్న ఆలోచనతో ఈపార్కును ఏర్పాటుచేయడం జరుగుతున్నదన్నారు. చదువు,వ్యాపార,వ్యవసాయ,పారిశ్రామిక,సేవారంగాల విస్తరణతో ఈప్రాంతాన్ని సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంతో అడుగులేయడం జరుగుతుందని భట్టివిక్రమార్క తెలిపారు.
మహిళాసంఘాల అభివృద్ధికి కృషి : స్వయంసహాయక సంఘాలకు ప్రతిఏడాది రూ.20వేల కోట్లను వడ్డీలేని రుణాలుగా ఐదేళ్ళలో లక్షకోట్లను మంజూరుచేసి వారి ఆర్థిక స్వావలంబనకు కృషిచేయడం జరుగుతుందని భట్టివిక్రమార్క తెలిపారు. ఈకార్యక్రమానికి మధిరలోనే పునాదిపడిందని అన్న ఆయన ఈడబ్బులు ఎక్కడ పెట్టుబడిపెట్టాలన్న ఆలోచన వారికి ఉండదని,అందుకే ప్రభుత్వమే పరిశ్రమలు,వ్యాపారానికి సంబంధించిన రిపోర్టులను,బ్యాంకు రుణాలను,మార్కెటింగ్ వసతులను కల్పించి పారిశ్రామికరంగంలో వారిని ప్రోత్సహించడంజరుగుతుందన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ప్రాంతంలో ప్రత్యేకంగా ఒక అధికారిని ఏర్పాటుచేయడం జరుగుతుందని, పరిశ్రమలను స్థాపించేందుకు వచ్చేవారి నుండి దరకాస్తులను తీసుకోవడంతో పాటు వారికి మార్గదర్శకాలను వివరించడం జరుగుతుందన్నారు.
ఈప్రాంతాలకు చెందిన వర్తకవ్యాపార వర్గాలు,ఔత్సాహికులు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని భట్టివిక్రమార్క కోరారు. ఈకార్యక్రమంలో టిజిఐఐసి ఛైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి,కార్పొరేషన్‌ఛైర్మన్‌లు రాయలనాగేశ్వరరావు, నాయుడుసత్యం,జిల్లాపరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్,డిసిసిబిఛైర్మన్ దొండపాటివెంకటేశ్వరరావు,జిల్లా పోలీస్‌కమీషనర్. ఐఐసిఎండి కళ్యాణ్‌చక్రవర్తి,డిజిఎం వినోద్‌కుమార్,జిఎం అజయ్‌కుమార్,ఎంపిపి మెండెంలలిత తదితరులున్నారు.

### అలుగుపారకుండా
## అలసిన చెరువు

>> గురవుతున్నారు. ఆగస్టు,సెప్టెంబర్ నెలలో వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో ప్రకృతితో జూదం ఆడుతూ రైతాంగం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు డ్రెస్పెల్ ఈ నైరుతి రుతుపవన కాలంలో నమోదు కాలేదు. గోదావరి బేసిన్‌లో డ్రైస్పెల్ వస్తే వరి,పత్తి, ఆరు తడిపంటలకు తీవ్ర నష్టం జరుగుతుంది. భూగర్భ జలాలు కూడా ఇటీవల గణీయంగా పడిపోయాయి.కృష్ణా బేసిన్‌లో జూరాల నుంచి నాగార్జున సాగర్ వరకు ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. చెరువులు నింపడానికి ఆ నీటిని ఉపయోగించుకోవడానికి వెసులబాటు ఉంది. గోదావరి బేసిన్‌లో మేడిగడ్డ కుంగిపోవడంతో ఉత్తరతెలంగాణ జిల్లాలకు చెందిన రైతాంగం పంటల పరిస్థితి దినదినగండం నూరెళ్ళ ఆయుష్షులా మారింది. తెలంగాణ వ్యాప్తంగా 15131 చెరువుల్లోకి 25శాతం నీరు రాకపోవడంతో ఆ చెరువు ఆయకట్టు పరిధిలో ఆరుతడి పంటలు వేసుకోవడానికి కూడా రైతులు అనిశ్చితికి గురవుతున్నారు.తెలంగాణ వ్యాప్తంగా భారీ,మధ్య, చిన్న,ఐడిసి స్కీమ్‌ల కింద 73.57లక్షల ఎకరాల ఆయకట్టు ఏర్పాటు చేయగా మరో 31.50లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేశారు. తెలంగాణలో మిషన్ కాకతీయ పథకం కింద నాలుగు దశల్లో 27627 చెరువులు పునరుద్దరణ చేయడంతో ఆయకట్టు గత దశాబ్దకాలంగా పెరిగింది. మిషన్ కాకతీయ కారణంగా తెలంగాణలోని 34716 చెరువుల కింద 24.50లక్షల ఎకరాలకు సాగువసతి పెరిగింది. ప్రస్తుతం అందులో కేవలం 3247 చెరువుల్లో మాత్రమే మత్తడి దుంకుతున్నాయి. ములుగు సర్కిల్ పరిధిలో అత్యధికంగా 1012 చెరువులు మత్తడి దుంకుతున్నాయి.కుమురంభీం,నిర్మల్,నిజామాబాద్ , జగిత్యాల,పెద్దపల్లి,జయశంకర్‌భూపాలపల్లి, కరీంనగర్, రాజన్నసిరిసిల్ల, వికారాబాద్, మహబూబ్‌నగర్,జోగులాంబ,నాగర్‌కర్నూల్, నల్లగొండ, ములుగు, నారాయణపేట జిల్లాలో సాధరణం కంటే అత్యధిక వర్షాపాతం నమోదైంది. మిగితా జిల్లాలో సాధారణ వర్షాపాతం కురిసినప్పటికి చెరువులు పూర్తిస్థాయిలో నీటి మట్టం చేరుకోలేదు.గతంలో పదివేలకు పైగా చెరువులను కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ పథకంతో అనుసంధానం చేసినీటిని నింపడంతోదుర్భిక్షపరిస్థితుల్లో కూడా ఆయా చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగింది. డార్క్ ఏరియా గ్రామాల్లో కూడా భూగర్భజలాలు గణనీయంగా పెరిగింది.
మత్స్యపరిశ్రమ కూడా అభివృద్ధి చెందింది. పల్లెలు పచ్చదనం పులుముకున్నాయి, కానీ ప్రస్తుతం వర్షాపాతం సాధారణ స్థితిలోఉన్నా ఇంకా 6735చెరువుల గరిష్టనీటినిల్వ సామర్థంలో 75-95శాతంలోపు మాత్రమే నీరు వచ్చి చేరింది. 3438 చెరువులలో 50-75శాతంలోపు నీరు వచ్చి చేరింది. 6165చెరువుల్లో 50శాతం అంటే సగం వరకే నిండాయి.

## హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

>> అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. ఇంతకు ముందు ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత,కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్శిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ,ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు. హైదరాబాద్‌లో నెలకొల్పితే కొత్త సెంటర్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్‌లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్,డిజిటల్ ఇంజనీరింగ్,క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. ఐటీ రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెలన్నీ హైదరాబాద్‌ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర టైర్2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ ఐటీ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని,ఇక్కడ కొత్త కేంద్రాన్ని స్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అభిప్రాయపడ్డారు.

# పెట్టుబడులతో రండి

>> తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను' అని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఇప్పటికే రైతులు,మహిళలు,యువకుల సంక్షేమం,అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు,ఇన్‌పుట్ సబ్సిడీగా రైతు భరోసా,నిరుద్యోగులకు ఉద్యోగాలు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 వంట గ్యాస్ సిలిండర్,నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్,ఉపాధ్యాయులకు పదోన్నతులు,విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ప్రారంభం మాత్రమే అని, భవిష్యత్తు ప్రణాళికతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. తమ పరిపాలనపై ఎలాంటి అపోహలు,ఆందోళనలకు తావు లేదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే తమ ప్రభుత్వ కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన,నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యమిస్తామని చెప్పారు. ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగింది, గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారు. వచ్చినా అది ఉండనే ఉండదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేనిపోని అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం, అబద్దాలకోరుల మాటలు తప్పవని మరోసారి నిరూపిస్తాం,హైదరా బాద్‌ను భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం'అని సిఎం ప్రకటించారు. మీ నైపుణ్యాలు,మీ ప్రతిభా పాటువాలతో అమెరికాను పటిష్టంగా,సంపన్నంగా మార్చారని ప్రవాసులను ముఖ్యమంత్రి అభినం దించారు. ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించాలని స్వాగతించారు.తెలంగాణలో మెట్రోకేర్ అర్బన్‌తో పాటు సెమీ అర్బన్,రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులను ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా అమెరికాలోని ఈస్ట్‌కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకీ చెందిన పలువురు ముఖ్యులతో సిఎం మాట్లాడుతూ హైదరాబాద్,సికింద్రాబాద్,సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టార్ ప్లాన్‌తో హైదరాబాద్‌ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు మీరందరూ కలిసి రావాలని ప్రవాసులకు సిఎం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు,వాగ్దానాలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషిని ఎన్నారైలు అభినందించారు. హైదరాబాద్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను,భవిష్యత్తు ప్రణాళికలను అందరూ ప్రశంసించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రచారంలో ప్రభుత్వంతో కలిసి పాల్గొంటామని హామీ ఇచ్చారు. అంతకు ముందు తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే పాటలు,నృత్యాలతో కూడిన భారీ ప్రదర్శనను చిన్నారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్‌పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్‌సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ... 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్‌గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి' అని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్,ఫార్మా,వ్యాక్సిన్‌లు,హెల్త్‌కేర్, ఆరిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు.



ఫిజి దేశ పర్యటనకు వెళ్లిన రాష్ట్రపతి ముర్ముకు ఎయిర్‌పోర్టులో స్వాగతం పలుకుతున్న దృశ్యం

# కెసిఆర్‌కు కోర్టు నోటీసులు

>> 409 సెక్షన్‌ల కింద కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులో పేర్కొన్న నిందితులంతా ముందస్తు పథకం ప్రకారం ప్రాజెక్టు అంచనా వ్యయంను పెంచి ప్రజాధనంను దుర్వినియోగం చేశారని, అంతులేని అధికార దుర్వినియోగంకు పాల్పడ్డారని పిటిషనర్ ఆరోపించారు. మేడిగడ్డ నిర్మాణంకు సంబందించి సాంకేతిక, మెకానికల్ వివరాలను డ్యామ్ సేఫ్టీ అథారిటి కోరినా నాటి రాష్ట్ర ప్రభుత్వం కీకలమైన డాక్యుమెంట్లు ఇవ్వకుండా, లోపాలను దాచిపెట్టే ప్రయత్నం చేసిందని పిటిషన్ తన పిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ నిపుణుల బృందం అధ్యయనం చేసి కేంద్రానికి సమర్పించిన రిపోర్టులో ఏడవ బ్లాకులోని ఒక పిల్లర్ పగుళ్లు వచ్చి భూమిలోకి కుంగిపోయిందని, ఈ కారణంగా ఆ బ్లాకులోని మొత్తం పిల్లర్లను తొలిగించి వీలైనంత తొందరగా కొత్త నిర్మాణం చేపట్టాలని, లేదంటే ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉందని వివరించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు కాంట్రాక్ట్ పొందిన సంస్థ తర్వాత రోజులలో దీనిని ఎల్‌అండ్‌టి సంస్థకు అప్పగించగా ప్రాజెక్టు నిర్మాణ పనులలో అడుగడుగునా కేసిఆర్, హరీశ్‌రావుల ప్రమేయం ఉందని తన పిర్యాదులో తెలిపారు. మెడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంకు నాసిరకం మెటేరీయల్ వాడటం జరిగిందని, కనీస ప్రమాణాలను పాటించనందున పిల్లర్ కుంగుకు గురయిందని పేర్కొన్నారు.
తొలుత వేసిన పిటిషన్‌ను ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కొట్టివేయటంతో, దానికి కారణాలను కూడా తెలపలేదని, విధిలేని పరిస్థితిలో హైకోర్టును ఆశ్రయించినట్లు పిర్యాదుదారుడు నాగవెల్లి రాజలింగమూర్తి తెలిపారు. ఆ తర్వాత రివిజన్ పిటిషన్‌ను జిల్లా కోర్టులో దాఖలు చేయాల్సిందిగా సూచించారని తెలిపారు. బ్యారేజ్‌లోని ఏడవ బ్లాకులోని ఫిల్లర్ భూమిలోకి కుంగిపోవటం, పెద్ద శబ్ధంతో ఒక ఫిల్లర్ పగుళ్లు రావటంతో అసిస్టెంట్ ఇంజనీర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారని, తీవ్రవాద శక్తుల ప్రమేయం ఉందనే అనుమానాన్ని వ్యక్తం చేశారని, పోలీసులు కూడా ఐపీసీ సెక్షన్ 427 ప్రకారం ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు పిటిషన్ పేర్కొన్నారు.

# మెరుగు పడిన రాష్ట్ర ఆదాయం

>> నెలాఖరు వరకూ పన్నుల రూపంలో ఖజానాకు వచ్చే ఆదాయం పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి పన్నుల రూపంలో 31,725 కోట్ల రూపాయలు రాగా, ఈ ఏడాది 34,609 కోట్ల రూపాయలు సమకూరాయి. జీఎస్టీద్వారా 12,536 కోట్ల రూపాయలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల నుండి 3,449 కోట్ల రూపాయలు వచ్చాయి. అలాగే అమ్మకం పన్ను ద్వారా 8,202 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ పన్నుల నుండి 4,785 కోట్ల రూపాయలు ఖజానాకు చేరాయి. కాగా పన్నుల ద్వారా ఏప్రిల్‌లో 11,464 కోట్ల రూపాయలు, మేలో 10,954 కోట్ల రూపాయలు, జూన్‌లో 12,190 కోట్ల రూపాయలు వచ్చాయి. ఈ మూడు నెలల్లో పన్నేతర ఆదాయం 1,000 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. గ్రాంట్ల విషయానికి వస్తే ఈ మొదటి క్వార్టర్‌లో కేంద్రం నుండి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రాలేదు. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి 1,811 కోట్ల రూపాయల గ్రాంటు వచ్చింది. అప్పులకు సంబంధించి ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ ప్రభుత్వం 13,180 కోట్ల రూపాయలు సేకరించింది. వీటితో కలిపి ఖజానాకు మొత్తంగా 48,790 కోట్ల రూపాయలు చేరగా, జూన్ నెలాఖరు వరకూ 45,320 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల కోసం 11,026 కోట్ల రూపాయలు, అప్పుల వడ్డీ, కిస్తీ నిమిత్తం5,933 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అలాగే పింఛన్ల కోసం 4,311 కోట్ల రూపాయలు, విద్యుత్, మహిళల ఉచిత బస్సు తదితర రాయితీల నిమిత్తం 3,354 కోట్ల రూపాయలను చెల్లించింది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 05/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 404420
2nd Prize Rs.7000/- 49089
3rd Prize Rs.3500/-
16754 20532 54081 60536 62621
71745 75351 79551 86304 89001
4th Prize Rs.200/-
0095 0208 3284 4093 4704
4835 6211 7371 9045 9830
5th Prize Rs.100/-
0789 2162 2399 3160 4018
4028 4088 6373 7475 9053
6th Prize Rs.50/-
0043 1392 3049 4474 6835 8171
0067 1504 3148 4564 6840 8173
0177 1658 3171 4652 6907 8359
0181 1725 3220 4742 6969 8500
0471 1729 3241 4861 6971 8502
0541 1762 3250 5104 6974 8543
0570 1821 3372 5183 7133 8912
0791 1921 3496 5541 7302 9502
0981 2016 3701 5546 7479 9504
0984 2092 3760 5717 7610 9527
0999 2099 4005 5980 7649 9537
1043 2287 4074 5996 7698 9581
1064 2508 4105 6053 7797 9671
1197 2514 4165 6218 7809 9860
1276 2771 4255 6429 7853 9992
1314 2819 4449 6744 8065
1363 2930 4471 6760 8130

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 560757
2nd Prize Rs.7000/- 70416
3rd Prize Rs.3500/-
12127 12143 17222 17703 18820
21223 43772 47993 68011 79220
4th Prize Rs.200/-
1512 1746 2380 4672 5577
7084 7096 7963 8788 9707
5th Prize Rs.100/-
2411 4680 5043 5328 5331
5845 6954 9053 9319 9692
6th Prize Rs.50/-
0128 2060 3354 4980 7213 8696
0308 2248 3496 5177 7336 8749
0398 2274 3532 5279 7346 8781
0481 2275 3618 5422 7372 8818
0586 2408 3711 5820 7522 8851
0589 2464 3763 6080 7647 9056
0744 2537 3852 6244 7782 9071
0768 2618 3987 6333 7786 9079
0779 2673 4211 6448 8218 9128
0881 2751 4223 6469 8261 9149
1080 2904 4318 6610 8392 9169
1121 3176 4520 6613 8396 9328
1186 3179 4542 6655 8399 9585
1258 3275 4725 6763 8400 9589
1493 3294 4819 7128 8534 9832
2017 3304 4842 7177 8543
2043 3327 4892 7191 8691

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 996542
2nd Prize Rs.7000/- 97973
3rd Prize Rs.3500/-
01519 05263 23540 37859 54670
59923 84472 86106 91253 93316
4th Prize Rs.200/-
0425 0987 1581 1858 2922
6643 7691 8209 9538 9846
5th Prize Rs.100/-
1457 4313 5839 6147 6796
6868 7764 8053 8268 9821
6th Prize Rs.50/-
0101 2020 4050 5486 7137 8611
0173 2048 4136 5526 7337 8635
0284 2153 4161 5544 7405 8681
0294 2164 4301 5561 7442 8918
0316 2216 4321 5634 7497 8952
0444 2312 4324 5749 7706 8953
0782 2369 4489 5824 7760 9033
0944 2663 4642 6083 7858 9035
0945 2690 4645 6090 8032 9057
1062 2819 4684 6162 8052 9066
1097 2847 4690 6234 8092 9104
1323 3076 4807 6350 8134 9394
1458 3364 4917 6442 8232 9636
1568 3394 5142 6450 8280 9810
1683 3434 5240 6494 8389 9906
1812 3647 5248 6707 8535
1898 4020 5394 6866 8595

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 112824
2nd Prize Rs.7000/- 86345
3rd Prize Rs.3500/-
05128 13974 23476 28712 28750
42476 50946 70735 77476 91463
4th Prize Rs.200/-
0063 1266 1653 4165 5037
5855 6833 7247 7439 8319
5th Prize Rs.100/-
0232 0770 3692 4215 4290
4873 5575 6212 7226 7931
6th Prize Rs.50/-
0046 1700 3548 5553 7305 8836
0061 1756 3654 5567 7367 9016
0089 1874 3657 5630 7555 9123
0094 1896 3690 5692 7661 9127
0464 2018 4048 5900 7662 9224
0466 2022 4106 5958 7720 9227
0605 2119 4167 5993 7948 9297
0636 2319 4181 6095 7965 9410
0711 2395 4422 6368 7978 9641
0730 2399 4503 6569 8066 9737
0741 2906 4775 6690 8090 9749
0839 2923 4969 6715 8120 9808
0999 2970 5017 6745 8218 9836
1045 3023 5018 6832 8508 9957
1091 3078 5312 6855 8741 9961
1533 3124 5344 6886 8818
1656 3369 5362 7087 8829

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/08/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 774201
2nd Prize Rs.7000/- 61070
3rd Prize Rs.3500/-
04656 09051 13181 32064 32618
47600 81998 87517 90468 91756
4th Prize Rs.200/-
0107 2628 3217 3765 4479
4701 5753 6465 7140 7386
5th Prize Rs.100/-
0949 1251 1586 2327 2331
2507 2567 7144 7243 8579
6th Prize Rs.50/-
0077 1662 3444 4912 6326 8086
0167 1712 3496 4967 6422 8215
0319 1859 3561 4991 6430 8220
0436 1972 3601 5091 6584 8299
0455 2302 3779 5183 6596 8348
0611 2319 3806 5304 6605 8398
0854 2406 3943 5335 6623 8429
0994 2509 3966 5346 6782 8507
1086 2591 4247 5442 6854 8683
1087 2683 4279 5524 6933 9235
1089 2731 4355 5806 7048 9414
1274 2893 4377 5933 7501 9465
1288 3006 4461 5944 7534 9502
1319 3010 4634 5984 7645 9528
1488 3026 4766 6108 7862 9792
1509 3097 4835 6202 8007
1510 3275 4843 6264 8082

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 734230
2nd Prize Rs.7000/- 04918
3rd Prize Rs.3500/-
37262 49080 50872 51432 55234
60141 68667 69584 74461 86284
4th Prize Rs.200/-
0658 2018 2063 2276 2809
3036 6371 7012 7493 9635
5th Prize Rs.100/-
0391 3755 5624 6159 6302
6456 7507 7610 8269 9191
6th Prize Rs.50/-
0077 2316 4133 5362 6156 7959
0552 2358 4172 5467 6296 8121
0744 2490 4383 5497 6384 8196
0950 2491 4412 5524 6457 8227
1129 3027 4454 5540 6486 8851
1168 3047 4710 5547 6487 9320
1230 3125 4724 5549 6686 9406
1276 3314 4786 5599 6736 9413
1712 3388 4824 5723 6773 9494
1728 3431 4848 5727 6825 9723
1741 3604 4876 5836 6898 9724
1801 3689 4976 5858 6946 9781
1948 3813 5041 5896 7029 9826
2010 3842 5249 5917 7227 9943
2079 3861 5252 6037 7757 9963
2295 3996 5307 6133 7895
2312 4042 5340 6145 7897

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 833549
2nd Prize Rs.7000/- 69933
3rd Prize Rs.3500/-
20660 21920 23697 34502 47366
68540 80388 90328 93405 96329
4th Prize Rs.200/-
0007 0981 4183 4841 7937
8079 8317 8808 9359 9577
5th Prize Rs.100/-
2712 3300 4997 5003 6164
6538 6549 6939 7432 7997
6th Prize Rs.50/-
0010 2159 3286 4625 6226 9010
0029 2182 3375 4747 6323 9049
0074 2258 3472 4755 6407 9076
0163 2362 3477 4881 6521 9256
0330 2401 3600 4927 6593 9314
0441 2476 3836 5070 7210 9342
0696 2494 3862 5506 7241 9344
0854 2760 3909 5543 7305 9346
0858 2762 3950 5549 7455 9447
1149 2781 3955 5551 7493 9458
1163 3024 4049 5702 7724 9535
1378 3073 4215 5713 7861 9545
1453 3082 4284 5748 7950 9574
1704 3089 4294 6034 8073 9746
1748 3107 4459 6124 8259 9881
1753 3244 4487 6187 8718
1770 3260 4624 6215 8882

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 658768
2nd Prize Rs.7000/- 21532
3rd Prize Rs.3500/-
01735 13853 34423 46003 65495
71989 79349 86088 93502 94854
4th Prize Rs.200/-
1823 1900 2225 2699 3494
3588 4809 5999 8002 9816
5th Prize Rs.100/-
0579 2677 4489 4712 5696
7300 7321 7924 8619 9074
6th Prize Rs.50/-
0123 2077 3063 4381 5841 7839
0185 2331 3109 4611 5842 7849
0278 2342 3152 4652 5957 7894
0531 2407 3234 5025 6051 8113
0577 2412 3448 5106 6094 8163
0610 2423 3452 5117 6376 8168
0787 2427 3473 5130 6523 8700
0807 2437 3708 5247 6655 8948
0989 2444 3720 5299 6673 8953
1090 2563 3837 5306 6818 8963
1216 2623 3847 5338 6987 9025
1326 2634 3848 5353 7022 9111
1354 2658 3926 5373 7180 9353
1382 2717 3987 5423 7305 9623
1390 2841 4029 5538 7437 9856
1496 2915 4089 5587 7497
1772 2980 4215 5816 7729

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/08/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 514375
2nd Prize Rs.7000/- 14527
3rd Prize Rs.3500/-
25821 36201 47234 58184 58454
69240 69810 71724 93320 93569
4th Prize Rs.200/-
0145 0375 0436 1338 2483
3766 3897 5650 6596 8346
5th Prize Rs.100/-
0455 2275 3511 3891 5151
5226 5437 8491 8881 9770
6th Prize Rs.50/-
0005 1737 3196 5382 7303 9010
0085 1769 3220 5556 7331 9072
0176 1770 3570 5567 7491 9116
0183 1790 3595 5690 7622 9205
0191 1845 3628 5728 7644 9318
0245 2014 3634 5758 7786 9401
0294 2151 3643 5780 7982 9449
0302 2206 3836 5799 8090 9478
0492 2329 3847 5877 8200 9503
0498 2378 4417 6356 8281 9523
0873 2381 4691 6382 8349 9579
0995 2608 4803 6552 8495 9741
1181 2672 4934 6581 8620 9758
1272 2723 4938 6659 8636 9774
1526 2812 5116 6800 8746 9894
1596 3009 5189 7096 8921
1624 3144 5206 7217 9000

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 946160
2nd Prize Rs.7000/- 68957
3rd Prize Rs.3500/-
13102 24427 35198 35831 46730
57778 68533 79545 81995 92128
4th Prize Rs.200/-
0598 1033 1405 2952 3992
5059 5655 6919 8682 9675
5th Prize Rs.100/-
0495 1445 1842 5522 6072
7363 8062 8348 9662 9735
6th Prize Rs.50/-
0086 1846 3574 5150 6757 8923
0107 1971 3695 5202 6935 8949
0151 2092 3705 5329 7027 8983
0152 2342 3736 5393 7141 9018
0200 2347 3756 5523 7179 9064
0383 2355 4072 5754 7201 9263
0435 2395 4150 5803 7207 9280
0475 2414 4162 5850 7468 9520
0725 2416 4204 5981 7561 9633
0822 2637 4297 6018 7628 9637
0838 2650 4469 6057 7635 9644
0851 2837 4526 6200 7682 9661
0859 2961 4548 6208 7747 9691
0953 3016 4560 6517 7772 9751
1094 3156 4642 6644 7872 9858
1628 3312 4682 6682 7885
1650 3335 4736 6744 8066


## వారం - వర్జ్యం

తేది : 06-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
విదియ రా.7.52
మఖ సా.5.43
వర్జ్యం రా.2.38-4.26
దు.ఉ.8.30-9.21, 1) రా.11.55-12.46
శుభసమయం : ఉ.7.00-7.40,
సా.3.00-4.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుని ఎంతటి పనినైనా సాధిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం:** ముఖ్యమైన విషయాలలో నిదానంగా వ్యవహరించటం మంచిది. బంధువుల కలయిక.

**కన్య :** తొందరపాటు నిర్ణయాలు తగదు. జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**తుల :** బంధు మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తువుల సేకరణ.

**వృశ్చికం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**ధనుస్సు:** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. అరుదైన అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం :** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మీనం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా
# ఆనంద్ మహీంద్ర

>> స్కిల్ యూనివర్సిటీకి అంతర్జాతీయంగా పేరున్న ప్రముఖుడినే అధినేతగా నియమిస్తామని ముఖ్యమంత్రి ఇటీవలత అసెంబ్లీలోనూ ప్రకటించారు. ఆనంద్ మహీంద్రా ఇటీవల హైదరాబాద్‌లో ముఖ్యమంత్రితో సమావేశమైన సందర్భంలోనూ తెలంగాణ స్కిల్ యూనివర్సిటీపై చర్చలు జరిపారు. తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం భవనానికి రంగారెడ్డి జిల్లా బ్యాగరికంచె వద్ద శంకుస్థాపన చేసినట్లు సిఎం గుర్తు చేశారు. ఈ యూనివర్సిటీలో 17 రకాల కోర్సుల్లో ప్రతి ఏడాది,20వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ ఇవ్వడం సహా ఆయా కంపెనీల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ బిల్లును ఇటీవల అసెంబ్లీ ఆమోదించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆరు కోర్సులతో ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. యూనివర్సిటీ ఛాన్సలర్‌గా గవర్నర్ లేదా ముఖ్యమంత్రి ఉంటారని బిల్లులో పేర్కొన్నారు. పరిశ్రమల ప్రముఖులతో పాలకమండలి ఏర్పాటు చేయనున్నారు. భవిష్యత్తులో ఏడాదికి లక్ష మందికి శిక్షణ ఇచ్చే విధంగా స్కిల్ వర్సిటీని విస్తరించనున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బ్యాగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా-ఈఎస్‌సీఐ భవనంలో స్కిల్ యూనివర్సిటీ కార్యకాలాపాలు కొనసాగుతాయని వివరించారు.

# కృష్ణమ్మ పరవళ్లు

>> చెరువలో ఉన్నందున సోమవారం ఆయన నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను తెరిచి సాగు నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టు 8 గేట్లను 5 ఫీట్ల ఎత్తు తెరవడం జరిగిందని సాయంత్రం మొత్తం 14 గేట్లను తెరిచినట్లు కలెక్టర్ తెలిపారు. ఇదివరకే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా పూర్తిగా సాగు కోసం నీటిని వదలడం జరిగిందని గత సంవత్సరం సాగునీరు లేనందున నీటిని వదలలేదని ఈసారి సాగునీటిని వదిలినందున ఆయకట్టు రైతులందరు సంతోషంగా ఉన్నారని ప్రస్తుతం రిజర్వాయర్‌లో ఉన్న నీటి సామర్థ్యం ఆధారంగా ఈ సంవత్సరం పంటలకు పూర్తిస్థాయిలో నీటిని అందించనున్నట్లు తెలిపారు. కాలువలకు సాగునీటిని కొంచెం కొంచెంగా విడుదల చేస్తున్నామని ఎక్కడైనా కాలువలు బలహీనంగా ఉన్నచోట గుర్తించి వాటికి మరమ్మతులు చేస్తూ మూడు నాలుగు రోజుల్లో పూర్తిస్థాయిలో సాగునీటిని వదలనున్నట్లు ఆయన చెప్పారు. నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తివేసినందున నది పరివాహక ప్రాంతంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా నదిలోకి స్నానానికి గాని,ఈతకు వెళ్లవద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు నదిలోకి వెళ్లవద్దని పశువులు, గేదెలు, మేకల వంటి వాటిని నదిలోకి తీసుకెళ్లకూడదని ఆయన హెచ్చరించారు.

## రేపు దోస్త్ స్పెషల్ ఫేస్ సీట్ల కేటాయింపు

### ముగిసిన వెబ్ఆప్షన్ల ప్రక్రియ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024లో స్పెషల్ ఫేస్ సీట్ల కేటాయింపు రేపు (బుధవారం ఆగస్టు 7) చేయనున్నారు. సోమవారంతో వెబ్ఆప్షన్ల గడువు ముగిసింది. దీంతో రేపు స్పెషల్‌ఫేస్ సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు. స్పెషల్ ఫేస్‌కు దరఖాస్తు గడువుతోపాటు వెబ్ఆప్షన్లకు సోమవారం వరకు గడువును పొడిగించారు. స్పెషల్ ఫేస్‌లో జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు ఉన్న గడువును కాస్త 5వరకు పొడిగించారు. సోమవారంతో గడువు ముగిసింది. వెబ్ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 7న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 8, 9 తేదీల్లో కాలేజీల్లో చేరడం కోసం సెల్ఫ్‌రిపోర్ట్ చేయడానికి అవకాశం కల్పించారు. స్పెషల్ ఫేస్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసిన వారు ఈ నెల 8, 9 తేదీల్లో కాలేజీల్లో చేరాలని సూచించారు. ఇప్పటికే మూడు విడతల్లో సీట్లు కేటాయింపు చేశారు. ఇప్పుడు స్పెషల్ ఫేస్‌కు అవకాశం కల్పించారు. మూడో విడతలో 73,662 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేసిన విషయం తెలిసిందే. దోస్త్ మూడోవిడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 66,976 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొదటి, రెండు, మూడో విడతలో దరఖాస్తు చేసుకున్న వారిలో కలిపి 80,312 మంది వెబ్ఆప్షన్లను ఇవ్వగా.. వారిలో 73,662 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. రాష్ట్రంలో 886 కాలేజీల్లోన 3,84,748 డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## పొలం బాట పట్టిన విద్యుత్ పంపిణీ సంస్థ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** వ్యవసాయానికి మెరుగైన విద్యుత్‌ను సరఫరా చేయాలని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ఉద్దేశ్యంతో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) పొలం బాట పట్టింది. తమ పరిధిలోని జిల్లాల్లో విద్యుత్ అధికారుల బృందాలు గ్రామాల్లో క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తున్నారు. ఇందులో రైతులతో భేటీ అయి విద్యుత్ సరఫరా విషయంలో ఎదుర్కొంటున్న సమ్యలు, ఇబ్బందులను గూర్చి వివరాలను సేకరిస్తున్నాయి. తదుపరి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ శాఖ లైన్లకు సంబంధించిన అంశాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు.

## భారీగా పడిపోయిన చికెన్ ధరలు

### కిలోకు రూ.130 తగ్గిన రేటు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** చికెన్ ధరలు భారీగా పడిపోయాయి. ఆషాఢమాసం కావడంతో ఈ నెల 4వ తేదీ వరకూ నగరంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ క్రమంలో చికెన్, మటన్ వినియోగం పెరగడంతో వాటి ధరల్లో కూడా పెద్ద ఎత్తున పెరుగుదల చోటు చేసుకున్నాయి. దాదాపు మూడు వారాల పాటు చికెన్ ధర కిలోకు 280 రూపాయల నుండి 300 రూపాయల వరకూ పలికింది. అయితే సోమవారం ఈ చికెన్ ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. ప్రస్తుతం చికెన్ ధరలు కిలోకు 180 రూపాయలకు విక్రయిస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో అయితే కిలో చికెన్ ధర 130 రూపాయలకే ఇస్తున్నారు.

## జయశంకర్ సార్ అడుగుజాడల్లోనే రాష్ట్ర సాధన: కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 5:** నాటి ఉద్యమంతో పాటు స్వరాష్ట్ర ప్రగతిలో వారందించిన స్ఫూర్తిని కొనసాగించామని బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారు తెలంగాణ కోసం చేసిన కృషిని, త్యాగాన్ని స్మరించుకున్నారు. తొలిదశ నుంచి మలిదశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా వారు చేసిన భావజాల వ్యాప్తి దశాబ్దాలపాటు సాగిన ఉద్యమంలో వారందించిన పోరాట స్ఫూర్తి అజరామరమైందని కెసిఆర్ కొనియాడారు.



దీక్షనుద్దేశించి ప్రసంగిస్తున్న స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఈశ్వరరావు

## ఉపాధి కోల్పోతున్న విద్యుత్ బిల్‌కలెక్టర్లను ఆదుకోవాలి

### స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఈశ్వరరావు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలుచేస్తున్న గృహజ్యోతి పథకం వల్ల విద్యుత్ సంస్థలో ఉపాధి కోల్పోతున్న బిల్ కలెక్టర్లను ప్రభుత్వమే ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఈశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం యూని యన్ ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షనుద్దేశించి ఈశ్వరరావు మాట్లాడుతూ ఏపీఎస్ఈబీ కాలం నుండి విద్యుత్ సంస్థలో ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ లలో సుమారు ఆరు వందల మంది బిల్ కలెక్టర్లు పనిచేస్తున్నారని అన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా జీరో బిల్ సిస్టం పెట్టటంతో 80శాతం మంది వినియోగదారులు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. 20 సంవత్సరాలకు పైబడి విద్యుత్ సంస్థనే నమ్ముకుని పనిచేస్తున్న బిల్ కలెక్టర్లకు ఎస్ఇ, ఈఆర్ఓ, డిఈ ఆఫీసులలో పని చేసేందుకు అవకాశం ఇప్పించాలని కోరారు. లేబర్ కమీషనర్ ఇచ్చిన కనీస వేతనాల జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ కొలగాని రమేష్, నాయకులు టి.లక్ష్మయ్య, బి.కృష్ణయ్య, జానీపాషా, రత్న, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో విషాదం

### మూడవ అంతస్తు నుండి కిందపడి బెటాలియన్ హెడ్‌కానిస్టేబుల్ మృతి

**హైదరాబాద్ (మూసాపేట్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** బర్త్‌డే పార్టీకి వెళ్లి ప్రమాదవశాత్తూ మూడో అంతస్తునుండి కిందపడి ఓ బెటాలియన్ హెడ్‌కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లిలోని దేవినగర్‌లో రాచకొండ కమిషనరేట్ కంట్రోల్ రూమ్‌లో సిఐగా విధులు నిర్వహిస్తున్న శేఖర్ ఇంట్లో బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. బర్త్‌డే ప్రేయర్స్ కోసం సిఐ శేఖర్ ఇంటికి 30 మంది ఫ్రెండ్స్ (30 మందిలో 10 మంది పోలీసులు) వచ్చారు.



హెడ్‌కానిస్టేబుల్ డేవిడ్ (ఫైల్)

డిన్నర్ చేస్తుండగా బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ (52) మూడో అంతస్తు నుండి కిందపడిపోగా తలకు బలమైన గాయమై ఘటన స్థలంలోనే మృతి చెందాడు. డేవిడ్ కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వికారాబాద్‌లో అభివృద్ధి పనులకు నిధులు

### శంకుస్థాపన కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**వికారాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి రూ.60 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. ముందుగా జిల్లా పర్యటనకు వచ్చిన శాసనసభ సభాపతి, మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వికారాబాద్‌లోని ఆలంపల్లి నుంచి రాళ్ల చిట్టంపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు రూ.12 కోట్లు, వికారాబాద్ జిల్లా కేంద్రంలో 4 సూటెడ్ ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నిర్మాణానికి రూ.6 కోట్లు, మర్పల్లి నుంచి కోట్‌పల్లి వరకు వివిధ అ ను సంధాన రోడ్ల నిర్మాణానికి రూ.42 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో వికారాబాద్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జిల్లాను ఎవరూ ఊహించలేని విధంగా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనో హర్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, ఎస్ఇ వసంత నాయక్, ఇన్‌చార్జ్ ఇఇ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, వైస్ చైర్మన్ శంషాద్ బేగం పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నెలాఖరులో డిఎస్సీ ఫలితాలు!

### ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు.. 87.61 శాతం హాజరు.. 56 పరీక్షా కేంద్రాల్లో నిర్వహణ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న డిఎస్సీ-2024 పరీక్షలు సోమవారంతో ముగిశాయి. పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. మొదటిసారిగా డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో పరీక్షలను నిర్వహించారు. డీఎస్సీ-2024 పరీక్షల ఫలితాలను నెలాఖరులోగా విడుదల చేయడానికి పాఠశాల విద్య శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. 11,062 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన డీఎస్సీ పరీక్షలు జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు జరిగాయి. డీఎస్సీ-2024 పరీక్షలకి 87.61 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలకి 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,45,263 మంది హాజరయ్యారు. మరో 34,694 మంది పరీక్షలకి హాజరు కాలేదు. మొత్తంగా పరీక్షలకి 87.61 శాతం మంది హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) పరీక్షలకి 1,61,745 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,37,872 (85.24 శాతం) మంది హాజరయ్యారు. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పరీక్షలకి 88,005 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 81,053 (92.10 శాతం) మంది హాజరయ్యారు. లాంగ్వేజ్ పండిట్స్(ఎల్‌పీ)కి 18,211 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 16,092 (88.36 శాతం) మంది హాజరయ్యారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) పరీక్షలకి 11,996 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 10,246 (85.41 శాతం) మంది హాజరయ్యారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రంలోని 14 జిల్లా కేంద్రాల్లో.. 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకి రాష్ట్ర వ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి రోజు(జులై 18న) స్కూల్ అసిస్టెంట్.. ఫిజికల్ సైన్స్ మరియు సోషల్ స్టడీస్ పరీక్షలు జరిగాయి. అనంతరం వివిధ సబ్జెక్టుల వారీగా పరీక్షలను నిర్వహిస్తున్నారు. సోమవారంతో డీఎస్సీ పరీక్షలు ముగిశాయి. డీఎస్సీ ప్రాథమిక కీని పాఠశాల విద్య శాఖ అధికారులు రెండు మూడు రోజుల్లో విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. ప్రాథమిక కీని విడుదల చేసిన అనంతరం.. అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరించడానికి మూడు నుంచి నాలుగు రోజులు గడువును ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం ఫైనల్ కీని విడుదల చేయనున్నారు. ఫైనల్ కీ ఆధారంగా జనరల్ ర్యాంకింగ్ లిస్టును విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. జనరల్ ర్యాంకింగ్ లిస్టు అనంతరం 1:3 మెరిట్ జాబితాను విడుదల చేయనున్నారు. 1:3 మెరిట్ జాబితా అభ్యర్థులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను సెప్టెంబర్‌లో నిర్వహించనున్నారు.

# ప్రత్యేక రాష్ట్ర సాధనే ఉచ్వాస నిశ్వాసలుగా జీవిత పర్యంతం గడిపిన ప్రొ. జయశంకర్

### సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 5:** ప్రత్యేక రాష్ట్ర సాధనే ఉచ్వాస నిచ్వాసలుగా జీవిత పర్యంతం గడిపిన ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని, ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేయడాన్ని ప్రొఫెసర్ జయశంకర్ సర్ వ్యతిరేకించారని, ఆంధ్రప్రదేశ్‌లో విలీనంతో తెలంగాణ ప్రాంతం, ప్రజలు ఏవిధంగా నష్టపోయారో గణాంకాలతో సహా ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సర్‌దేనని ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ సర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని, ఆయన ఆశయ సాధనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

#### ప్రొ.జయశంకర్ స్ఫూర్తితో తెలంగాణ సాధించాం:మంత్రి కొండా సురేఖ

ప్రొ.జయశంకర్ కలలుగన్న ప్రజా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమవుతుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ.జయశంకర్ 90వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన పోరాడిన తీరును మంత్రి కొండా స్మరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కాంక్షను ప్రజల్లో రగిలించి తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా యువతను పోరుబాట పట్టించిన జయశంకర్ సార్‌కు తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం ఉంటుందని తెలిపారు. జయశంకర్ ఆశయ సాధన మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి వారి అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. పదేళ్ల నియంతృత్వ పాలనలో తల్లడిల్లిన తెలంగాణకు నూతన జవసత్వాలు కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# బంగ్లాదేశ్‌లో సైనిక పాలన

>> పగ్గాలుచేపట్టారు. తాత్కాలికప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించిన ఆర్మీచీఫ్ 45 నిమిషాలు గడువు ఇచ్చి షేక్ హసీనాను దిగిపోవాలని హుకుం జారీచేసారు. దీనితో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామాచేసి తన సోదరితో కలిసి మిలిటరీ హెలికాప్టర్‌లో గుర్తుతెలీని సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయారు. ఆందోళన ప్రారంభంనుంచి నేటివరకూ 300 మందివరకూ చనిపోయారు. వందలాదిమంది గాయాలపాలయ్యారు. దీనితో మిలిటరీ పాలన తప్పదని ముందుగానే ఊహించిన హసీనా ముందురోజే కర్ఫ్యూవిధించారు. ఇందుకోసం సైన్యాన్ని కూడా అప్రమత్తంచేసారు. అయినా కూడా ఆందోళనకారులు మరింతరెచ్చిపోయి హసీనా ప్యాలెస్‌వైపు దూసుకురావడం, ఆమె నివాసాన్ని కూడా ధ్వంసంచేయడం, తగుల బెట్టడం వంటి పనులకు పాల్పడటంతో పరిస్థితి చేజారిపోతోందని గ్రహించిన ఆర్మీచీఫ్ అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించిన తర్వాత హసీనాను గద్దెదిగిపోవాలని కోరారు. అందుకు అనుగుణంగానే ఆమె రాజీనామాచేసి వెళ్లిపోవడం జరిగింది. ప్రధాని అధికారిక నివాసం గనభబన్‌నుంచి వెళ్లిపోయారు. 76 ఏళ్లప్రధాని షేక్ హసీనా బంగ్లాదేశ్‌లో అప్రతిహతంగా పాలన కొనసాగించారు. 1971లో బంగ్లాదేశ్ విముక్తికోసం పోరాడిన అమరుల కుటుంబాల్లోని వారికి 30శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులపైనే ఈనిరసనలు వెల్లువెత్తాయి.

#### ఏమిటీ కోటా?

వాస్తవానికి ఈ రిజర్వేషన్ల కోటా 1972లోనే ఏర్పాటుచేసారు. ఆ తర్వాత రద్దుచేసి మజల్లీ 2018లో పునఃప్రారంభించారు. ఈ రిజర్వేషన్ వల్ల ఆవామీ లీగ్ మద్దతుదారులకే ప్రయోజనాలు కలుగుతున్నాయని, ఇతర అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు రావడంలేదని, రానీయడంలేదని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. ప్రధాని హసీనా చేసిన బహిరంగ సభల్లో వ్యాఖ్యలు ఇందుకు మరింత ఆజ్యంపోసాయి. దీనితో నిరసనకారులు తమ ఆందోళనను మరింత ఉధృతంచేసారు. కోటా వ్యతిరేక ఉద్యమం కాస్తా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారిపోయింది. ఈ ఉద్యమానికి అన్ని రంగాలు మద్దతిచ్చాయి. హసీనా రాజీనామా చేయాలన్న డిమాండ్ కూడా మరింతపెరుగుతూ వచ్చింది. ఢాకా మార్చ్‌తో మరింత ఉధృతంగా మారింది. ప్రజాప్రతినిధుల ఇళ్లు, 20 అవామీ లీగ్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై దాడులుచేసారు. మొత్తం 39 జిల్లాల్లో విధ్వంసం తీవ్రస్థాయిలో జరిగింది. అవామీలీగ్ నాయకులు, మద్దతుదారులు, నిరసనకారుల మధ్య హింసాత్మక ఘర్షణలు పెచ్చుమీరాయి. మొత్తం 14 చోట్ల మంత్రులు, సహాయ మంత్రులు, ఎంపిలు, అవామీ లీగ్ నాయకుల ఇళ్లు దగ్ధంచేసారు. దీనితోప్రభుత్వం నిరవధిక కర్ఫ్యూ విధించింది. మూడురోజులపాటు శెలవులు ప్రకటించింది. అయినా కూడా నిరసనకారులు హైవేలన్నింటినీ బ్లాక్‌చేసారు. సహాయ నిరాకరణ ఉధృతంచేసారు. భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు అన్నీ కూడా బంగ్లాదేశ్‌కు ప్రస్తుతం వెళ్లవద్దని, ఆదేశంలో ఉన్న వారు అప్రమ త్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేసారు.

# లండన్‌కు షేక్ హసీనా

>> ప్రధానిగా చేసిన హసీనా కోటా రిజర్వేషన్ మంటలతో రాజీనామా ఆపై దేశం వీడిన సంగతి తెలిసిందే. హిండన్ ఎయిర్‌బేస్‌లో దిగిన తర్వాత కొద్దిసేపు మాత్రమే ఆగిన ప్రధాని షేక్ హసీనా వెనువెంటనే లండన్‌కు వెళ్లనున్నట్లు అధికారులు సైతం చెపుతున్నారు. ఇదిలా ఉంటే ప్రధానిగా షేక్ హసీనాకు 45 నిమిషాలు మాత్రమే గడువు ఇచ్చి రాజీనామాచేయాలని ఆర్మీ చీఫ్ జనరల్ వకర్ ఉజ్ జమాన్ ఆదేశాలుఇవ్వడంతో ఆమె రాజీనామాచేసి నివాసంనుంచే నేరుగా హెలికాప్టర్‌లో సురక్షిత ప్రాంతానికి ఆమెసోదరి షేక్ రెహానాతో కలిసి వెళ్లిపోయారు. అక్కడినుంచి త్రిపుర, పశ్చిమబెంగాల్, జార్ఖండ్‌లమీదుగా ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్నారు. తదనంతరం అక్కడినుంచే లండన్‌కు వెళ్లిపోయారని అంచనా. పాలన పగ్గాలుచేపట్టిన ఆర్మీచీఫ్ వకర్ ఉజ్ జమాన్ మాట్లాడుతూ అన్ని ప్రతిపక్ష నేతలతో మాట్లాడానని, తాత్కాలికప్రభుత్వం ఏర్పాటుచేస్తామని, ప్రజల ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు పరిరక్షణకు కట్టుబడిపనిచేస్తామని ఆర్మీచీఫ్ బదులిచ్చారు. అయితే ఆందోళనకారులు హింసను వీడాలని, వారి డిమాండ్లను భర్తీచేస్తామన్నారు. నిరసనకారులు ప్రధాని నివాసం గోనోభబన్‌పైనా దాడిచేసి విధ్వంసం సృష్టించారు. సుమారు నాలుగు లక్షలమందికిపైగా నిరసనకారులు వీధుల్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. సైనికులు, పోలీసులు, సాయుధ వాహనాలు రూట్లలో బారికేడ్లుగా ఏర్పడి హసీనా కార్యాలయాన్ని కంచెతో బారికేడ్లు ఏర్పాటుచేసారు. బారికేడ్లను సైతం దాటుకుని నిరసనకారులు వీధుల్లోకి వెల్లువలా వస్తుండటంతో ఇక ఆర్మీ కఠిన కార్యాచరణ చేపట్టింది. ఆసమయానికే ప్రధాని హసీనా దేశం విడిచి వెళ్లి పోయారు. కాగా భారత్‌నుంచి బంగ్లాదేశ్‌కు వెళ్లే అన్ని రైలు సర్వీసులను నిలిపివేసినట్లు రైల్వేశాఖప్రకటించింది.



షాద్‌నగర్ బాధితురాలిని పరామర్శిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద

## షాద్‌నగర్ బాధితురాలికి రాష్ట్ర మహిళా కమిషన్ అండ

### పరామర్శించిన ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద

### పోలీసులపై కఠినచర్యలకు ఆదేశాలు

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 5, ప్రభాతవార్త:** షాద్‌నగర్ బాధితురాలికి అండగా రాష్ట్ర మహిళా కమిషన్ అండగా ఉంటుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. ఆదివారం షాద్ నగర్ బాధితురాలిని ఆమె పరామర్శించారు. ఘటనకు బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద ఆదేశించారు. రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ బాధితురాలిని పరామర్శించిన రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద బంగారం దొంగతనం కేసులో ఓ దళిత మహిళపై పోలీసులు ప్రవర్తించిన పాశవిక తీరుపై రాష్ట్ర మహిళా కమీషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దొంగతనం కేసులో విచారించాల్సిన పోలీసులు మహిళా పోలీసులు లేకుండా ఒక మహిళను పోలీస్‌స్టేషన్‌కు ఎలా తీసుకు వెళ్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెల్సుకుని ఉచిత వైద్య సదుపాయం అందించాలని ఆదేశించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర మహిళా కమీషన్‌కు నివేదిక సమర్పించాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించింది. జరిగిన ఘటన చాలా బాధాకరమని, రాష్ట్ర మహిళా కమీషన్ మరియూ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.




బషీర్‌బాగ్‌లో ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

## నిజాం కళాశాల హాస్టల్‌లో యుజి విద్యార్థినులకే ప్రవేశాలు కల్పించాలి

### ఆందోళన చేస్తున్న వందలాది మంది విద్యార్థులు అరెస్టు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** నిజాం కళాశాల గ్రౌండ్‌లో ఉన్న అమ్మాయిల హాస్టల్‌లో సీట్లన్ని యుజీ విద్యార్థులకే కేటాయించాలని, పిజీ విద్యార్థులకు కేటాయించరాదని డిమాండ్ చేస్తూ రెండోరోజు సోమవారం వందలాది మంది కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత వందలాది మంది విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. అనంతరం రోడ్డు మీదకు వచ్చి బైటాయించారు. యుజీ విద్యార్థులకు న్యాయం చేయాలని, ప్రిన్సిపల్ డౌన్, డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది. అబిడ్స్, బషీర్‌బాగ్, లిబర్టి, ఎల్‌బి స్టేడియం చుట్ట ప్రక్కల మార్గాలలో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా పోలీసులు వందలాది మంది విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ నిజాం కళాశాల గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం యుజి విద్యార్థినుల కోసం 2022లో హాస్టల్ భవనాన్ని నిర్మించారని, ఆ యేడాది హాస్టల్‌లో యుజీ విద్యార్థులకు అడ్మిషన్లు తక్కువగా ఉండటం వల్ల పిజీ విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారని తెలిపారు. ఈ ఏడాది యుజీ విద్యార్థుల అడ్మిషన్‌లు ఎక్కువగా వచ్చాయని, వారందరికి అడ్మిషన్‌లు లభించక పోవడంతో బయట ప్రైవేటు హాస్టల్స్ డబ్బులు చెల్లించలేక ఆనేక ఇబ్బందులకు గురవుతు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సి పల్ తక్షణమే వచ్చి యుజీ విద్యార్థినులకు అడ్మిషన్‌లు ఇస్తా మని హామీ ఇచ్చేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చ రించారు. దీంతో పోలీసులు విద్యార్థులను అరెస్టు చేశారు. 2022లో బిఆర్ఎస్ ప్రభుత్వం పిజి విద్యార్థులకు అడ్మిషన్‌లు ఇవ్వడానికి ప్రయత్నించగా విద్యా ర్థులు ఆందోళనలు చేపట్టారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం



**తిరుమల, ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, అన్నీ శుభాలు కలగాలని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో సినీప్రముఖులు శ్రీముఖి, తది తరులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రత్యేక ప్రతిభావంత పిల్లలకు శ్రీవారి దర్శనం

### చెన్నై రోటరీ క్లబ్ ఔదార్యం

**తిరుమల,ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** వాళ్ళంతా పలురకాల ఇబ్బందులు పడతున్న దివ్యాంగ పిల్లలు. అయితే వీరికి తమిళనాడు చెన్నైలోని రోటరీ క్లబ్, చెన్నై స్థానిక సలహా కమిటీ సభ్యులు 1008మంది ప్రత్యేక ప్రతిభావంత పిల్లలకు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనమ్ కల్పించారు. చెన్నై నుండి రైళ్ళో తిరుపతికి చేరుకున్న వీరంతా ఆర్టీసి బస్సుల్లో తిరుమలకు చేరుకున్నారు. వీరికి టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు ప్రత్యేకంగా చక్కటి దర్శనం చేయించారు. కాళ్ళు, కళ్ళు దివ్యాంగులైనా తమకు స్వామివారి దర్శనభాగ్యం కలిగిందని ప్రత్యేక ప్రతిభావంత పిల్లలు ఆనందం వ్యక్తం చేశారు. మానవసేవే మాధవసేగా భావించి రోటరీక్లబ్ తీసుకున్న మంచి నిర్ణయం అభినందనీయమని టిటిడి తెలిపింది. సోమవారం



ఉదయం ఈ పిల్లలందరూ స్వామివారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నై రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహావీర్‌బోత్రా, ఈవెంట్ ఛైర్మన్ పంకజ్ కంకారియా తదితరులు ఉన్నారు. కాగా వీరికి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రత్యేకంగా బస్సులు సమకూర్చి తిరుమలకు పంపారని తెలిపారు.

వార్త

సంపద ఉప్పునీరు లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది. సంపదకు అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి.

-గోల్డ్‌స్మిత్

# ప్రభుత్వాన్ని కూల్చివేసిన 'కోటా' మంటలు!

పరస్పరదాడులతో మధ్యప్రాచ్యం అట్టుడికి పోతుంటే ఇపుడు నిరసనలు ఆందోళనలతో పొరుగుననే ఉన్న బంగ్లాదేశ్‌ప్రభుత్వం కుప్పకూలింది. బంగ్లాదేశ్‌లో ఉవ్వెత్తున ఎగిసిపడిన నిరసనలు, ఆందోళనలు చివరకు దేశ ప్రధాని షేక్ హసీనా రాజీనామాకు దారితీసేంతవరకూ ఆగలేదు. తాత్కాలికంగా సైనిక పగ్గాలు చేపట్టిన వాకర్ ఉల్ జమాన్ 45 నిమిషాలు మాత్రమే గడువు ఇచ్చి దిగిపోవాలని స్పష్టంచేయడంతో బంగ్లాప్రధాని హసీనా రాజీనామాచేయడం, ఆపై మిలిటరీ హెలికాప్టర్‌లో అదృశ్యప్రాంతానికి వెళ్లిపోవడం వంటివి క్షణాల్లో జరిగిపోయాయి. అసలు ఏమిటీ విపరీత ధోరణులు? ఎందుకింత రాద్ధాంతం? 300 మందికిపైగా చనిపోయారు. మరో వెయ్యిమందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం అయ్యాయి. సాక్షాత్తూ ప్రధాని అధికారిక నివాసాన్ని కూడా ధ్వంసంచేసారు. ఎందుకింత హింస ప్రజ్వరిల్లింది. కేవలం రిజర్వేషన్లు ఒక్కటే సమస్యా? మరేదైనారాజకీయ కోణం ఉందా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. నిరసనకారులు, ఆందోళనకారుల్లో ఉగ్రవాదులున్నారని, దేశం మొత్తం కర్ఫ్యూవిధించి కఠినంగా అణిచివేయాలని ముందురోజే ప్రధాని హసీనా ఆదేశాలు జారీచేసారు. అనుకున్నట్లుగానే సైన్యం వీధుల్లోకి రావడం ఎక్కడికక్కడ కట్టడిచేయాలని యత్నించినా నిరసనకారులు ఆగలేదు. సరికగా మరింతగా వేలాదిమంది ఆందోళనలో పాలుపంచుకున్నారు. అసలు ఎందుకింత ఆందోళన, ఏమిటీహింసఅనే లోతుల్లోకి వెళితే 1971లో బంగ్లాదేశ్ విముక్తికోసం జరిగిన పోరాటంలో పాల్గొన్న అమరవీరుల కుటుంబాల్లోని వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో 30శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ షేక్ హసీనా ప్రభుత్వం ఉత్తర్వులు అమలులోకి తెచ్చింది. ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలన్న ఆందోళనలు అప్పటినుంచే ప్రారంభం అయ్యాయి. అయినా కూడా హసీనా ప్రభుత్వం మొండిగా ఈ విధానం అమలుచేయాలని తలపోయడంతో ఇందుకు ప్రతిపక్షాలు కూడా తోడయ్యాయి. ఇదే అదనుగా చూసుకుని ఆందోళన ఉధృతం కావడంతోపాటు రాజకీయ రంగు పులుముకుంది. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ ఎన్నికలను సైతం బహిష్కరించింది. మరికొన్ని ఇతర విపక్షాలు కూడా ఈ ఆందోళనలో పాలుపంచుకోవడంద్వారా మొత్తం ఆందోళన హింసాత్మ కంగామారింది. సుప్రీంకోర్టు ఈ రిజర్వేషన్లను ఐదుశాతానికి కుదిస్తూ తీర్పు వెలువరించింది. సుప్రీం ఆదేశాలను అంగీకరించినట్లే కనిపించినా ప్రభుత్వం తన తీరు మార్చుకోలేదని అదే రిజర్వేషన్లు అమలుచేస్తున్నదని నిరసనకారుల ఆక్రోశం. ఆందోళనలు తగ్గుతాయని భావించిన ప్రభుత్వానికి చుక్కెదురయింది. ప్రధాని రాజీనామా డిమాండ్‌తో ఆందోళనలు ఉగ్రరూపం దాల్చాయి. ప్రభుత్వం తన పంథానుమార్చుకోకుండా 30శాతం అమలుచేస్తామని ప్రకటించడంతో, ఈ వ్యవస్థ వల్ల అధికార అవామీ లీగ్ కార్యకర్తలు, మద్దతుదారులకే ప్రయోజనాలు కలుగుతున్నాయని, ప్రతిభ కలిగినవారు నష్టపోతున్నారనే నిరసనలు బయలుదేరి రానురాను హింసాత్మకంగా మారిపోయాయి. ఐదోసారి పాలన పగ్గాలుచేపట్టిన షేక్ హసీనాకు ఈసారి రోజులు కలిసి రాలేదు. గత జనవరిలోనే ఆమె ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. మార్చినుంచే ప్రారంభం అయిన ఈ ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో పాలన చేపట్టిన ఆర్నెల్లకే ప్రభుత్వం కూలిపోయిన పరిస్థితి ఏర్పడింది. కేవలం రిజర్వేషన్లు ఒక్కటేనా అంటే కారణం కానేకాదని అక్కడి రాజ్యాంగ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కూడా ఇందుకు తోడయింది. ఐదుసార్లు ప్రభుత్వం ఏర్పాటుచేసిన అవామీలాగ్‌కు అధికార దర్పం పెరిగిందని, ఏకపక్ష పాలనవల్ల బంగ్లాదేశ్‌లో సామాన్యుల బతికేపరిస్థితి లేదన్న నిరసనలు పెరిగాయి. ఇవన్నీ పేరుకునిపోతూ ఇపుడు రిజర్వేషన్ల రూపంలో ఒక్కసారిగా ప్రజా వ్యతిరేకత పెల్లుబికింది. సినీ నటులు, పారిశ్రామిక రంగం, ఒకటేమిటి అన్ని రంగాలు కూడా రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమానికి మద్దతిచ్చాయి. దీనితో ఒక్కసారిగా హింస కూడా ప్రజ్వరిల్లింది. కట్టలు తెంచుకున్న ప్రజాగ్రహానికి అవామీలీగ్‌ప్రభుత్వం తలవంచక తప్పలేదు. ప్రజలను దేశాన్ని సురక్షితంగా ఉంచాల్సిన బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉందని, ఆర్మీచీఫ్ పాలన పగ్గాలుచేపట్టినందున శాంతియుత వాతావరణం నెలకొంటుందని ఆశిస్తున్నట్లు హసీనా కుమారుడు సాజిద్ వాజెద్‌జాయ్ చేసినవ్యాఖ్యలుచూస్తుంటే ఇక బంగ్లాదేశ్‌కు మిలిటరీ పాలన ఒక్కటే శరణ్యం అన్నట్లుకనిపిస్తోంది. పాకిస్తాన్ చెరనుంచి భారత్ మద్దతుతో విముక్తి పొంది తూర్పుపాకిస్తాన్ కాస్తా బంగ్లాదేశ్‌గా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్త కర్ఫ్యూ అమలుచేయడంతోపాటు సైన్యాన్ని రంగంలోకి దించుతూ ఉత్తర్వులు జారీచేసారు. కానీ అప్పటికే పరిస్థితి అదుపు తప్పింది. పొరుగుననే ఉన్న శ్రీలంకలో వెల్లువెత్తిన నిరసన తరహాలోనే ప్రభుత్వంపై ఆందోళన కారులు తిరగబడ్డారు. పరిస్థితి చేయిదాటిపోకముందే ఆర్మీ చీఫ్ మొత్తం పాలనను తన అదుపులోకి తీసుకోవడం, ఆందోళనలను అదుపుచేసే కార్యాచరణకు దిగడంతో కొంతవరకూ ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. కానీ ఈ ఉద్రిక్తతలు ఇంకెంత కాలం కొనసాగుతాయో చెప్పలేనిపరిస్థితి ఉంది. ప్రస్తుతం రాజ్యాంగ సంక్షోభంతో సతమతం అవుతున్న బంగ్లాదేశ్‌కు సమీపభవిష్యత్తులో మంచిరోజులు వస్తాయని ఆశించడం కూడా కష్టమే.

మాట్లాడడానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.




ప్లినీ

విజయం వల్ల లాభాలు ఆశించేవారు, ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

## ప్రజావాక్కు



### తెలుగు భాషకు గ్రహణం

**ముఖ్యంగా** తెలుగు సబ్జెక్టు కూర్పు విషయంలో వృత్తిలోకి కొత్తతరం ఉపాధ్యాయులు ప్రవేశించాక పాత పాఠ్యాంశ పద్ధతులకు తిలోదకాల్చి బోధనా పద్ధతిని సులభతరం చేస్తున్నామనేపేరుతో ఏనాటినుంచోపాఠ్యాంశాల్లో ప్రథమ తాంబూలమందుకున్న పద్యభాగాన్ని నిర్వీర్యం చేయడం జరిగింది. పాఠ్యాంశాల్లో భాగమైన శతకాలు, భారత, భాగవత పద్యాలు కనుమరుగయ్యాయి. తెలుగు సంస్కృతిని, సంప్రదాయబద్ధమైన, ధర్మబద్ధమైన జీవితాన్ని విద్యార్థి దశలోనే వంటబట్టించుకునేందుకు ఉద్దేశించి పద్య, అర్థ, తాత్పర్యసహితమైన పాఠ్యాంశాలు ఆనాడు రూపొందించబడ్డాయి. కాలక్రమేణా పాలకుల ఆలోచనా విధానాలు, సంకుచిత ధోరణులతో భాష కూడా రాజకీయ చట్రంలో ఇరుక్కుని ఆ ప్రభావంతో పదాలన్నీ కుంచించుకుపోయి పెదాలు తడబడుతున్నాయి. ప్రభుత్వ అంకెలలో ఎలా ఉన్నా నేర్చుకునే వారిని చూస్తే తెలుగు భాషను నాల్గవ చివరి స్థానానికి దిగజార్చారు.

-జోస్యుల లక్ష్మీకాంత్, విజయవాడ

### అభివృద్ధికి దూరంగా నూతన మండలాలు

**ఇటీవలి** కాలంలో నూతనంగా ఏర్పడిన మండల కేంద్రాలు సరైన వసతులు లేకఅభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కనీసం కొన్నిమండల కేంద్రాలకు సరైనరోడ్డు మార్గాలు లేక ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా లేని పరిస్థితులున్నాయి. ఈ మండల కేంద్రాల నుండి గ్రామాలకు సరైన రోడ్డు మార్గాలు లేక ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. చాలా నూతన మండల కేంద్రాలలో సొంత ఆఫీసులు కూడా లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. నూతనంగా ఏర్పడిన మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### కొత్త వైరస్‌లను అరికట్టాలి

**గతంలో** కొవిడ్ మహమ్మారి దేశంలో లక్షలాది మంది ప్రాణాలను హరించింది. అప్పుడు నిర్లక్ష్యమే కొవిడ్ విస్తరణకు దారితీసి అనర్థానికి హేతువైంది. ఇప్పుడు కొత్తగా కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో నిఫా, చాందీపుర అనే రెండు వైరస్‌లు ప్రవేశించాయి. ఈ వైరస్‌ల కట్టడికి కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖలు తగు చర్యలు తీసుకొని వీటి నివారణకు పూనుకోవాలి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### పెన్షన్ పెంచాలి

**కేంద్రప్రభుత్వం,** ప్రైవేట్ రంగంలో దశాబ్దాలుగా పనిచేసే పదవీ విరమణఅయిన ఉద్యోగులకు వర్తించేఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ 1995 కింద గత రెండు దశాబ్దాలుగా ఎదుగుబొదుగు లేని కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే వస్తున్నది. కేంద్ర ప్రభుత్వానికి అనేక సార్లు విన్నపాలు చేసినా, ఎంపిలు పార్లమెంట్‌లో ప్రతీ సెషన్‌లోనూ ప్రస్తావించినా ఎలిన వారి కఠిన హృదయం కరుగ లేదు. మొన్నప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇపిఎస్ 95 కింద వచ్చే పెన్షన్ పెరుగుదల ప్రకటన ఆర్థిక మంత్రి ప్రకటిస్తారని ఎదురు చూశారు. ఈ బడ్జెట్‌లో కూడా నిరాశే మిగిలింది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏ ఉద్యోగం చేయనివారికి కూడా వృద్ధాప్య పింఛను నాలుగువేలు ఇస్తున్నాయి. ఈ విషయంలో కేంద్రం ఆలోచించాలి. పెన్షన్ పెంచాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### రాష్ట్రవ్యాప్తంగా స్వీకరించాలి

**మాజీ మంత్రి** పెద్దిరెడ్డి భూకబ్జా బాధితులు వందల సంఖ్యలో అర్జీలు ఇవ్వడం ఆశ్చర్యం కలిగించడం లేదు. నిజానికి గత ఐదు సంవత్సరాలుగా పాలకపక్ష నేతలు రాష్ట్రవ్యాప్తంగా అనేక విధాలుగా భూఆక్రమణలకు పాల్పడ్డారు. ఇళ్లస్థలాలకు సేకరించిన భూముల్లో కూడా కోట్లాది రూపాయలు దోచుకున్నారు. ప్రభుత్వ భరోసా ఇస్తే నష్టపోయిన వారు వేల సంఖ్యలో ఫిర్యాదులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం ఈ తరహా అర్జీల స్వీకరణ నియోజకవర్గాల వారీగా చేపట్టాలి. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సత్వర నిర్ణయాలు తీసుకోవాలి..

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బీమా సౌకర్యం కల్పించాలి

**రోడ్డుపైన** వ్యాపారాలు చేసుకునే వ్యాపారులకుజీవిత బీమా సదుపాయం కల్పించడం ముఖ్యం. ఇటీవల చేపలు అమ్ముకునే మహిళ వైపు కారుదూసుకొని రావడంతో మృత్యువాతపడడం గమనించవచ్చు. అలా ఒకేసారి కుటుంబ యజమానులను కోల్పోయి రోడ్డున పడకుండా బీమా కల్పించడం ద్వారా కొంత రక్షణ కల్పించినట్టు అవుతుంది. దేశంలో తొంబైశాతం మంది ప్రజలు అస్థిర రంగంలోనే ఉన్న నేపథ్యంలో ఎల్‌ఐసితో కలిసి ప్రజలు ప్రభుత్వం 70:30 నిష్పత్తిలో బీమా సౌకర్యం కల్పించే ఏర్పాటు చేయాలి. అస్థిరరంగంలో ఉన్న వారికి అందరికి బీమా సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యమే ప్రజలకు శాపం!

*సాగునీటి జలాశయాలు నిధుల కొరతతో, పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా నిర్వహణ లోపాలతో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్రబడ్జెట్లో పెద్దపీట వేశామని పాలకులు గొప్పగా చెబుతుంటారు. ఆచరణలో అందుకు విరుద్ధంగా సాగునీటి ప్రాజెక్టులు నిర్వహణ ఉంది. కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం సంగతి అలాఉంచితే ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ సక్రమంగా లేదు. గిరిజన ప్రాంతాల్లో కొండ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉండటం వలన వీటిని పర్యాటక ప్రాంతాలుగా కూడా అభివృద్ధి చేయవచ్చు. సాగునీరు, తాగునీరు అవసరాలకే కాదు యువతకు ఉపాధి, ప్రభుత్వాలకు ఆదాయ మార్గాలుగా కూడా ఈ జలాశయాలు ఉపయోగించుకోవచ్చు. ఆహ్లాదకరంగా ఉండే కొండలు, అటవీ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉన్నాయి. కేరళ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రతి సాగునీటి జలాశయం ఒక పర్యాటక ప్రాంతంగా ఉంటుంది. అదే తరహాలో ఈ జలాశయాలను కూడా పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలి.*



కె.శ్రీనివాస్

ఇవల కురిసిన భారీ వర్షాలకు ఆంధ్ర, తెలంగాణ సరిహద్దుల్లోని ఏలూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో ఉన్న మీడియం ఇరిగేషన్ పెదవాగు ప్రాజెక్టుకు భారీ గండి పడింది. ఏలూరుజిల్లా వేలేరుపాడు మండలంలోని 12 గ్రామాలను తుడిచిపెట్టింది. ఇళ్లు, వాకిళ్లు అన్ని కొట్టుకుపోయాయి. వేలాది కుటుంబాల ప్రజలు నిరాశ్రులయ్యారు. రోడ్లు దెబ్బతిని వేలూరుపాడు మండలంలో 30 గ్రామాల ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వందల ఎకరాల్లో ఇసుక మేటలు వేసి పంటలు పండించుకునే అవకాశం లేకుండాపోయింది. పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆస్తినష్టం అంచనా రూ.150కోట్లు పైనే. ఇక్కడ రైతులు, ప్రజల బాధలు వర్ణనాతీతం. పెదవాగు ప్రాజెక్టు గండితో రాష్ట్రం ఉలిక్కిపడింది. ఈ ప్రాజెక్టు నిర్వహణకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు 85:15 నిష్పత్తులు నిధులు ఖర్చు చేయాలి. 1981లో పూర్తి చేసిన ఈ ప్రాజెక్టు ఆయకట్టు పరిధి 16వేల ఎకరాలుగా ఇందులో ఏలూరుజిల్లా పరిధిలోని వేలేరుపాడు మండలంలో 13640 ఎకరాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో అశ్వరావుపేట మండలంలో 2360 ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. ఈ ప్రాజెక్టు నిర్వహణ పనులకు రూ.100 కోట్లు ప్రతిపాదనలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.85 కోట్లు, తెలంగాణ రూ.15 కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉండగా ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ప్రాజెక్టు గేట్లు నిర్వహణ లేకపోవడం, గట్టు బలహీనంగా ఉండడం వలన భారీ నష్టానికి కారణమైంది. మూడు భారీగండ్లు, 25 చిన్న గండ్లుపడడంతో నాలుగువేల కుటుంబాలు రోడ్డునపడ్డాయి. ఇళ్లు, పంటలు, పశువులు, సామాగ్రి అన్నీ కోల్పోయారు. పాలకుల నిర్లక్ష్యానికి రైతులు, ప్రజలు బలైపోయారు. ఒక్క పెదవాగు ప్రాజెక్టే కాదు. అర టిఎంసి వాటర్ స్టోరేజీ సామర్థ్యం కలిగిన పెదవాగు ప్రాజెక్టు పరిధిని పెంచి సాగువిస్తీర్ణం పెంచే అవకాశం ఉన్నా ఆ దిశగా ప్రణాళికలు కానీ, నిధులు కేటాయింపుకానీ లేకపోవడం అన్యాయమే. ప్రాజెక్టు పరిధి పెంచడం సంగతి అలా ఉంచితే కనీసం గేట్లకు గ్రీజు పెట్టడానికి నిధులు ఇవ్వలేదంటే ఇంతకంటే నిర్లక్ష్యం ఏముంది. ఒకవైపు ప్రభుత్వాధినేతలు రైతు బాంధవులుగా, అపర భగీరథులుగా ప్రచారం చేసుకోవడం తప్ప ఆచరణ శూన్యం. ఏలూరు జిల్లా పరిధిలోని మిగిలిన ముఖ్యమైన జలాశయాల పరిస్థితి ఇదే. పెదవాగు ప్రాజెక్టు ఘటనతోనైనా పాలకులు కళ్లుతెరవాలి. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్వహణ లోపాలను సరిచేయాల్సిన అవసరం ఉంది. బుట్టాయిగూడెం మండలంలో గుబ్బల మంగమ్మ జల్లేరు జలాశయం 217 మీటర్ల నిల్వ సామర్థ్యంతో ఉంది. దీని నిర్వహణకు రూ.28 లక్షల ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ఐదువేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టు నిర్వహణ చర్యలు చేపట్టడం లేదు. గేట్ల తలుపులకు చిల్లులు పడి వాటర్ లీక్ అవుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. గట్టు బలహీనంగా ఉంది. కాలువల్లో పూడికలు తీయకపోవడంతో తూడు, గుర్రపు డెక్కతో పేరుకుపోయాయి. ప్రాజెక్టు పరిధి పెంచి ఎక్కువ సాగు విస్తీర్ణానికి సాగునీరు అందించే అవకాశం ఉన్నా ముందు నిర్వహణకే దిక్కులేదు. ఎర్రకాలువ నది ఉమ్మడి పశ్చిమ



గోదావరి జిల్లాలో దుఃఖదాయనిగా పేరుగాంచింది. వరదల నుండి రక్షణకోసం జంగారెడ్డి గూడెం మండలం కొంగువారి గూడెం వద్ద కరాటం కృష్ణమూర్తి జలాశయం నిర్మించారు. నాలుగు టిఎంసిల నీరు నిల్వ సామర్థ్యం ఉంది. ప్రాజెక్టులు గట్లు బలహీనంగా ఉండడంతో మూడు టిఎంసిలు వాటర్ వస్తేనేగేట్లు ఎత్తేస్తున్నారు. ఏలూరుజిల్లా పరిధిలో కొయ్యలగూడెం మండలం, తూర్పుగోదావరిజిల్లా పరిధిలో నల్లజర్ల, నిడదవోలు మండలాల్లో పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం తదితర మండలాల్లో వరద ముంపుతో వేలాది ఎకరాల్లో ప్రతియేటా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్వహణకు రూ.15 కోట్లు నిధులు ప్రతిపాదన ఉన్నాయి. కానీ నిధులు మంజూరు కాలేదు. ఈ ప్రాజెక్టు పరిధిలో అత్యధిక భాగం మెట్ట ప్రాంతంగా ఉంది. బోర్లుపైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో అన్నదాతల సాగునీటి కష్టాలు వర్ణనాతీతం. అనేక సందర్భాల్లో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. ప్రాజెక్టు విస్తృతిని పెంచి సాగు విస్తీర్ణం పెంచేందుకు మెట్ట ప్రాంతంలో ఎర్రకాలు నది వాటర్ ద్వారా చెరువులు నింపేందుకు అవకాశాలు ఉన్నాయి. పోలవరం మండలం ఎల్.ఎన్.డి పేట వద్ద కొవ్వాడ ప్రాజెక్టుఉంది. దీని నిల్వసామర్థ్యం 90.5 అడుగులు. గేట్లకు గ్రీజుకు కూడా నిధులు లేవు. ఎత్తేన మోటార్లు సైతం పాడైపోయాయి. ప్రాజెక్టు నిర్వహణకు రూ.30 లక్షలు ప్రతిపాదనలు ఉన్నా నిధులు కేటాయింపు లేదు. భారీ వర్షాలకు వరద వచ్చి చేరడంతో నిర్వహణ లోపాలతో ప్రజలు, రైతులు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి. గండ్లు పడితే వేలాది ఎకరాలు రైతులు పంటలు నష్టపోతారు. ఈ ప్రాజెక్టు పరిధి పెంచే అవకాశం ఉంది. ఈ నీటి ద్వారా చెరువులు నింపుకునే విధంగా చర్యలు తీసుకుంటే మరింతగా సాగు ఆయకట్టు పెరుగుతుంది. చింతలపూడి మండలం పరిధిలో నాగిరెడ్డిగూడెం వద్ద తమ్మిలేరు ప్రాజెక్టు నిర్మాణం చేశారు. నిల్వ సామర్థ్యం మూడు టిఎంసిలుకాగా 1.7 టిఎంసిలు వాటర్ రాగానే గేట్లుఎత్తివేసే పరిస్థితి ప్రాజెక్టు మెట్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. తమ్మిలేరుకు వరద పెరిగితే ఏలూరు నగరంతోపాటు వేలాది ఎకరాల పంటలు ముంపునకు గురవుతాయి. నిర్వహణ పనుల కోసం రూ.15 కోట్లు ప్రతిపాదన చేయగా నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. కానీ నిధుల విడుదల చేయలేదు. బుట్టాయిగూడెం మండలం చింతలగూడెం వద్ద రూ.70కోట్లతో పోగొండ రిజర్వాయర్ నిర్మాణం చేశారు. ఈ రిజర్వాయర్ నిర్వహణకు నిధులు లేవు. కాలువలు పూర్తిగా తవ్వలేదు. కోట్లు ఖర్చు పెట్టినా కాలువల తవ్వకం జరగకపోవడంతో రైతులకు సాగునీరు అందే పరిస్థితిలేదు. ఈరకంగా ఏలూరు జిల్లా పరిధిలో ఉన్న సాగునీటి జలాశయాలు నిధుల కొరతతో, పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా నిర్వహణ లోపాలతో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో పెద్దపీట వేశామని పాలకులు గొప్పగా చెబుతుంటారు. ఆచరణలో అందుకు విరుద్ధంగా సాగునీటి ప్రాజెక్టులు నిర్వహణ ఉంది. కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం సంగతి అలా ఉంచితే ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ సక్రమంగా లేదు. గిరిజన ప్రాంతాల్లో కొండ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉండటం వలన వీటిని పర్యాటక ప్రాంతాలుగా కూడా అభివృద్ధి చేయవచ్చు. సాగునీరు, తాగునీరు అవసరాలకే కాదు యువతకు ఉపాధి, ప్రభుత్వాలకు ఆదాయ మార్గాలుగా కూడా ఈ జలాశయాలు ఉపయోగించుకోవచ్చు. ఆహ్లాదకరంగా ఉండే కొండలు, అటవీ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉన్నాయి. కేరళ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రతి సాగునీటి జలాశయం ఒక పర్యాటక ప్రాంతంగా ఉంటుంది. అదే తరహాలో ఈ జలాశయాలను కూడా పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలి. ప్రాజెక్టు నిర్వహణ లోపాలను సరిచేయాలి. నిర్వహణకు అవసరమైన నిధులు ప్రభుత్వాలు కేటాయించాలి. పెదవాగు ప్రాజెక్టు నేర్పిన గుణపాఠంతోనైనా పాలకుల వైఖరిలో మార్పు రావాలి. మైనర్, మీడియం సాగునీటి ప్రాజెక్టుల నిధులు కేటాయింపులు, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ●

# ప్రకృతి విపత్తులకు కారణం ఎవరు?

**ఐ.ప్రసాదరావు**

అనాదిగా వివిధ రూపాల్లో మానవునిపై ప్రకృతి తన ప్రభావాన్ని చూపుతుంది. ఆస్తి, ప్రాణ, నష్టానికి కారణం అవుతుంది. తుఫానులు, భూకంపాలు, సునామీలు, వరదలు, కొండచరియలు విరిగి పడటం, అడవుల్లో కారుచిచ్చు, అగ్నిప్రమాదాలు, కరవులు ఇలా వివిధ రూపాల్లో మానవునిపై ప్రకృతి ప్రకోపం చూపెడుతుంది. అయితే ఇటీవల కాలంలో దాదాపు ప్రతీ దేశం ప్రకృతి ప్రకోపానికి గురి అవుతూ ఆస్తి, ప్రాణ నష్టానికి గురవటం పట్ల సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. టొర్నోడోలు, మంచు తుఫానులతో యూరప్ దేశాలు, సునామీలతో జపాన్, ఇండోనేషియా వంటి దేశాలు, తుఫానులు, వరదలతో భారత్, పాకిస్థాన్, చైనావంటి దేశాలు తరచూ ప్రకృతిప్రకోపానికి గురి అవుతూ ఆస్తి, ప్రాణనష్టాలను చవిచూస్తున్నాయి. గత 110 సంవత్సరాల కాలంలో ప్రపంచవ్యాప్తంగా 90లక్షల పైబడి ప్రజలు ఈ ప్రకృతి ప్రకోపానికి అకాల మరణానికి గురైనట్లు సమాచారం. అయితే ఇటీవల కాలంలో జరుగుతున్న ఈ ప్రకృతి విపత్తులకు ప్రధాన కారణం మానవ తప్పిదాలు, ప్రభుత్వ యంత్రాంగం, సంస్థలు ఫెయిల్యూర్ అని తెలుస్తోంది. గతంలో కంటే ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. టెక్నాలజీ అభివృద్ధి చెందింది. వాతావరణ శాఖ, విపత్తు నివారణ సంస్థ, జాతీయ అంతర్జాతీయ స్థాయినుంచి శాటిలైట్, మాధ్యమాలద్వారా అందుతున్న సమాచారం లభ్యం అవుతున్నా, ముఖ్యంగా మన దేశంలో ప్రతీ సంవత్సరం అనేక విపత్తులు సంభవించడం, కోట్ల రూపాయలు ఆస్తినష్టం, ప్రాణనష్టం జరుగుతుంది. వాతావరణ శాఖ, విపత్తు నివారణ సంస్థ పనితీరు, సామర్థ్యంపై పలువురు పెదవి విరుస్తున్నారు. ప్రస్తుతం వయనాడ్ కొండచరియలు విరిగిపడడం ద్వారా వందలమంది మరణించడం ద్వారా విలయనాడుగా మారి ఇది ప్రకృతి ప్రకోపమా? లేక మానవ తప్పిదమా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 41 దేశాలు ఎక్కువప్రకృతి విపత్తులకు గురవుతున్నట్లు, వీటిలో మన భారతదేశం ఉండుట ఆందోళన కలిగిస్తోంది. ప్రతి యేటా దేశ జిడిపిలో రెండుశాతానికి సమానమైన ఆదాయం ఈ ప్రకృతి విపత్తుల ద్వారా నష్టం వాటిల్లుతుందని నివేదికలు చెబుతున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో ఈ కొండచరియలు విరిగిపడటం, భూప్రకంపనలు, వర్షాలు వరదలతో నష్టపోతుంటే, మరికొన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ తమిళనాడు వంటి తీర ప్రాంత రాష్ట్రాలు తుఫానులు వరదలతో నష్టపోతున్నాయి. ఇక మిగిలిన రాష్ట్రాల్లో కరవు తదితరకారణాలతో సతమతం అవుతూఉన్నాయి. కొన్ని సంఘటనలు ప్రకృతి విపత్తులు కాగా, మరికొన్ని మానవ తప్పిదాలు. భారత వాతావరణ శాఖ ఏర్పడి ఇప్పటికే దాదాపు 150 సంవత్సరాలు పూర్తి అయినా నేటికీ పూర్తిస్థాయిలో కరెక్ట్‌గా ముందస్తు వాతావరణం అందించుటలో విఫలం చెందుతుంది. దీంతో తరచూ అనేకచోట్ల ఆస్తి ప్రాణనష్టం జరుగుతుంది. ప్రమాదాలు జరిగిన తరువాత కూడా నష్టనివారణ చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు విపత్తు నివారణ సంస్థలు కూడా సమర్థవంతంగా పనిచేయడంలేదు. ప్రమాదాలుజరిగినప్పుడు హడావుడి చేస్తున్నారుతప్పా భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళిక రూపకల్పన చేసి, అమలు చేయడం లేదు. దీంతో ప్రతియేటా అనేక చోట్ల ఇటువంటి విపత్తులు జరిగి ప్రాణాలు కోల్పోవటం జరుగుతుంది. పర్యాటకరంగం అభివృద్ధికి, విద్యుత్ ఉత్పత్తి కొరకు, మైనింగ్ పేరుతో కొండలు గుట్టలు ఇష్టానుసారం తవ్వేయడం, అడవులు నరికివేయడంతో ప్రకృతి విపత్తులకు ప్రధాన కారణం అని ఇకనైనా గుర్తించాలి. 1992లో కేంద్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విపత్తు నివారణ సంస్థ, 10వ పంచవర్షప్రణాళికలో విపత్తు నివారణకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. కే.సి పంత్ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. ఈకమిటీ ఇచ్చిన సూచనలు ఏమీ పాటించలేదు. తదుపరి 2005నుంచి జాతీయ విపత్తు నివారణ సంస్థ ఏర్పాటు, అదేవిధంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలోను విపత్తు నివారణ సంస్థలు ఏర్పాటు చేశారు. అయినా వీటిని ఎదుర్కోవటంలో విఫలం చెందుతున్నారు. ఇకనైనా ప్రభుత్వాలు, సంస్థలు ఈ విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా వాతావరణశాఖను బలోపేతం చేయాలి. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిని అందచేయాలి. విపత్తు నివారణకు అధిక నిధులు కేటాయించాలి. ●

# అందరికీ ఒకే చట్టం వర్తించే న్యాయపాలన అవసరం!



బి. వరుణ్

పాత శాసనాలు పాత న్యాయ స్మృతుల స్థానంలో కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త న్యాయ చట్టాలు ఈ నెల ఒకటో తేదీ నుంచి అమలులోకి వచ్చాయి. వీటిలో విచిత్రమైన అంశాలతోపాటు మంచి విషయాలున్నాయి. మరికొన్ని నిబంధనలను సమూలంగా మార్చాల్సి ఉంది. బ్రిటిష్ కాలపుభారత శిక్షాస్మృతి (ఐపీసీ)కి బదులుగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)ను కేంద్రం ఇటీవల అమలులోకి తెచ్చింది. నేర న్యాయ స్మృతి (సీఆర్‌పీసీ)స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్)ను ప్రవేశపెట్టారు. భారత సాక్ష్యాధారాల చట్టానికి బదులు భారతీయ సాక్ష్య అధినియమ్ (బిఎస్ఏ) అమలులోకి వచ్చింది. వలస పాలన నాటి మనస్తత్వాన్ని, ధోరణులను వదిలించడానికే కొత్త న్యాయ చట్టాలను తీసుకొచ్చినట్లు కేంద్రం చెబుతోంది. కానీ ఐపీసీ స్థానంలో వచ్చిన భారతీయ న్యాయ సంహితలోని 90 శాతం నిబంధనలు పాత చట్టం నుంచి అరువు తెచ్చుకున్నవే. పాత ఐపీసీ మౌలిక చట్రాన్ని మార్చకుండా బిఎన్ఎస్‌ను ప్రవేశపెట్టామని ఘనంగా చెప్పుకొన్నారు. ఇలా పేరుకు కొత్త చట్టాన్ని తెచ్చామని చెప్పుకొనే కన్నా పాత చట్టానికే తగిన మార్పులుచేర్పులు చేస్తే సరిపోయేది. ఐపీసీలో అత్యంత దుర్వినియోగమైన క్లాజు ఏదైనా ఉందీ అంటే అది రాజద్రోహానికి సంబంధించిన నిబంధనే. యువతీయువకులు ఏదో మామూలుగా చేసిన ట్వీట్లను సైతం ఆధారంగా చేసుకొని రాజద్రోహం కేసులు పెట్టిన సందర్భాలున్నాయి. వలస పాలన అవశేషం లాంటి ఈనిబంధనను రద్దు చేస్తామనే అభిప్రాయాన్ని ప్రజలకూ, సుప్రీంకోర్టుకూ కల్పించినా, చివరకు అది మిథ్యగా తేలిపోయింది. బిఎన్ఎస్‌లో 152వ సెక్షన్ రాజద్రోహాన్ని ఇదివరకటికన్నా తీవ్రమైన నేరంగా పరిగణిస్తోంది. మరింత తీవ్రమైన శిక్షలను విధిస్తోంది. ఈ నిబంధన దుర్వినియోగమయ్యే ప్రమాదం ఎక్కువే. కొద్ది రోజుల క్రితం పాలస్తీనా జెండాను ఊపినందుకు కొందరు వ్యక్తులను అరెస్టు చేశారు. తరువాత రాజద్రోహానికి పాల్పడ్డారంటూ బిఎన్ఎస్ 152వ నిబంధన కింద కేసు పెడితే అడ్డేముంది? నూతన నేర న్యాయ చట్టాల్లో మంచి అంశాలు ఉన్నాయి. అయితే వాటి విషయంలోనూ కొన్ని సందిగ్ధతలు నెలకొన్నాయి. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్)లో 185వ సెక్షన్ అలాంటిదే. సోదాలు, స్వాధీనాలు జరిగే సమయంలో ఆ దృశ్యాలను మొబైల్ ఫోన్‌లోవీడియో తీయడాన్ని ఈ సెక్షన్ తప్పనిసరి చేస్తోంది. ఇది పోలీసు దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేస్తుందని చెబుతున్నారు. అయితే దీనికి అనుసరించాల్సిన ప్రామాణిక పద్ధతిగురించి చట్టంలో



స్పష్టంగా పేర్కొనలేదు. బిఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 37 ప్రకారం అరెస్టయిన వ్యక్తుల జాబితాను, ఫొటోలను పోలీసు స్టేషన్‌లో విధిగా ప్రదర్శించాలి. అంతవరకు బాగానే ఉంది. కానీ ఒక వ్యక్తిని అరెస్టు చేసినా దాన్ని రికార్డుల్లో చూపకపోతే ఇది వర్తించదు. మూడేళ్ల లోపు శిక్షలుపడే కేసుల్లో 60 యేళ్లపైబడిన నిందితులను అరెస్టు చేయకూడదని 35వ సెక్షన్ నిర్దేశిస్తోంది. అయితే నిందితుడి వయసు నిర్ధారణకు ఏ పద్ధతిని అనుసరించాలో స్పష్టం చేయలేదు. ఏదిఏమైనా కొత్త చట్టాలకింద మూడేళ్ల లోపు శిక్షలుపడే కేసులన్నింటిలో బెయిల్ వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) ప్రకారం ఒక ఉగ్రవాదసంస్థలో సభ్యత్వం కలిగి ఉండటం నేరమే. సదరు సంస్థ సభ్యుడెవరైనా ఉగ్రదాడికి పాల్పడితే, మిగిలిన సభ్యులను శిక్షించవచ్చన్నమాట. చట్టప్రకారం ఎవరినైనా అరెస్టు చేసే అధికారం ఇప్పటికే పోలీసులకు ఉంది. దాన్ని వారు దుర్వినియోగం చేస్తున్నారని తరచూ ఆరోపణలు రావడం మనకు తెలిసిందే. స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటిష్ హయాంలో పోలీసులు జవాబుదారీ లేకుండా ఇష్టారాజ్యంగా ప్రవర్తించేవారు. ఇదే ఇప్పటికీ కొనసాగడం శోచనీయం. దీన్ని సరిదిద్దడానికి కొత్త చట్టాల్లో ప్రయత్నం జరగలేదు. బోగస్ అరెస్టులు, బోగస్ ఎన్‌కౌంటర్లకు పోలీసులను జవాబుదారీగా చేయాలి. బెయిల్ మంజూరుకు సంబంధించి బిఎన్ఎస్ఎస్ 480 సెక్షన్‌లో వాడిన పదజాలంసందిగ్ధంగా ఉంది. దీంతో హత్యారోపణకు గురైన వ్యక్తికి బెయిలు నిరాకరించే వీలు ఏర్పడుతోంది. హత్యానేరం కింద ఒకవ్యక్తిని అరెస్టు చేసిన 40రోజుల్లో ఎన్ని సార్లయినా అతడిని మళ్లీ కస్టడీలోకి తీసుకోవచ్చని ఈ సెక్షన్ పేర్కొంటోంది. అంటే నిందితుడిని ఏకపక్షంగా 40 రోజులు ఊచల మధ్య ఉంచే అవకాశాన్ని ఇది కల్పిస్తోందన్నమాట. బిఎన్ ఎస్ఎస్ 173వ సెక్షన్ జీరో ఎఫ్ఐఆర్ నమోదుకు వెసులుబాటు కల్పిస్తోంది. కానీ నేరం జరిగిన ప్రాంతంలోని పోలీసు స్టేషన్‌కు సదరు ఎఫ్ఐఆర్‌ను వెంటనే బదలీ చేయాలనే నిబంధన ఏదీలేదు. మణిపూర్‌లో ఇద్దరుమహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు జీరో ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేసినా, దాన్ని సంబంధిత పోలీసుస్టేషన్‌కు బదలీ చేయడానికిరెండు వారాలు పట్టింది. ఆ ఆలస్యం ఎంత నష్టం కలిగించిందో అందరికీ తెలుసు. కొత్త చట్టాల్లో ఇలాంటి సందిగ్ధ నిబంధనలు మరెన్నో ఉన్నాయి. వాటిపై న్యాయవాదులు రోజుల తరబడి వాదించగలుగుతారు. దాంతో ట్రయల్ కోర్టులు, హై కోర్టులకు పని భారం పెరిగిపోతుంది. కొన్ని కేసులను పాత చట్టాల కింద పరిష్కరించాల్సి ఉంటుంది. అదేమీ తేలికైన విషయంకాదు. ఫలితంగా అంతటా అయోమయం అలముకొని, పెండింగ్ కేసులు మరింత పెరిగిపోతాయి. ఇది బాధితులకు ఏ మాత్రం ఉపయుక్తం కాదు. ఇలాంటి వాటన్నింటినీ సరిదిద్దాలి. లేదంటే అధికార, ధన సంపన్నులకు ఒక చట్టం, సామాన్యులకు మరో చట్టం వర్తిస్తుంది. అందరికీ ఒకేచట్టం వర్తించే న్యాయ పాలనను సాధించాలి. ●

(రచయిత: హైకోర్టు న్యాయవాది)

# ఆర్టికల్ 370రద్దుకు ఐదేళ్లు పూర్తి



**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :** ఆర్టికల్ 370ను రద్దు చేసి ఐదేళ్లు పూర్తయిన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో భద్రతా బలగాలను హై అలర్ట్‌లో ఉంచారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370 ఆర్టికల్ కేంద్రం రద్దు చేసి నేటికి ఐదేళ్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అంత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. ఇటీవలి వరుస ఉగ్రఘటనల నేపథ్యంలో భద్రతా బలగాలను హై అలర్ట్‌లో ఉంచింది. అలాగే సైనిక సిబ్బందిని తరలించే కాన్వాయ్‌ల రాకపోకలను నిలిపివేసినట్లు ఉన్నతధికారులు వెల్లడించారు. జవాన్ల కాన్వాయ్‌లపై దాడి జరిగేందుకు అవకాశం ఉందనన్న నిఘా వర్గాల సమాచారం మేరకు వాటి రాకపోలకలపై కఠిన ఆంక్షలు విధించామని సంబంధిత అధికారులు చెప్పారు. అమర్‌నాథ్ యాత్ర వాహనాలపై కూడా ఇవే ఆంక్షలున్నాయని తెలిపారు. జమ్ములో దాడి ముప్పు పొంచి ఉన్నందున బలగాలు ఒంటరిగా ఉండొద్దని హెచ్చరించారు. అలాగే ఇప్పటకే అదనపు భద్రతా సిబ్బందిని ఆ ప్రాంతానికి తరలించారు. తొలిసారి అస్సాం రైఫిల్స్‌ను ఈ ప్రాంతంలో మోహరించారు. చొర బాట్లు, అనుమానస్పద కదలికలను పర్యవేక్షించేందుకు సరిహద్దుల వద్ద భద్రతను మరింత కట్టు దిట్టం చేశారు. ఇదిలా ఉంటే..ఈ ఉదయం నియంత్రణరేఖ సమీపంలోని అఖ్నూర్, సుందర్‌బనీ సెక్టార్ల వద్ద అనుమానాస్పద కదలికలను గుర్తించడంతో ఆర్మీవార్నింగ్ షాట్స్‌ను పేల్చింది. ఈ ప్రాంతాల్లో ముమ్మర గాలింపు చేపడుతోంది. జమ్మకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ప్రత్యేక హోదాను కల్పించే

## జమ్మూ కాశ్మీర్‌లో హై అలర్ట్!

370 ఆర్టికల్ కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రానికి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జమ్మూకశ్మీర్‌కు చెందిన పలు పార్టీలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఆర్టికల్ 370రద్దు రాజ్యాంగ బద్ధమే అని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు నిచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఆర్టిల్ తాత్కాలిక ఏర్పాటు మాత్రమే గానీ.. శాశ్వతం కాదని తేల్చి చెప్పింది. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేసింది.

**బిజెపి ర్యాలీతో అమర్నాథ్ యాత్ర నిలిపివేత**

మోడీ ప్రభుత్వం 'ఆర్టికల్ 370'ని రద్దు చేసి నేటికీ అంటే ఆగస్టు 5వ తేదీకి అయిదేళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఆర్‌ఎస్ పురాలోని బానాసింగ్ స్టేడియంలో ఏకాత్మ మహోత్సవ ర్యాలీని బిజెపి చేపట్టనుంది. సరిగ్గా అయిదేళ్ల క్రితం ఇదే రోజున అంటే 2019,ఆగస్ట్ 5వ తేదీన ఆర్టికల్ 370ని మోడీ ప్రభుత్వం రద్దుచేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏకాత్మ మహోత్సవ్ పేరిట ర్యాలీ నిర్వహించాలని బిజెపి సంకల్పించింది. మరోవైపు ఈ రోజును ప్రతిపక్షాలు బ్లాక్‌డేగా అభివర్ణించాయి. ఆర్టికల్ రద్దుచేసి నేడు వేడుకలు జరపడం సిగ్గుచేటంటూ బిజెపికి చురకలంటించారు. ఆర్టికల్ 370 రద్దుకు నిరసగా మహా రాజా హరిసింగ్ పార్క్ వద్ద ఈ రోజు ఆందోళన నిర్వహిస్తామని డెమొక్రాటిక్ ప్రొసీసీవ్ ఆజాద్ పార్టీ ప్రతినిధి పేర్కొన్నారు. మరోవైపు అమర్నాథ్ యాత్రకు రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు విరామం ప్రకటించింది.

దీంతో అమర్నాథ్ యాత్రికులు భగవత్ క్యాంప్‌లో ఉండిపోయారు. ఇంకోవైపు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టింది. 2019 ఎన్నికల్లో మోడీ వరుసగా రెండోసారి అధికారాన్ని చేపట్టారు. ఆ కొద్ది రోజు లకే ఆయన జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలున్న ఆర్టికల్ 370ని రద్దు చేశారు. దాంతో ఆ ఆర్టికల్ రద్దు అయి నేటికీ అయిదేళ్ల పూర్తి అయింది. మరోవైపు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహ కాలు చేస్తుంది. అందులో భాగంగా ఆగస్ట్ 8వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు మూడు రోజులపాటు కేంద్రఎన్నికలసంఘం ఆ రాష్ట్రంలో పర్యటించ నుంది. అనంతరం కొద్దిరోజులకే అసెంబ్లీ ఎన్నికల నగారాను మోగించనుందని తెలు స్తుంది. ఇంకోవైపు ఇటీవల జరిగిన సార్వ త్రిక ఎన్నికల్లో జమ్మూకశ్మీర్ ప్రజలు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. అయితే ఆర్టికల్ 370 రద్దు అనంతరం తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఆసక్తిని కనబరుస్తున్నారు.



## బంగ్లాదేశ్ ప్రధాని నివాసం ధ్వంసంచేసిన నిరసనకారులు

### దేశ ఆర్థిక వ్యవస్థకు 10 బిలియన్ డాలర్ల నష్టం

**ఢాకా, ఆగస్టు 5:** ప్రభుత్వ ఉద్యోగాల్లో 30శాతం కోటాకు సంబంధించి ఆందోళనకారులు, ప్రభుత్వానికి మధ్య నెలకొన్న ఆందోళన ఉగ్ర రూపం దాల్చడంతో మిలిటరీ జోక్యం అనివార్యం అయింది. సరిహద్దుదేశం బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామాచేయడంతోపాటు ఆమె దేశం వీడి వెళ్లిపోయారు. భారత్‌మీదుగా ఆమె ప్రయాణిస్తున్న విమానం వెళ్లినట్లు చెపుతున్నా భారతప్రభుత్వంనుంచి ఎలాంటి నిర్ధారణ కాలేదు. ప్రధాని అధికారిక నివాసమైన గణభబన్‌ను ముట్టడించి ఆందోళనకారులు విధ్వంసం సృష్టించారు. విలువైన వస్తువుల్ని లూటీచేసినట్లు స్థానిక మీడియా ప్రసారాలు స్పష్టంచేస్తున్నాయి. చికెన్, ఫిష్, కూరగాయలు, ఫర్నిచర్ ఇతర విలువైన వస్తువులు పట్టుకుపోయినట్లు తేలింది. సుదీర్ఘకాలం దేశాన్ని పాలించిన ప్రధాని నిష్క్రమణతో పలువురు వీధుల్లోకివచ్చి జెండాలు ఊపుతూ సంతోషం వ్యక్తంచేసారు. ఢాకాలో పార్క్‌చేసిన యుద్ధట్యాంక్‌పైకి ఎక్కి డాన్సులు చేసారు.

ఉద్యోగాలు లేక అసహనంతో ఉన్న విద్యార్థులు చేపట్టిన ఉద్యమం ఫలితంగా పది బిలియన్ డాలర్లవరకూ ప్రభుత్వానికి నష్టం ఏర్పడుతోందని ప్రాథమిక అంచనాలున్నాయి. 1971లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారి కుటుంబ సభ్యులకు 30శాతం కోటా కల్పిస్తూ ప్రభుత్వం తెచ్చిన రిజర్వేషన్లను రద్దుచేయాలన్న డిమాండ్ తోనేఈ ఆందోళన నడిచింది. 2018లోనే ఈ విధానం అమలుచేసేందుకు నిర్ణయించినా నిరసనలతో వెనక్కి తగ్గింది. జూన్‌లో బంగ్లా హైకోర్టులో కోటా పునరుద్ధరిస్తూ తీర్పు వచ్చింది. మళ్లీ ఆందోళనలు లేచాయి. తర్వాత సుప్రీం కోర్టు ఐదుశాతానికితగ్గించింది. అయితే విపక్షాలు కూడా తోడవడంతో రాజకీయ రంగు పులుముకున్న ఆందోళన ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయాలన్న ఏకైక డిమాండ్‌తో ఉధృత రూపం దాల్చింది. ఈనేపథ్యంలో దేశవ్యాప్తంగా కర్ఫ్యూ అమలుచేస్తూ ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం సేవలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మొబైల్ ఇంటర్నెట్ మొత్తం నిలిపివేసారు. ప్రజాభద్రత దృష్ట్యా మూడురోజులు సెలవులు ప్రకటించారు. కర్ఫ్యూను దాటుకుని నిరసనకారులు ప్రధాని నివాసం ముట్టడించి విధ్వంసంచేసారు. అన్ని లావాదేవీలకు తీవ్ర ఆటంకం ఏర్పడటంతో బంగ్లా ఆర్థిక వ్యవస్థకు పది బిలియన్ డాలర్లనష్టం చేకూరిందని అంచనా.



## 'ఏ అధికారికి క్షమాపణ చెప్పను'

### బెంగాల్ మంత్రి రాజీనామా

**కోల్‌కతా, ఆగస్టు 5:** ఏ అధికారికి తాను క్షమాపణ చెప్పబోనని పశ్చిమబెంగాల్ మంత్రి అఖిల్ గిరి తెలిపారు. సోమవారం తన మంత్రి పదవికి ఆయన రాజీనామా చేశారు. సిఎం మమతా బెనర్జీ కార్యాలయానికి రాజీనామా లేఖ పంపినట్లు చెప్పారు. నేను ప్రధాన కార్యదర్శి ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి రాజీనామా లేఖ పంపించినానన్నారు. కానీ నేను ఏ అధికారికి క్షమాపణ చెప్పను. అవసరమయితే ముఖ్యమంత్రికి క్షమాపణ చెబుతాలని మీడియాతో అన్నారు. ఆ రోజు ప్రజల కష్టాలు చూసి, అటవీశాఖ వారు చిరు వ్యాపారులను ఎలా హింసిస్తున్నారో చూసి తానుసహించలేక పోయాయని కరెక్షనల్ సర్వీసెస్ మంత్రి అయిన అఖిల్ గిరి తెలిపారు. తాను మాట్లాడినందుకు కాదని, ఒక ప్రత్యేకమైన పదం వాడినందుకు క్షమించాలని కోరారు. కాగా, పూర్బా మేదినీపూర్ జిల్లా తాజ్‌పూర్‌లోని సముద్ర తీరంలో అటవీశాఖ భూమిలో కొన్ని షాపులను అక్రమంగా ఏర్పాటుచేశారు. సముద్రానికి చాలా దగ్గరగా, ప్రమాదకరస్థితిలో ఉన్న అక్రమ షాపులను అటవీ శాఖ సిబ్బంది తొలగించారు. చిరు వ్యాపారుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న అఖిల్‌గిరి అక్రమ షాపులను తొలగించడంపై మహిళా ఫారెస్ట్ రేంజర్ మనీషా సాహుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహిళా అధికారిణిని దుర్భాషలాడటంతో పాటు ఆమె సర్వీస్‌ను తగ్గిస్తామని బెదిరించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని బెంగాల్ బిజెపి డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో మంత్రివర్గం నుంచి వైదొలగాలని తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం ఆయనను ఆదేశించింది. దీంతో మంత్రిపదవికి ఆయన రాజీనామా చేశారు.

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడితో అమెరికా అప్రమత్తం!



**వాషింగ్టన్, ఆగస్టు 5 :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అలాగే కొనసాగుతున్నాయి. ఏ క్షణంలో ఏ దేశం నుంచి దాడులు జరుగతాయోనని అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ ఉద్రిక్తతలను చల్లార్చేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని అగ్రరాజ్యం అమెరికా వెల్లడించింది. అందులో భాగంగా పశ్చిమాసియా ప్రాంతంలో అదనపు బలగాలను మోహరిస్తున్నామని తెలిపింది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా ఇటీవల దాడుల్లో హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతిచెందారు. హమాస్,హెజ్‌బొల్లా, గ్రూప్‌లక ఇరాన్ మద్దతున్న సంగతి తెలిసిందే. ఈ రెండు పరిణామల తర్వాత పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఇప్పటికే హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంతో వేడెక్కిన ఈ ప్రాంతం తాజా పరిణామాలతో మరింత అల్లకల్లోలంగా మారింది.

పశ్చిమాసియాలో తాజా పరిస్థితులపై సమీక్షించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సోమవారం జాతీయ భద్రతా మండలి సమావేశం కానున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. జోర్డాన్ రాజు అబ్దుల్లాతోనూ ఆయన చర్చించనున్నట్లు తెలిపింది. తాజా పరిస్థితులపై విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెంట్ జి 7 దేశాల మంత్రులుతో మాట్లాడినట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్, హెజ్‌బొల్లా సోమవారం దాడులు చేసే ప్రమాదం ఉన్నట్లు తమకు సమాచారం ఉందని ఆయన వారికి వివరించారు. అయితే ఎలా, ఏ సమయంలో ఈ దాడులు ఉండొచ్చనేది మాత్రం ఖచ్చితంగా తెలియదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఉద్రికత్తలను వీలైంత త్వరగా చల్లబర్చాల్సి అవసరం ఉందని తెలిపారు. మొత్తంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణ పూరిత పరిస్థితులను విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నామని శ్వేతసౌధం ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఎలాంటి పర్థితులనైనా ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్‌తో కలిసి సిద్ధమవుతున్నట్లు తెలిపారు.



## మద్రాస్ ఐఐటికి కృష్ణా చివుకుల భూరి విరాళం!

**చెన్నై,ఆగస్టు 5 :** అమెరికా, బెంగళూరుల్లో కార్పొరేట్ సంస్థలు నెలకొల్పి, ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న తెలుగు తేజం కృష్ణా చివుకుల తన ఉదారతను చాటుకున్నారు.అమెరికాలో స్థిరపడ్డా, మాతృదేశంపై మమకారంతో ఇక్కడి పేద పిల్లలకు విద్యాదానం చేయడం ఆదినుంచీ ముందున్నారాయన. తాజాగా తాను ఇంజనీరింగ్ విద్యనభ్యసించిన ఐఐటీ మద్రాస్‌కు రూ.228 కోట్ల భారీ విరాళం ప్రకటించారు. ఐఐటీ నిబంధన ప్రకారం విరాళాలిచ్చే దాతలతో ఒప్పందం చేసుకోవల్సి ఉంటుంది. ఈ నెల 6న క్యాంపస్‌లో జరిగే ఒప్పందం కార్యక్రమంలో పాల్గొనేందుకు కృష్ణా చివుకుల అమెరికా నుంచి చెన్నైకి వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్లకు చెందిన డాక్టర్ చివుకుల కృష్ణారావు మధ్యతరగతి విద్యావంతుల కుటుంబం నుంచి వచ్చారు. ఐఐటీ బాంబేలో బీటెక్ చదివాక, ఐఐటీ మద్రాస్‌లో 1970 నాటికి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ఎంటెక్ పూర్తి చేశారు. హార్వర్డ్ యూనివర్సిటీ ఉంచి ఎంబీఏ డిగ్రీ అందుకున్నారు. తుముకూర్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేశారు. యూఎస్‌లో ప్రముఖ హాఫ్‌మన్ ఇండస్ట్రీస్‌కి తొలి భారతీయ గ్రూప్ ప్రెసిడెంట్, సీఈవోగా సేవలందించారు. అప్పటికి ఆయన వయసు కేవలం 37 ఏళ్లు. ఆ కంపెనీ నుంచి బయటకొచ్చి న్యూయార్క కేంద్రంగా 'శివ టెక్నాలజీస్'ను నెలకొల్పారు. మాస్ స్పెక్ట్రోస్కోపిక్ సాంకేతికను పరిచయం చేసింది కృష్ణానే. ఆ తర్వాత 'ఇండో ఎంఐఎం' సంస్థ బెంగళూరులో ప్రారంభించారు. ప్రస్తుతం 'ఇండో యూఎస్ ఎంఐఎం టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో నెలకొల్పిన సంస్థకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. భారత్‌లో వీరి టర్నోవర్ రూ. వెయ్యికోట్లకు పైనే. 2009లో ఆయన తిరుపతి జిల్లా రేణిగుంట కేంద్రంగా గౌరి వెంచర్స్‌ను స్థాపించారు.

## సర్వేలో ట్రంప్‌ను దాటేసిన కమలా హారిస్



**వాషింగ్టన్,ఆగస్టు 5 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ ట్రంప్ కంటే ముందజలో ఉన్నట్లు తాజాగా నిర్వహించిన పోల్ సర్వే వెల్లడించింది. అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ప్రపంచ దేశాలు దృష్టి పెట్టాయి. ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో అని ఎదురు చూస్తున్నాయి. మరోవైపు అమెరికాలోని పలు సంస్థలు దీనిపై సర్వేలు నిర్వహిస్తున్నాయి. తాజాగా పోల్ సర్వేలో ప్రస్తుత ఉపాధ్యక్షురాలు, డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ ట్రంప్‌కంటే ముందంజలో ఉన్నట్లు పేర్కొంది. కొన్ని రాష్ట్రాల్లో పోటీ పోటీ ఉండనుందని తెలిపింది. నవంబర్ 5న ఎన్నికలు జరగనుండగా ఇరువురు అభ్యర్థులు వేగంగా పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు బైడెన్ అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి తప్పుకోవడంతో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు విజయావకాశాలు మెరుగయ్యాయి. భారీ మొత్తం విరాళాలు సైతం వచ్చాయి. ఆమె సభలకు జనం పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు.

కాగా త్వరలో ఆమె తన రన్నింగ్ మేట్‌ను ప్రకటించనున్నట్లు సమాచారం కమలా హారిస్‌కు దేశ మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మద్దతు పలికారు. ఈ విషయాన్ని ఆయన మనవడు జాసస్ తాజాగా విలేకర్లకు వెల్లడించారు. కార్టర్ 1977-81 మధ్య అమెరికా అధ్యక్షుడిగా పని చేశారు. మిన్నెసోటా గవర్నర్ టీమ్ వాల్జ్, పెన్సిల్వేనియా గవర్న్ జోష్ షాపిరో, అరిజోనా సెనేటర్ మార్క్‌కెల్లీ వాషింగ్టన్‌లో కలిసినట్లు వాష్టిగ్టన పోస్ట్ నివేదించింది.

కాగా గత నెలలో హత్యాయత్నం జరిగిన అనంతరం ట్రంప్‌నకు విజయావకాశాలు పెరిగినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ఆయన నిర్వహించిన పలు ర్యాలీల్లో మాట్లాడుతూ హారిస్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో విమర్శలు ఎదుర్కొన్నారు.

## రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో తీర్మానం

**కోల్‌కతా, ఆగస్టు 5:** పశ్చిమ బెంగాల్ విభజనకు ఆ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ముఖ్యంగా ఉత్తర బెంగాల్‌తో కూడిన ప్రత్యేక కేంద్ర పాలిత ప్రాంతం ఏర్పాటు చేయాలని పలు వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార తృణమూల్ కాంగ్రెస్ సోమవారం రూల్ 185 కింద అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసింది. సిఎం మమతా బెనర్జీ ఈ తీర్మానం గురించి అసెంబ్లీలో మాట్లాడారు. కో ఆపరేటివ్ ఫెడరలిజాన్ని తాము నమ్ముతామని, అయితే రాష్ట్రాన్ని విభజించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. కాగా, బెంగాల్ విభజన డిమాండ్‌ను తెరపైకి తెచ్చిన ప్రతిపక్ష బిజెపి కూడా విభజన వ్యతిరేక తీర్మానానికి మద్దతిచ్చింది. అయితే ఉత్తర ప్రాంతాల అభివృద్ధిని కోరుతున్నట్లు పేర్కొంది. తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన సువేందు అధికారి మాట్లాడారు. ఐక్య పశ్చిమ బెంగాల్ సమగ్ర అభివృద్ధిని మేం కోరుకుంటున్నాం. రాష్ట్రాన్ని విభజించే ఏ ప్రయత్నానికైనా మేం



వ్యతిరేకం అని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్ సమగ్ర అభివృద్ధి గురించి తీర్మానంలో ప్రస్తావించాలని కోరారు. మరోవైపు ఈ ప్రతిపాదనను తీర్మానంలో చేర్చేందుకు సిఎం మమతా బెనర్జీ అంగీకరించారు. చర్చల అనంతరం ఎలాంటి విభజన డిమాండ్ చేయకుండా బెంగాల్‌ను ఆదుకుంటాం, బెంగాల్ అభివృద్ధికి కృషి చేస్తాం అన్న ప్రత్నామ్యాయ తీర్మానాలను సభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. గత ఏడాది ఫిబ్రవరిలో కూడా రాష్ట్ర విభజన ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఒక తీర్మానాన్ని వాయిస్ ఓటింగ్ ద్వారా అసెంబ్లీలో ఆమోదించారు.

## వయనాడ్ సూపర్ హీరో గల్లంతు?



**వయనాడ్, ఆగస్టు 5:** సూపర్ హీరోలను సినిమాల్లో చూసే ఉంటాం. వాళ్లంతా రీల్ హీరోలైతే.. ఆపద సమయాల్లో ఆదుకుంటూ కొందరు రియల్ సూపర్ హీరోలు అనిపించుకుంటున్నారు. ఇలాంటి కోవలోకే వస్తారు ప్రజీష్ అనే యువకుడు. కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 300 మందికిపైగా ప్రజలు మరణించగా, వందకుపైగా గాయపడిన విషయం విదితమే. అయితే కొండల్లో చిక్కుకున్న బాధితులను రక్షించేందుకు ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహా, యువత చురుగ్గా సహాయక చర్యల్లో పాల్గొంటోంది. వీరంతా బాధితులను రక్షించి పునరావాస శిబిరాలకు తరలిస్తున్నారు. అయితే బాధితులను రక్షించేందుకు వెళ్లి ప్రజీష్ అనే కుర్రాడు తప్పిపోయాడు. అప్పటికే తన జీపులో రెండుసార్లు బాధితులను ఎక్కించుకుని పునరావాస కేంద్రాలకు తరలించగా.. మూడోసారి సాయం చేసేందుకు వెళ్లిన అతని ఆచూకీ ఇప్పటికీ లభ్యం కాలేదు.

ప్రజీష్ స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం.. వయనాడ్ జిల్లా చూరాల్‌మలలో ప్రజీష్ అనే యువకుడు నివసిస్తుంటాడు. చిన్నప్పటి నుంచి తోటివారు కష్టాల్లో ఉంటే ఆదుకోవాలనే మనస్తత్వం అతనిది. జులై 30 తెల్లవారు జామున ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయని తెలియగానే తోటి స్నేహితులతో ప్రజీష్ హుటాహుటిన ఘటనాస్థలనానికి చేరుకున్నాడు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చేరుకునే లోపే అతను రంగంలోకి దిగాడు. కొండల్లో చిక్కుకుపోయిన బాధితులను రక్షించేందుకు ప్రమాదకర కొండ ప్రాంత మార్గంలో జీప్‌లో వెళ్లారు. అలా రెండుసార్లు పదులు సంఖ్యలో బాధితులను కాపాడగలిగాడు. అంతా అయిపోయిందనుకున్న సమయానికి పక్కనే ఉన్న మరో కొండలో ఇంకెవరో చిక్కుకున్నారనే సమాచారం వచ్చింది.మళ్లీ తన జీప్‌లోనే కొండపైకి వెళ్లాడు. రిస్క్ చేసి వెళ్లిన ప్రజీష్ తిరిగి రాలేదని అతని స్నేహితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'ప్రజీష్ అంటే మా అందరికీ ఇష్టం. మా ఇళ్లలో ఏ కార్యక్రమమైనా ముందుండి తన వంతు సహకారం అందిస్తాడు. నా కుమార్తె పెళ్లికి అతను చేసిన సహాయం మరువలేనిది' అని ఓ స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే ప్రజీష్ జీపు తుక్కుగా మారి చూరల్ మలలో ఓచెట్టు పక్కన ఉన్నట్లు గుర్తించారు. కానీ జీపులో అతని జాడ కనిపించక పోవడంతో ప్రజీష్ కుటుంబసభ్యులు, స్నేహితులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సరిహద్దులపై బిఎస్‌ఎఫ్ నిఘానేత్రం

### కోల్‌కతాకు చేరుకున్న బిఎస్‌ఎఫ్ చీఫ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** బంగ్లాదేశ్‌లో వెల్లువెత్తిన హింస, అల్లర్ల కారణంగాను,మిలిటరీ రంగంలోకి దిగడం వంటిచర్యలతో సరిహద్దులు అప్రమత్తంచేసారు. సరిహద్దుభద్రతా దళం చీఫ్ దల్జీత్‌సింగ్ చౌదరి ఇతర కమాండర్లు కోల్‌కత్తాకు ఇప్పటికే చేరుకున్నారు. క్షేత్రస్థాయి కమాండర్లందరూకూడా అన్నివైపులా పర్యవేక్షణ చేయాలని, సరిహద్దుల్లోవిధులు వెంటనే మరింత పటిష్టం చేయాలని ఆదేశాలు జారీచేసారు. మొత్తం సిబ్బందిని బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి గస్తీకి నియమించారు. సరిహద్దులకు సైతం ఈ కోటా మంటలు ఎగబాకడంతో బిఎస్‌ఎఫ్ తమ దళాలను అప్రమత్తంచేసింది. గడచిన కొన్ని వారాలనుంచే సరిహద్దుల్లో భద్రతను మరింత పెంచారు. ఆందోళన రానురాను ఉధృతం అవుతుండటంతో ముందుగానే భారత్ బిఎస్‌ఎఫ్‌ను అప్రమత్తంచేసింది. భారత్‌వైపు ఉన్న తూర్పు కమాండింగ్ దళాలు ఐదురాష్ట్రాల వెంబడి గస్తీని ముమ్మరంచేసాయి.సోమవారమే ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి మిలిటరీ హెలికాప్టర్‌లో అదృశ్య ప్రాంతానికి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఆర్మీచీఫ్ వాకర్ ఉజ్‌జమాన్ పాలన పగ్గాలుచేపట్టారు.

## ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :** ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. అరెస్ట్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. మద్యం విధానం కుంభకోణంలో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురైంది. మద్యం విధానంలో అక్రమాలపై సిబిఐ అరెస్టును సమర్థించింది. తన అరెస్టును సవాలు చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేయగా.. జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. సరైన కారణం లేకుండా అరెస్ట్ జరిగిందనడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. బెయిల్ కోసం చేసుకున్న దరఖాస్తునూ కొట్టివేసింది. అయితే బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తొలుత కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ ఏడాది మార్చి 21న అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఊరటలభించినప్పటికీ .. మద్యం విధానంలో అక్రమాలపై కేసు నమోదు చేసిన సిబిఐ తీహార్ జైల్లో కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టు చేసింది. మనీలాండరింగ్ కేసులో జులై12న సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరైన ప్పటికీ సిబిఐ కేసు కారణంగా ఆయన జైల్లో ఉన్నారు.



## సుప్రీంకోర్టులో ఆప్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** సుప్రీంకోర్టు ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) సభ్యులను నామినేట్ చేసే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉందని స్పష్టం చేసింది. ఆ నామినేషన్ విషయంలో స్థానిక ప్రభుత్వం సలహా అవసరంలేదనితేల్చి చెప్పింది. ఎంసిడిలో 10 మంది సభ్యులను మంత్రి మండలి సలహా మేరకు నామినేట్ చేయాలంటే ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనిని విచారించిన న్యాయస్థానం ఆ అవసరం లేదని వెల్లడించింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ నుంచి ఈ అధికారం వచ్చిందని, కాబట్టి లెఫ్టినెంట్ గవర్నర్ స్థానిక ప్రభుత్వ సలహాను పాటించాల్సిన అవసరం లేదని కోర్టు పేర్కొంది. ఆయనకు చట్టం ప్రకారం ఆ అధికారం లభించిందని వ్యాఖ్యానించింది.

2022 డిసెంబరులో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. మొత్తం 250 వార్డుల్లో మెజార్టీ మార్క్ (126)ను దాటి.. 134 స్థానాలను కైవసం చేసుకుంది.

అయితే.. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నియమించిన 10 మంది నామినేటెడ్ కౌన్సిలర్ల చేత ప్రిసైడింగ్ ఆఫీసర్ ప్రమాణ స్వీకారం చేయించడం వివాదానికి కారణమయ్యింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆప్ ఆశ్రయించగా.. తాజాగా తీర్పు వెలువడింది.

# అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు ప్రాధాన్యం



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

## పదేళ్ల బిఆర్ఎస్ రాష్ట్రాభివృద్ధికి చేసింది శూన్యం

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

### తాండూరులో రూ.200 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**తాండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా తాండూరులో రూ. 200కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో తెలంగాణ రాష్ట్రానికి ఒరగబెట్టిందేమి లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలుపరిచే ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటి వరకు రెండు విడతల్లో రూ.31వేల కోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన ధరణి పోర్టల్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ నెలాఖరులోగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కా అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల పాలు చేసిందని విమర్శించారు. రూ. 3లోల కోట్లు అప్పులు చేసిందని ఎన్నికల ముందు అనుకుంటే.. అధికారంలోకి వచ్చి లెక్కలు చూస్తే రూ.7లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిందని మండిపడ్డారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేపట్టకపోయినా.. గత ఏడు నెలల్లోనే ఇంత అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్య పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహాకారంతో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి రంజిత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**అట్టహాసంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవం**

తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్ట హాసంగా జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సాయిపూర్ పట్లోళ్ల బాల్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డితోపాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొం గులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డితో పాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో మార్కెట్ కమిటీ అధికారులు చైర్మన్ బాల్‌రెడ్డితోపాటు పాలక వర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.

# నేడు మరో రూ.2 వేల కోట్ల రుణం

### రిజర్వ్‌బ్యాంక్ నేతృత్వంలో బాండ్ల వేలం

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర సర్కార్ మరో 2 వేల కోట్ల రూపాయల మేర అప్పు చేయనుంది. దీనికి సంబంధించి ఈ నెల 6వ తేదీన రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో జరిగే బహిరంగ వేలంలో ఈ అప్పుకు సంబంధించి సేకరించనుంది. ఇందుకు గాను ఒక్కొక్కటి 1,000 కోట్ల రూపాయల విలువైన మూడు ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను రిజర్వ్ బ్యాంక్ వద్ద వేలానికి పెట్టింది. ఈ మూడు బాండ్లను వేర్వేరుగా 16 సంవత్సరాలు, 18 సంవత్సరాలు, 22 సంవత్సరాల కాలానికి అప్పు సేకరించనుంది. ఈ సెక్యూరిటీ బాండ్లను రాష్ట్ర ఆర్థిక శాఖ రిజర్వ్ బ్యాంకునకు దాఖలు చేసింది. కాగా ఈ ఏడాది జూలై 24వ తేదీ నాటికి 35,118 కోట్ల రూపాయల మేర అప్పు తీసుకున్నట్లు ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 62,012 కోట్ల రూపాయల మేర రుణాలను సమీకరించాలని అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. బహిరంగ మార్కెట్లో 57,112 కోట్ల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం నుండి 3,900 కోట్ల రూపాయలు, ఇతర రుణాల రూపంలో 1,000 కోట్ల రూపాయల చొప్పున రుణం సమీకరించనున్నట్లు ఈ బడ్జెట్ ప్రతిపాదనల్లో వెల్లడించింది.



# జీవన్‌దాన్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ

### మంత్రి దామోదర రాజనర్సింహకు అభినందన

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జీవన్‌దాన్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ ఎంపికైంది. 14వ ఇండియన్ ఆర్గాన్ డొనేషన్ డే సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని డా.బిఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రమంత్రి అనుప్రియా పటేల్ చేతుల మీదుగా అందజేసిన అవార్డును రాష్ట్ర జీవన్‌దాన్ నోడల్ ఆఫీసర్ డా.స్వర్ణలత, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డా.క్రిస్టినాతో కలసి స్వీకరించారు. కాగా, ఆదివారం హైదరాబాద్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రాష్ట్ర జీవన్‌దాన్ నోడల్ ఆఫీసర్ డా.స్వర్ణలతను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ఐడిసి ఎండి హేమంత్ సహదేవ్, డీఎంఈ డా.వాణి, డీహెచ్ డా.రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

# క్యాబ్ డ్రైవర్ మృతి కేసు.. స్థానికులపై హత్య కేసు నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కేవలం రూ.200 కోసం ఓ క్యాబ్ డ్రైవర్‌పై 20 మంది దాడి చేసి అతని మరణానికి కారణమైన వ్యక్తులపై పోలీసులు హత్యానేరంపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిసింది. వివరాలు ఇలావున్నాయి. నల్లగొండ సూర్యాపేట్‌కు చెందిన వెంకటేష్ అనే క్యాబ్ డ్రైవర్‌పై 2022 జూలై నెలలో ఉప్పరపల్లి ప్రాంతంలో అతని కారులో ప్రయాణించిన ఉప్పర్‌పల్లి వాసి వివేక్ రెడ్డి మధ్య క్యాబ్ చార్జీల విషయంలో వివాదం తలెత్తింది. దాంతో వివేక్ రెడ్డి తన అను చరులను ఫోన్ చేసి రప్పించాడు. దాదాపు 20 మంది యువకులు క్రికెట్ బ్యాట్లు, వికెట్లు, హాకీ బ్యాట్లతో వచ్చి క్యాబ్ డ్రైవర్ వెంకటేశ్‌పై విచక్షణారహితంగా దాడిచేసి కొట్టారు. దీంతో వెంకటేశ్ రోడ్డుమీదే కుప్ప కూలాడు. స్థానికులిచ్చిన ఫిర్యాదుతో ఘటనా స్థలికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు వివేక్ రెడ్డి అనుచరులను, గాయాలతో నీరసంగా పడున్న బాధితుడు వెంకటేశ్‌ను స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి, వివేక్ రెడ్డి పలుకుబడి వల్ల అతడినీ, అతడి అనుచరులనూ మాత్రం వదిలేసి, తీవ్ర గాయాలు పాలైన క్యాబ్ డ్రైవర్ వెంకటేశ్‌ను ఆసుపత్రికి తరలించకుండా రాత్రంతా స్టేషన్‌లోనే ఉంచారు. బాధితుడి పరిస్థితి విషమించడంతో ఆలస్యంగా గమనిం చిన పోలీసులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వెంకటేశ్ కోమాలోకి వెళ్ళిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆరోజు నుంచీ అతడి చికిత్స కోసం కుటుంబీకులు ఉన్న పొలాలను, బంగారాన్నీ అమ్ముకుంటూ వచ్చినా బాధితుడి ప్రాణం దక్కలేదు. వెంకటేష్ ఈ నెల నాలుగవ తేదీన తెల్లవారు జామున మరణించాడు. దీంతో రెం డేళ్ల క్రితం నమోదు చేసిన ఈ కేసును మర్డర్ కేసుగా పోలీసు అధికారులు మార్చనున్నట్లు సమాచారం.

# పితృవాక్య పాలన పరమోత్కృష్టం.. అదే సనాతన ధర్మం

### విద్యాశంకరభారతి స్వామిజీ

### తల్లిదండ్రులను మరిచినవాడు మనిషేకాదు : విశ్రాంత ఐఎఎస్ అధికారి కె.వి.రమణాచారి



కె.వి.రాఘవాచార్యులు స్మారక పండిత పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న అభినవోద్దండ విద్యా శంకరభారతి స్వామిజీ, రమణాచారి, వెంకటరెడ్డి, మామిడి హరికృష్ణ, తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 5, ప్రభాతవార్త :** పితృవాక్య పరిపాలనంటే అది పాటించి తీరాల్సిన పరమోత్కృష్టమైన ధర్మమని, అదే మన భారతదేశ సనాతనధర్మమని జగద్గురువులు పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యా శంకరభారతి స్వామిజీ తన అనుగ్రహభాషలో సెలవిచ్చారు. తండ్రి వాక్యం సనాతనమని, సాధించమని చెప్పిన విజ్ఞానాన్ని సాధించి ఆ సనాతన ధర్మాన్ని ఆచరించి అధ్యయనం చేసి లోకానికి అందించిన పుత్రుడే పుత్రుడని, తండ్రి స్మారకాలు చేస్తున్న రమణాచారి అలాంటివారిలో ఒకరని, చివరిగా పెద్దలమాటలు సద్దిమూటలని స్వామిజీ స్పష్టం చేశారు. డా. కె.వి. రమణాచారి ప్రారంభోప న్యాసంలో తన తండ్రి కె.వి.రాఘవాచార్యులు పేరుమీద నిర్వహిస్తున్న కార్యక్రమ నేపథ్యాన్ని, పురస్కారాల ప్రాశస్త్యాన్ని సవివరపరిచారు. మన ఎదుగుదలకు కారణమైన నిస్వార్థ తల్లిదండ్రులను గౌరవించి దైవంగా భావించాల్సిన బాధ్యత అవసరం ముఖ్యంగా యువతకుందని, మన పుట్టుక, దశ, ఇబ్బందుల కుటుంబం నుండి వచ్చామో మరచిపోతే మనుషులమే కాదని, వారి ఆశయాలను సాకారం చేస్తేనే జన్మకు సార్థకత అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తిరుమల ఛారిటబుల్ ట్రస్ట్, సాధన సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సోమవారం రాత్రి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాశంకర భారతీస్వామి కరకమలాలమీదుగా డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, అయాచితం శ్రీధర్, సిహెచ్.లక్ష్మీనాథాచార్యులు, దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి సంస్కృతాంధ్ర పండిత శిరోమణి పాలెం ప్రాచ్యకళాశాల పూర్వ ప్రధానాచార్యుడు డా. పెరుంబుదూరు శ్రీరంగా చార్యులును ఘనంగా సత్కరించి శ్రీవేదాంత దేశిక సాహితీ వ్యాఖ్యాత శిరోమణి వాచస్పతి మహో పాధ్యాయులు కె.వి.రాఘవాచార్యులు స్మారక పండిత పురస్కారాన్ని; ప్రముఖ విద్యావేత్త భాష్యం శ్రావణకుమార్‌ను ఘనంగా సత్కరించి చైతన్యశీలి డా. కె.వి.రమణాచార్య స్ఫూర్తి పురస్కారాన్ని ప్రదానంచేసి ఎంతగానో ప్రశంసించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా సభకు సాధన నరసింహాచార్య స్వాగతం పలుకగా డా. కె.వి.రమణాచారి శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామివారిని ఘనంగా సన్మానించారు. చివరిగా పురస్కార స్వీకర్తలు తమ స్పందన తెలియజేశారు.

# ఇకపై పరిశుభ్రంగా పాఠశాలలు

### స్కూళ్ల పరిశుభ్రతకు నిధుల కేటాయింపు

### ఉపాధ్యాయుల సమావేశంలో ప్రకటించిన సిఎం రేవంత్.. వెంటనే ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు ఇకపై పరిశుభ్రంగా ఉండనున్నాయి. పాఠశాలల్లో సౌకర్యాల కల్పన కోసం నిధులను కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లోని టాయిలెట్లను శుభ్రం చేయడానికి, పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లకి నీటిని పోయడానికి అలాగే శానిటేషన్ కోసం నిధులను కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

పాఠశాల విద్య శాఖలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక సమావేశాన్ని ఈ నెల 2న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలకి ఇకపై పారిశుధ్య కార్మికులను కేటాయిస్తామని ప్రకటించారు. అందులో భాగంగా పాఠశాలల్లో సౌకర్యాల కల్పన కోసం స్కూల్ ఫెసిలిటీ మెయింటెన్స్ గ్రాంట్‌ను ఇవ్వనున్నట్టు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జీవో ఎంఎస్ నంబర్ 21ని విడుదల చేశారు. ఈ జీవో ప్రకారం పాఠశాలలో ఉన్న విద్యార్థులకనుగుణంగా నిధులను కేటాయించనున్నారు. ఈ నిధులను పాఠశాలల్లోని అమ్మ ఆదర్శ పాఠశల కమిటీలకి కేటాయిస్తారు. ఈ నిధులను డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ట్రస్ట్(డీఎంఎఫ్‌టీ) నుంచి రిలీజ్ చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. ఏడాదిలో 10 నెలలపాటు నిధులను కేటాయిస్తారు.

మూడు నెలల ముందుగానే నిధులను విడుదల చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. 30 మంది విద్యార్థులున్న పాఠశాలకి నెలకి రూ. 3000, 31 నుంచి 100 వరకు ఉంటే.. రూ. 6000.. 101 నుంచి 250 మంది విద్యార్థులుంటే నెలకి రూ. 8000.. 251 నుంచి 500 మంది ఉంటే.. రూ. 12,000, 501 నుంచి 750 మంది విద్యార్థులుంటే రూ. 15000.. 750 మంది కంటే ఎక్కువ విద్యార్థులుంటే నెలకి రూ. 20వేలు మంజూరు చేయనున్నారు. ఇవి పాఠశాలలకి ఇచ్చే కంపోజిట్ గ్రాంట్‌వి కాకుండా అదనంగా సమగ్రశిక్ష నుంచి విడుదల చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 30,154 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలకి ఈ నిధులను విడుదల చేయనున్నారు.



భారత రాజ్యాంగం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ జి.రాధారాణి, చిత్రంలో దేవేందర్‌గౌడ్, జస్టిస్ బి.చంద్రకుమార్ తదితరులు

# ప్రజలకు కానుకగా సరళ భాషలో రాజ్యాంగం

### దేవేందర్‌గౌడ్ గ్రంథాన్ని ఆవిష్కరించిన హైకోర్టు జస్టిస్ రాధారాణి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల సాధికారత సంస్థ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు టి.దేవేందర్‌గౌడ్ సంక్షిప్తంగా, సరళమైన భాషలో రచించిన 'భారత రాజ్యాంగం' ప్రజలకు కానుకగా అందించారని హైకోర్టు జస్టిస్ జి.రాధారాణి చెప్పారు. హనుమాన్ టేక్డిలోని బిసిసిఇ కార్యాయంలో 'భారత రాజ్యాంగం' గ్రంథాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. తాజా ఎన్నికల్లో దేశప్రజలు ఎంతో పరిణితి చూపించారని, అందులో భాగంగా గట్టి ప్రతిపక్షాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. పాలకులు తప్పులు చేస్తే సరిదిద్దే బాధ్యత ప్రజలే తీసుకోవాలని ఆమె సూచించారు. బిసిసిఇ ఇన్‌చార్జి, కవి, రచయిత ఇంద్రవెల్లి రమేష్ ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరించారు. దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ 4 దశాబ్దాలపాటు చట్ట సభలలో తనకున్న సుదీర్ఘ అనుభవాన్ని జోడించి ఈ గ్రంథాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజలే పాలకులుగా మారి విఫలమైన వ్యవస్థలను సరైన బాటలో నడిపించాలని సూచించారు. తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్, ఢిల్లీ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ఐ. తిరుమలి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీజడ్జి జస్టిస్ బి.చంద్రకుమార్, రిటైర్డ్ డిప్యూటి కలెక్టర్ నాగమ్మ పూలే, బహుజన ఫ్రంట్ నేత నల్లా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఆలోచింపజేసే రీతిలో రాజ్యాంగంపై చర్చనీయాంశాలు తెలియజేశారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, దిగంబర కవి నగ్న ముని, సిఎల్ఎన్ గాంధీ, ఎండి రఫీ, బిఎస్ రాములు, డాక్టర్ నాగన్న, దేవరపల్లి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు

### విధులు బహిష్కరించి పోలీసుస్టేషన్ ఎదుట నిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది ఆందోళన

**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 5, ప్రభాతవార్త:** రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా తమను ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆరోపిస్తూ నిమ్స్‌లో సెక్యూరిటీ సిబ్బంది సోమవారం విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు.

అనంతరం పంజగుట్ట ఏసీపీ కార్యాలయంలోను, పంజగుట్ట పోలీసు స్టేషన్‌లోను ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం నిమ్స్‌లో సెక్యూరిటీ కోసం క్యాపిటల్ ఏజన్సీ నుండి గత కొన్ని సంవత్సరాలుగా దాదపు వందమంది సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే గత రెండు నెలల నుండి ఏజన్సీ నిర్వాహ కులు వీరికి జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎంత మొత్తుకున్నా వీరి బాధలు వినే నాథుడే కరువయ్యాడు. దీంతో పలుమార్లు నిమ్స్ యాజమాన్యానికి కూడా వీరు ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో సోమ వారం నిమ్స్‌లో విధులు బహిష్కరించి పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేసి తమ ఆకలి బాధలు తీర్చాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోమ వారం సాయంత్రం నిమ్స్ యాజమాన్యం సెక్యూరిటీ ఏజన్సీ వారిని పిలిపించి చర్చలు జరిపినట్లు సమాచారం.



పంజగుట్ట పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న నిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది

### మహిళపై చిత్రహింసలు ఆరోపణల నేపథ్యంలో

# డిటెక్టివ్ సిఐ సహా ఐదుగురు కానిస్టేబుళ్ల సస్పెన్షన్



సిఐ రాంరెడ్డి (ఫైల్)

**షాద్‌నగర్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** చోరీ కేసు విషయంలో మహిళను చిత్ర హింసలకు గురిచేశారనే ఆరోపణలతో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిటెక్టివ్ సీఐ రాంరెడ్డి, మరో 5గురు కానిస్టేబుళ్లు సోమ వారం సస్పెండ్‌కు గురయ్యారు. చోరీ కేసులో సునిత అనే బాధజతురాలిని విచారణ నిమిత్తం గత నెల 30న పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి సీఐ రాంరెడ్డి కానిస్టేబుళ్లు మొహన్‌లాల్, అఖిల, జాకీర్, కరుణాకర్, రఫీలు థార్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలకు గురి చేశారని బాధిత మహిళ సునిత స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతు ప్రజా సంఘాలు, పార్టీల నేతల ముందు ఆరోపన చేశారు. ఈ ఘటనపై సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి విచారణ చేపట్టాలని ఏసీపీ రంగస్వామికి ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగానే సోమవారం సీఐ రాంరెడ్డిని, కానిస్టేబుళ్లు 5గురిని సస్పెండ్ చేస్తున్నట్లు సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు విడుదల చేశారు.

# డ్రగ్స్ స్మగ్లర్ల కట్టడిలో టి.నాబ్ పోలీసులకు సవాళ్లు

### పొరుగు రాష్ట్రాల పోలీసులతో అనేక సమస్యలు..

### పలు రాష్ట్రాల్లోనైతే డ్రగ్స్ డాన్‌లతో మిలాఖత్

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహిత సమా జంగా మార్చేందుకు తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) చేస్తున్న కృషికి రాష్ట్రంలోని అన్ని సర్కారీ విభాగాల నుంచి సహకారం అందు తున్నా పొరుగు రాష్ట్రాల పోలీసులతో చిక్కులు తప్పడం లేదు. పలు రాష్ట్రాల పోలీసులు డ్రగ్స్ స్మగ్లర్లతో నేరుగా సంబంధాలు కలిగివుండడంతో అక్కడ దాక్కున్న నేరగాళ్లను పట్టుకోవడం టి,నాబ్ పోలీసులకు సవాల్‌గా మారు తోంది. రాష్ట్రంలో ప్రతీనెల సగటున ఐదు కోట్ల రూపాయల విలువ చేసే మాదక ద్రవ్యాలను టి.నాబ్ పోలీసులతోపాటు ఈ విభాగం అందించే సమా చారంతో ఆయా ప్రాంతాల పోలీసులు పట్టుకుం టున్నారు. అయితే రాష్ట్రానికి వస్తున్న డ్రగ్స్ విలువ అంతకు రెట్టింపుగా వుంటుందని, రాష్ట్రం గుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లే సరుకు విలువ ఇంతకన్నా భారీగా వుంటు ందని అంచనా. అయితే ఇందులో రాష్ట్రంలో వస్తున్న నేరగాళ్లు పట్టుబడుతుండగా వీరితో సంబంధాలు కలిగి ఇతర రాష్ట్రాలలో తలదాచుకుంటున్న నేరగాళ్లు పట్టు బడడం లేదు. వీరికోసం ఆయా రాష్ట్రాలలో టి.నాబ్ పోలీసులు వరుసగా దాడులు నిర్వహిస్తున్నా వీరు వెళ్లేసరికి అక్కడి పోలీసుల సహాకారంతో అక్కడ తలదాచుకుంటున్న నేరగాళ్లు సులభంగా తప్పించుకుంటున్నారు. ఈ విషయమై టి.నాబ్ ఉన్నతాధికారులు డిజిపితో భేటీ అయి దీనిపై ఆయా రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టే విషయంలో సహకారం కోరేందుకు సిద్ధమవుతున్నారు.

రాష్ట్రంలో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న సర్కారు సంకల్పం అంత సులభంగా నెరవేరేలా కనిపించడం లేదు. రాష్ట్రంలో వస్తున్న డ్రగ్స్ ఇతర రాష్ట్రాల నుంచే రవాణా అవుతుండడం తెలిసిందే. ఒకప్పుడు రాష్ట్రంలో గంజా యి పంటను పలువురు సాగుచేసేవారు. అయితే ఈ విషయంలో సర్కారు కఠినంగా వుండడంతో 90 శా తం వరకు ఇది నిర్మూలన అయ్యింది. కేవలం భద్రాద్రి జిల్లా ఏజెన్సీలో కొన్నిచోట్ల గంజాయి పంట సాగవుతున్నట్లు పోలీసుల గణాంకాలు చెబుతున్నాయి. గతంలో ఉమ్మడి మెదక్, వరంగల్ జిల్లాలలో గంజాయి పంట సాగయ్యేది. గంజాయి విషయం అలావుంచితే హెరాయిన్, కొకైన్ సహా పలు రకాల డ్రగ్స్ ఇతర దేశాల నుంచి ముంబాయి, ఢిల్లీ విమానాశ్రయాలకు అక్కడి నుంచి తెలంగాణకు రైలు, రోడ్డు మార్గాలలో వస్తుండడం విదితమే. ఇదే సమయంలో గుజరాత్, ముంబాయి ఓడ రేవు ల్లో కూడా భారీగా డ్రగ్స్ స్మగ్లింగ్ అవుతుండగా ఇందులో కొంత భాగం తెలంగాణకు రైలు, రోడ్డు మార్గాలలో వస్తోంది. వీటిని నియంత్రించే విషయంలో పొరుగు రాష్ట్రాల పోలీసుల సహకారం చాలా అవసరం. టి.నాబ్ అధికారుల అంచనా ప్రకారం సగటున ప్రతిరోజు తెలంగాణలో సుమారు 40 లక్షల రూపాయలకు పైగా డ్రగ్స్ రవాణా అవుతుండగా ఇందులో కేవలం 16 లక్షల రూపాయల సరుకు మాత్రమే పట్టుబడుతోంది. పట్టుబడుతున్న డ్రగ్స్‌లో ఎక్కువగా గంజాయి వుంటోంది. గంజా యి ఒడిషా, ఎపి నుంచి తెలంగాణకు రవాణా అవుతోంది. ఇదే సమయంలో సింథటిక్ డ్రగ్స్ తెలంగాణలోనే తయారవుతున్నా ఇతర ప్రాంతాలు, విదేశాల్లో తయారవుతున్న ఈ రకం మాదకద్రవ్యాలు సైతం తెలంగాణకు ఎక్కువగా వస్తున్నట్లు టి.నాబ్ గుర్తించింది. తెలంగాణలో మాదకద్రవ్యాలను సమూ లంగా నిర్మూలించాలంటే మొదట ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న సరుకును ఆపాలని టి.నాబ్ అధికారులు కోరుతున్నారు. ఈ విషయంలో రాష్ట్ర సరిహద్దులతో పాటు అన్ని మార్గాలలో గల చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘాను ఏర్పాటు చేయడంతోపాటు మాదకద్రవ్యాలను వాసనతో గుర్తించి పట్టు కోవడంలో పోలీసు జాగిలాల సేవలను వాడుకోవాలని టి.నాబ్ భావిస్తోంది. అయితే రాష్ట్రంలో వీటిని ప్రవేశించకుండా చేసేందుకు ఇతర రాష్ట్రాలలో గల మార్గాలలో ఆ రాష్ట్ర పోలీసుల చేత విస్తృతంగా తనిఖీలు జరిపేలా చేయాలని టి.నాబ్ కోరుతోంది. దీంతో పాటు రాష్ట్రంలో పట్టు బడుతున్న డ్రగ్స్‌తో లింకులుండి ఇతర రాష్ట్రాలలో తలదాచుకున్న మాదకద్రవ్యాల స్మగ్లర్లరు పట్టుకునే విషయంలో ఆయా రాష్ట్రాల పోలీసులు తమకు పూర్తిగా సహకరిం చాలని కూడా టి.నాబ్ కోరుతోంది. ఇలా చేయడం వల్ల పొరుగు రాష్ట్రాలలో తలదాచుకున్న డ్రగ్స్ స్మగ్లర్లకు భ యం పట్టుకుని ఈ దందాను వదిలి పెట్టడమో... లేదా పారిపోవడమో చేస్తారని, ఇందులో ఏది జరిగినా తెలంగాణకు మేలు జరుగుతుందని టి.నాబ్ అధికారులు భా విస్తున్నారు. ఇక టి.నాబ్ 2023 మే నెలలో ప్రారంభం కాగా ఇప్పటి వరకు 70 కోట్ల రూపాయల మాదకద్రవ్యాలను పట్టుబడింది. ఈ సందర్భంగా 790 కేసులను నమోదు చేశారు. ఈ కేసులకు సంబం ధించి 1556 మందిని అరెస్టు చేశారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది రెట్టింపు కావడం గమ నార్హం. టి.నాబ్ ఏర్పా టయ్యాక కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుబడుతున్నా వందల సంఖ్యలో నేరగాళ్లు అరెస్టవుతున్నా తెలంగాణలో మాదకద్రవ్యాల రవాణా ఆగడం లేదు. కొత్తవారు అనేక మంది స్మగ్లర్లుగా మారుతుండగా పబ్‌లు, రేవ్ పార్టీలలోనూ వీటి వాడకం పెరిగింది. ఇలా జరగడానికి ఇతర రాష్ట్రాలలో తలదాచుకున్న స్మగ్లర్లు అక్కడి పోలీసులతో సన్నిహిత సంబంధాలు కలిగి వుండడం ప్రధాన కారణమని టి.నాబ్ భావి స్తోంది. గోవాకు చెందిన బడా డ్రగ్స్ డాన్ ఎడ్విన్ న్యూన్స్ గోవాలో కొన్నేళ్లుగా తనకంటూ ఒక సామ్రా జ్యాన్నే ఏర్పాటు చేసుకున్నా అక్కడి పోలీసులు అతన్ని ఏమీ చేయలేక పోయారు. ఇతని సహచరు లు పలువురు తెలంగాణలో పట్టుబడిన తరువాత ఎడ్విన్‌ను అరెస్టు చేసేందుకు తెలంగాణ పోలీసులు గోవాకు వెళ్లినపుడు అక్కడి పోలీసుల నుంచి సహకారం కొరవడింది. చివరకు ప్రత్యేక ఆపరేషన్ ద్వారా అతన్ని పట్టుకున్నారు. ఇటు వంటివి అనేక ఉదంతాలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇతర రాష్ట్రాలలో తలదాచుకున్న నేరగాళ్లను పట్టుకోవడం టి.నాబ్‌కు సవాల్‌గా మారుతోంది.

# దేవుని మాన్యాలకే శఠగోపం

## కబ్జాదారుల చెరలో దేవాలయ భూములు

### భూముల గుర్తింపు, తిరిగి స్వాధీనానికి ముమ్మర యత్నాలు

### కోర్టుల పరిధిలో వివాదాస్పద భూములు, దేవాదాయ శాఖ న్యాయ పోరాటం

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** కష్టాల చెరనుంచి మనుషులను కాపాడే దేవుని మాన్యాలకే రక్షణ లేకుండా పోతోంది. కబ్జాదారులు పాపభీతి లేకుండా దేవుని మాన్యాలకే శఠగోపం పెడుతూ ఆ సొమ్ముతో విలాసాలు అనుభవిస్తున్నారు. వేల ఎకరాల దేవాలయ భూములు ఆక్రమణదారుల చెరలో విలవిల్లాడుతున్నాయి. ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి...అధికారుల అలసత్వ ధోరణి వెరసి దశాబ్దాలుగా తెలంగాణలో దేవాలయ భూములు దేవునికి దక్కకుండా పోతున్నాయి. కౌలుదారుల పేరుతో కొందరు, అసలు భూ యజమానులం తామేనంటూ మరి కొందరు దేవుని మాన్యాలను అనుభవిస్తున్నారు. దీంతో దేవాదాయ శాఖ ఏటా రూ.కోట్లలో ఆదాయం కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారుల గణాంకాల ప్రకారం తెలంగాణ దేవాదాయ శాఖ పరిధిలో 91,827 ఎకరాల భూమి ఉంది. ఇందులో 6,000 వేల ఎకరాల భూమి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాలలో ఉంది. మిగిలిన 85,000 వేల ఎకరాల భూమిలో 28,465 ఎకరాలు లీజు, కౌలు పేరుతో కొన్ని దశాబ్దాలుగా ప్రైవేటు వ్యక్తులు సాగు చేసుకుంటూ ఫలితాన్ని అనుభవిస్తున్నారు. వీరు కూడా దేవాదాయ శాఖకు ప్రతీ ఏటా నామమాత్రపు రుసుము చెల్లిస్తుండటం గమనార్హం. కాగా, దాదాపు 25,000 ఎకరాల దేవాలయ భూములు ప్రైవేటు వ్యక్తుల ఆక్రమణలకు గురైనట్లు దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారు. కాగా 19,000 ఎకరాలను దేవాదాయ శాఖ అధికారులు సాగుకు పనికి రాని పోడు భూమిగా దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారు. అయితే, దశాబ్దాలుగా దేవాలయ భూములు ఆక్రమణదారుల చెరలో ఉన్నప్పటికీ వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవడంపై ప్రభుత్వాలు దృష్టి సారించలేదు. తాజాగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పలుమార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించి ఆక్రమణలకు గురైన దేవాదాయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిర్దిష్ట గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలనీ, అలాగే, దేవాలయ భూములన్నింటికీ జియో ట్యాగింగ్ చేసి భవిష్యత్తులో ప్రైవేట్ వ్యక్తుల చేతిలో కబ్జాలకు గురికాకుండా చూడాలని స్పష్టం చేశారు. దీంతో దేవాదాయ శాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల పరిధిలో ఉన్న భూములు ఉన్నాయి? ఎన్ని ఆక్రమణలకు గురయ్యాయి? ఎన్ని వివాదాల్లో ఉన్నాయి ? అనే వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర శివార్లలో విలువైన భూములు వందల ఎకరాలలో ఆక్రమణలకు గురైనట్లు గుర్తించారు. అయితే, వీటిలో అధికశాతం కోర్టుల పరిధిలో ఉండటంతో న్యాయస్థానాలను ఆశ్రయించడం ద్వారా తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు రాష్ట్రవ్యాప్తంగా ఆక్రమణకు గురైనట్లుగా గుర్తించిన 25000 ఎకరాలలో ఆరు దఫాలుగా అవసరమైన చట్టబద్ధమైన చర్యల ద్వారా 9000 ఎకరాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. మిగతా 16000 ఎకరాలలో కొన్ని ఏళ్ల తరబడి దేవాదాయ శాఖ, ప్రైవేట్ వ్యక్తుల మధ్య యాజ మాన్య హక్కుల కోసం వివాదాల్లో చిక్కుకుని కోర్టుల పరిధిలో ఉన్నట్లు గుర్తించారు. వీటిని కూడా సాధ్యమైనంత త్వరగా స్వాధీనం చేసు కునేందుకు గాను అనుభవజ్ఞులైన న్యాయవాదులను నియమించి కోర్టులలో పోరాటం చేస్తున్నారు. అలాగే దేవాలయాల భూములను ధరణిలో నమోదు చేయడంలో భాగంగా రెవెన్యూ శాఖతో సంప్రదించి ఆ శాఖ అధికారులను సమన్వయం చేసుకుని రికార్డులలో ఉన్న దేవాలయ భూములను గుర్తిస్తున్నారు.

ఇందు కోసం దేవాదాయ శాఖ భూముల వివరాలను సమర్పించాలని సిసిఎల్‌ఏ ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయగా అక్కడి నుంచి ఆర్డీవోలకు, ఆర్డీవోలు మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. అలాగే, ధరణిలో దేవాలయ భూములను నమోదు చేసే ప్రక్రియ సైతం వేగంగా సాగుతోంది. కాగా, భవిష్యత్తులో దేవాలయ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడే కార్యక్రమంలో భాగంగా జియో ట్యాగింగ్ చేసే కార్యక్రమం కూడా వేగంగా సాగుతోందని దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు. సాధ్య మైనంత త్వరగా దేవాలయ భూముల జియో ట్యాగింగ్ ప్రక్రియను పూర్తి చేసి దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్‌కు నివేదికను అందజేయ నున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకొన్న బిఆర్ఎస్

## కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి మృత్యుంజయం

**హైదరాబాద్,ఆగస్టు5,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంను విమర్శించడమే బిఆర్ఎస్ నాయకులు పనిగా పెట్టుకొన్నారని కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి మృత్యుంజయం అన్నారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాయదుర్గ్ దగ్గర పోలీసులు అరెస్ట్ చేస్తున్నారని కెసిఆర్ హరీష్‌రావు విమర్శించడం వారి స్థాయికి తగదని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయలేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఏవిషయంపైనా బిఆర్ఎస్ నేతలు సరిగా మాట్లాడినారా అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకుడు ప్రతిపక్షనేత అయినా ఎందుకు సమావేశాలకు రాలేదని నిలదీశారు. బిఆర్ఎస్ గతంలో అధికార దుర్వినియోగం చేసిందని ఆయన తెలిపారు. అందుకే ప్రజలు మీ పార్టీ నుంచి ఒక్కరిని పార్లమెంట్‌కు పంపలేదని ఆయన అన్నారు. లక్షలు ఖర్చుపెట్టికట్టిన మేడిగడ్డ కుంగిపోయి ఎందుకు పనికిరాకుండా పోయిందని ఆవేదన మృత్యుంజయం చెందారు. కెసిఆర్ కుటుంబం అవినీతి కారణంగా లక్షలకోట్ల అప్పు భారం తెలంగాణ ప్రజలపై పడిందని ఆయన ఆరోపించారు.

# బేరింగ్‌ల కోసం కోమటిరెడ్డి అమెరికా పర్యటన

## 12న రాబిన్ టన్నెల్ బోరింగ్ తయారీ కంపెనీతో వెంకటరెడ్డి సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 5,ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ బోరింగ్ మిషన్ బేరింగ్‌ల కోసం ఆర్అండ్‌బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం అమెరికాకు వెళ్ళారు.. ఎస్ఎల్‌బిసి తవ్వకాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. కేవలం 500కోట్లు మాత్రమే కేటాయించి ఉద్దేశ్యపూర్వకంగా పనులు సజావుగా సాగకుండా చేశారనే అనుమానం నల్లగొండ ప్రజల్లో బలంగా ఉంది. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బోరింగ్ టన్నెల్ మిషన్ బేరింగ్‌లను రిపేర్ చేయించి వేగంగా టన్నెల్ తవ్వకాన్ని ముగించాలని తపన పడుతున్నది. అందులో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధునాతన బేరింగ్ మెషనరీ సమకూర్చడానికి అమెరికాకు వెళ్లారు. ఈనెల 12న ఓహియోలని రాబిన్ టన్నెల్ బోరింగ్ మెషినరీ తయారీ కంపెనీ సిఇవో లాక్‌హోమ్ తో సమావేశం కాబోతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ నుంచి సొరంగం ద్వారా నల్లగొండ జిల్లాకు సాగుతాగునీరు అందించేందుకు 2007లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రారంభించినారు. నల్లగొండ, దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలలోని 500 గ్రామాలకు సాగు తాగు నీరు అందించేందుకు రూ,1925 కోట్ల అంచనాతో ప్రాజెక్టును ప్రారంభించారు. డిసెంబర్ 2010లోగా పూర్తిచేయాలని లక్ష్యం నిర్దేశించుకొన్నారు. కానీ మొదట దాని గడువు 2014పెంచారు. మళ్ళీదాని గడువును మూడోసారి 2017, నాల్గోసారి 2020 వరకు పొడగిస్తూ వెళ్ళారు. 16 సంవత్సరాలలో ఎస్ఎల్‌బిసి సొరంగం తవ్వకం కోసం 2500కోట్ల రూపాయలు ఖర్చుచేశారు. ఇప్పుడు ప్రాజెక్టు అంచనా వ్యయం 4776 కోట్లకు చేరుకొంది. మొత్తం 42 కి.మి పనులలో 33.5 కి.మి పనులు పూర్తయ్యాయి టన్నెల్‌లోని బోరింగ్ మిషన్ బేరింగులు జర్మని నుంచి కొనుగోలు చేయాల్సి ఉండగా నిర్లక్షం వహించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ సాంకేతిక లోపలు తలెత్తడంతో గత ప్రభుత్వం వదిలేసింది. విద్యుత్‌చార్జీలు కూలీ బకాయిలు చెల్లించలేదు. ఇతర సమస్యల కార ణంగా ఏప్రిల్ నుంచి పనులు నిలిచిపోయాయి. నక్కలగండి ప్రాజెక్టుకు నింపడానికి ఇది చాలా కీలకమైన ప్రాజెక్టు కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో దీనిని పూర్తి చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ప్రవాస భారతీయులతో మీట్ అండ్ గ్రీట్‌లో వెంకటరెడ్డి పాల్గొంటారు.

# రోడ్లు, డ్రైన్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

## పారిశుధ్యంపై అందరూ సమష్టిగా పని చేయాలి: కౌన్సిల్ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

**కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఖమ్మం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం సోమవారం మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన 11 అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని ఎజెండా అంశాలను ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో రోడ్లను, డ్రైన్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతుంటే అధికారులకు కనిపించడం లేదాని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దిష్ట సమయాన్ని విధించి ఆక్రమణల తొలగింపులను పూర్తి చేయాలన్నారు. ప్రజలు నగరంలో పారిశుద్యం బాగా లేదనే అభిప్రాయంతో ఉన్నారని 4నెలల నుంచి ఇక్కడ పారిశుద్యం మెరుగపర్చాలని తాను చెబుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఖాళీ స్థలాల్లో మురుగును తొలగించి స్థల యజమానులకు జరిమానా విధించడంలో ఇబ్బంది ఏమి వచ్చిందని అధికారులను ప్రశ్నించారు. 10 నుంచి 15 రోజుల్లో నగరంలోని ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న నగర జనాభా దృష్టిలో ఉంచుకొని అవసరాలకనుగుణంగా పారిశుద్య నిర్వహణకు నూతన ట్రాక్టర్ కొనుగోలుకు టెండర్లు ఆమోదించటం జరిగింది. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎల్ఆర్ఎస్ పొరపాట్లు జరగకూడదని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. పెవిలియన్ గ్రౌండ్ ఒక రోజు అద్దె ప్రతిపాదనను ఆదాయం పెరిగేలా చూసుకోవాలని మంత్రి సూచించారు. డంప్ యార్డ్‌కు కోటి 50లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం పనులకు ప్రతిపాదనను చర్చించారు. టియుఎఫ్ఐడిసి నిదుల నుండి మంజూరైన 100 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ డివిజన్లలో చేపట్టే అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. సమస్యలను అధికారులకు కార్పొరేటర్లు చెబుతుంటే ఎందుకు స్పందించడం లేదని వ్యవస్థలో సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డంపింగ్ యార్డ్ సమస్యను త్వరలోనే పరిష్కారం చూపుతామని మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో ఉప మేయర్ ఫాతిమా జోహర, కమిషనర్ అభిషేక్ అగస్త్య, సహాయ కమీషనర్ సంపత్ కుమార్, సభ్యులు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ పబ్లిక్ హెల్త్, ఎలక్ట్రిసిటీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.




సోమవారం ఖమ్మం నగరపాలకసంస్థ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల, మేయర్ నీరజ

# ఎల్ఐసి కొత్త ఇన్‌స్యూరెన్స్ ప్లాన్‌ల ఆవిష్కరణ

## లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సిఇఒ ఎండి సిద్ధార్థ మహంతి

**హైదరాబాద్, ఆగస్టు 5,ప్రభాతవార్త:** ఎల్ఐసి కొత్తగా ప్లాన్స్‌ను వినియోగదారులకు విడుదల చేసిందని భారత జీవిత బీమా సంస్థ సిఇవో సిద్దార్థ మహంతి తెలిపారు. సోమవారం ఎల్ఐసి కార్యాలయంలో ఎల్ఐసి యువ టర్మ్ ప్లాన్ 876, యువక్రెడిట్ లైఫ్ ప్లాన్ 877, డిజిక్రెడిట్ లైఫ్ ప్లాన్ 878లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. పాలసీ వ్యవధిలో దురదృష్టకరంగా మరణం సంభవిస్తే ఆర్థికరక్షణ కుటుంబానికి ఇస్తుందని తెలిపారు. ఎల్ఐసి టర్మ్ ఇన్సూరెన్స్ మరియు సేఫ్టీ నెట్‌ని అందించడానికి కొత్తప్లాన్ లాంచ్‌చేశారు. రుణాల చెల్లింపుకు ఆన్‌లైన్‌లో రెండు అందుబాటులో ఉంటుంది. జీవితం ప్రారంభదశలో ఉన్నవారు తీసుకోవానలి యువకులకోసం అందించడానికి వాటిని ఆఫ్‌లైన్ ఆన్‌లైన్‌కొనుగోలు చేయడానికి విస్తృత ఎంపిక చేయడంతోపాటు మీ క్రెడిట్ బాధ్యాతలనుకూడా తీసుకొంటామని ఆయన తెలిపారు. మా ఏజెంట్ల ద్వారా ఎల్ఐసి డిజి ఆఫ్‌లై మోడల్‌లో యువక్రెడిట్ లైఫ్ అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ప్రజలు రుణసౌకర్యం పొందాలని కోరుకుంటున్నారని వివిధ అవసరాలకు అందుబాటులో ఎల్ఐసి రుణం కవర్‌చేయడానికి వీలుగా టర్మ్‌బీమా పథకాన్ని ప్రారంభించిందనితెలిపారు. క్రెడిట్‌కు రుణానికి వ్యతిరేకంగా భద్రతా వలయాన్ని అందించడానికి గృహవిద్య వాహనం బీమా చేయబడిన కుటుంబానికితిరిగి చెల్లిపంఉలు నాన్‌పార్‌నాల్‌లిండ్ లైఫ్ ఇండివిజ్యూవలన ప్యూర్ రిస్న బీమాచేబడిన కుటుంబాకినిరక్షణగా అందించే ప్లాన్ అని తెలిపారు. ఈ పాలసీలలో ప్రవేశ వయస్సు 18సంవత్సరాలు, గరిష్టవ యస్సు 45 వుంటుందని తెలిపారు. మెచ్యురిటీ వయస్సు కనిష్టంగా 33 సంవత్సరాలు గరిష్టంగా75 కనీసం 50లక్షలరూపాయలు గరిష్ట హామి ఇస్తారు. ప్రాథమిక మొత్తంపై ఐదు కోట్లు ఉంటుందని మహిళలకు తక్కువ ప్రీయం ఉంటుంది. ఆకర్షణీమైన హైసమన అష్యూర్డు రిబేట్ ప్రయోజనం ఉంది.

# వి-హబ్‌లో భారీ పెట్టుబడులు

## రూ.42 కోట్ల పెట్టుబడులకు వాల్స్ కర్రా హోల్డింగ్స్ ఒప్పందం

## రాబోయే ఐదేండ్లలో స్టార్టప్‌లలో మరో రూ.839 కోట్ల పెట్టుబడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు5:** అమెరికాకు చెందిన వాల్ష్ కర్రా హోల్డింగ్స్ తెలంగాణలో పెట్టుబడులకు సిద్ధపడింది. రాబోయే ఐదేండ్లలో వీహబ్‌లో రూ.42 కోట్ల(5మిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రాబోయే ఐదేళ్లలో వీహబ్‌తో పాటు తెలంగాణలో నెలకొల్పే స్టార్టప్‌లలో దాదాపు రూ.839 కోట్ల(వంద మిలియన్ డాలర్ల) పెట్టుబడి పెట్టేందుకు సిద్దంగా ఉన్నట్లు ప్రకటించింది. వాల్ష్ కర్రా కంపెనీకి చెందిన ఫణి కర్రా, గ్రేగ్ వాల్ష్, వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ప్రభుత్వం మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు వీహబ్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం కుదురింది. ఈ సందర్భంగా వాల్ష్ కర్రా ప్రతినిధిలను అభినందించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలే తెలంగాణ సామర్థ్యాన్ని చాటి చెపుతున్నారని, పారిశ్రామిక రంగంలో మహిళల అభివృద్ధి సమాజంలోని అసమానతలను తొలిగిస్తుందని ముఖ్య మంత్రి అన్నారు. మహిళలకు సాధికారత లేకుంటే ఏ సమాజమైనా తన సామర్థ్యాన్ని సాధించలేదని అభిప్రాయపడ్డారు. వాల్ష్ కర్రా హోల్డింగ్స్ కంపెనీ అమెరికా, సింగపూర్ నుంచి పనిచేస్తుంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సహకారంతో పెట్టుబడిదారులు గ్రేగ్‌వాల్ష్, ఫణి కర్రా దీన్ని నిర్వ హిస్తున్నారు. రాబోయే శతాబ్దానికి సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించేందుకు అవసరమైన పెట్టుబడి అవకాశాలను వృద్ధి చేయాలనేది కంపెనీ సం కల్పం. కొత్త ఆవిష్కరణలు, స్థిరతత్వంతో పాటు లాభదాయకమైన సంస్థలకు ఈ కంపెనీ మద్దతు ఇస్తుంది. వీటిలో పెట్టుబడులు పెట్టి కార్యకలాపాల విస్తరణతో పాటు స్థిరమైన భవి ష్యత్తు నిర్మించేందుకు సహకరిస్తుంది. వీ-హబ్‌తో ఒప్పందం సందర్భంగా గ్రెగ్ వాల్ష్ మాట్లాడుతూ ఈ ఒప్పందంతో మరో అడుగు ముందుకు పడిం దని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కెరీర్ ప్రారంభించి అంతర్జాతీయ స్థాయికి చేరగలిగానని, మన దేశం, రాష్ట్రంపట్ల కృతజ్ఞతను చాటుకునే అవకాశం దొరికిందని ఫణి అన్నారు. తమ పెట్టుబడులు, తమ సంస్థ భాగస్వామ్యం తప్పకుండా సానుకూల ప్రభావం చూపుతుందనే ఆశాభావంవ్యక్తం చేశారు. మహిళా పారిశ్రామికవేత్తలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లు రూపొందించడానికి ఈ పెట్టుబడులు ఉపయోగపడుతాయని వీ-హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల తెలిపారు.



# తెలంగాణలో ఉపఎన్నికలు తథ్యం

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తాం:

## ఢిల్లీలో న్యాయవాదులతో కెటిఆర్ మంతనాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు5:** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బిఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. తెలంగాణలో త్వరలో ఉప ఎన్నికలు తప్పవని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయిస్తామని హెచ్చరించారు. ఈమేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న కెటిఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు అనర్హత విషయమై సోమ వారం న్యాయకోవిదులతో చర్చలు జరిపారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ న్యాయపోరాటం చేస్తుందన్నారు. సుప్రీంకోర్టులో త్వరలోనే బిఆర్ఎస్ తరఫున కేసు వేస్తామని కెటిఆర్ తెలిపారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కెటిపిఎస్ అధ్యాయం



టవర్లను కూల్చివేస్తున్న దృశ్యం

## కూలింగ్ టవర్ల కూల్చివేతతో ప్రక్రియ పూర్తి

### ఎందరికో ఉపాధి, జీవనోపాధిని ఇచ్చిన ప్లాంట్ కనుమరుగు

**పాల్వంచ, ఆగస్టు 5 ప్రభాతవార్త:** కేటీపీఎస్ అంటే చాలు ఎవరైనా సరే టక్కున కొత్తగూడెం, పాల్వంచ అని చెప్పక తప్పదు. పాల్వంచ పట్టణాభివృద్ధి జరిగిందంటే అది కేవలం కేటీపీఎస్ ద్వారానే ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా ఎందరికో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించింది. రాష్ట్రానికి తొలినాళ్లల్లో విద్యుత్ వెలుగులు అందించిన కేటీపీఎస్ ఓఅండ్ ఎం పాత ప్లాంట్ అధ్యాయం ముగిసింది. కేటీపీఎస్ కూలింగ్ టవర్ కూల్చివేత దేశ చరిత్రలోనే ఒకేసారి 8 భారీ కూలింగ్ టవర్లను కూల్చివేసే ప్రక్రియకు ముంబై హెచ్ఆర్ కంపెనీ శ్రీకారం చుట్టింది. ఇంప్లోజన్ పద్ధతిలో కూలింగ్ టవర్లను నేలమట్టం చేశారు. కేటీపీఎస్ కర్మాగారంలో గత ఆరు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ వెలుగులు అందించిన కేటీపీఎస్ ఓఅండ్ఎం కర్మాగారం కాలం చెల్లడంతో నేటితో కూలింగ్ టవర్లు కూల్చివేతతో పూర్తిగా కనుమరుగైంది. 60 ఏళ్లు నిరంతరం విద్యుత్ ఉత్పత్తిలో వెలుగులు నింపిన కేటీపీఎస్ పాత ప్లాంట్ 8 యూనిట్ల కాల పరిమితి ముగియడంతో టీఎస్ జెన్కో యాజమాన్యం వాటిని నేలమట్టం చేసి తుక్కుగా తరలించే కాంట్రాక్టు టెండర్ ద్వారా ముంబాయికి చెందిన హెచ్ఆర్ కమర్షియల్స్ అనే సంస్థ రూ.485 కోట్లకు చేజిక్కించుకుంది. యూనిట్లలోని బాయిలర్, టర్బైన్, ఈఎస్పీలు లాంటి పరికరాలను నేలమట్టం చేసి తుక్కును తరలించగా మిగిలిన 8ఎత్తైన కూలింగ్ టవర్లను నేలమట్టం చేసే ప్రక్రియ మొదలైంది. 140 మీటర్లు ఎత్తైన కూలింగ్ టవర్లను ఇంప్లోజన్ టెక్నాలజీ ద్వారా సుమారు రెండు వేల కేజీల ఎక్స్‌ప్లోజీవ్స్‌ను ఉపయోగించి ఈటవర్లను కూల్చివేశారు.



మెదక్ చెగుంట రహదారిపై ఆందోళన చేస్తున్న మృతుడి కుటుంబసభ్యులు

# కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

## హత్య చేశారంటూ కుటుంబసభ్యుల ఆరోపణ

### మెదక్-చేగుంట రహదారిపై రాస్తారోకో

**చిన్నశంకరంపేట,ఆగస్టు 5,ప్రభాతవార్త:** కుటుంబ కలహాలతో చిన్నశంకరంపేట మండల పరిధి మల్లుపల్లిలో ఆదివారం కిరణ్(35) ఆత్మహత్య చేసుకున్నాడు. పదేళ్ల క్రితం గ్రామానికి చెందని ప్రవళికను వివాహం చేసుకొని కిరణ్ ఇల్లరికం వచ్చాడు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. గత కొంత కాలంగా కిరణ్ మద్యం సేవించి భార్య, అత్త మామాలతో నిత్యం గోడవ పడుతూ ఉండేవాడు. గత మూడు రోజుల క్రితం భార్య ప్రవళిక భర్త కిరణ్‌ను మందలించడంతో తల్లి రాణి వద్దకు వెళ్లాడు. శనివారం అమ్మ రాణి వద్ద నుండి వెళ్లిన కిరణ్ ఇంటికి తిరిగి రాలేదు. ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులకు కిరణ్ డంపింగ్ యార్డులో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతుడి తల్లి రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కిరణ్‌ను కొట్టి చంపి ఆత్మహత్యగా చిత్రికరించారని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. సోమవారం చిన్నశంకరంపేటలోని పోలీస్ స్టేషన్ ముందు మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై కిరణ్ తల్లి, బంధువులు గంటకు పైగా రాస్తారోకో చేపట్టారు. పట్టణ మాజీ సర్పంచి రాజిరెడ్డి, బాధిత కుటుంబ సభ్యలను సముదాయించారు. విషయం తెలుసుకున్న రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని కిరణ్ కుటుంబ సభ్యులకు నచ్చచెప్పారు. న్యాయం జరిగేలా చూస్తానని హామి ఇవ్వడంతో రాస్తారో కోను విరమించారు. గతంలో కిరణ్ మద్యం తాగి గోడవ చేస్తున్నాడని అతని భార్య ప్రవళిక పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎస్ఐ నారాయణగౌడ్ కిరణ్‌ను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.

# వచ్చే యేడాది 3 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

## ఓటర్ల జాబితా సవరణకు షెడ్యూల్ ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు5:** వచ్చే ఏడాది జరగనున్న 3 శాసనమండలి స్థానాల ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. సెప్టెంబర్ 9 నుంచి ఓటర్ల నమోదు చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 29న పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, టీచర్ ఎమ్మెల్సీలు రఘోత్తంరెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం ముగియనుంది. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్‌పట్టభద్రుల, టీచర్ నియోజకవర్గాలతో పాటు వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్ నియోజకవర్గం ఓటర్ల జాబితా తయారీకి సెప్టెంబర్ 30న నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సీఈవో తెలిపారు. నవంబర్ 6 వరకు ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించి, అదేనెల 23న ముసాయిదా ప్రకటి స్తారు. డిసెంబర్ 25వరకు అభ్యం తరాలను స్వీకరించి, 30వతేదీన తుది జాబితా ప్రకటించ నున్నట్లు సీఈవో తెలిపారు. గతంలోని ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ, మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని సుందర్శన్‌రెడ్డి తెలిపారు.

# లిక్కర్ స్కాం..కవిత డిఫాల్డ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదు నెలలుగా తీహాడ్ జైల్లో రిమాండులో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత డిఫాల్డ్ బెయిల్ పిటి షన్‌పై సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు)లో విచారణ బుధవారానికి వాయిదా పడింది. లిక్కర్ స్కాంలో కవిత బెయిల్ పిటిషన్లను సిబిఐ ప్రత్యేక కోర్టుతో పాటు ఢిల్లీ హైకోర్టు కొట్టివేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో తనపై దాఖలైన అభి యోగాలపై సిబిఐ, ఈడీ అధికారులు సకాలంలో కోర్టుల్లో ఛార్జిషీట్లు సమర్పించక పోవడంతో డిఫాల్డ్ కింద తనకు బెయిల్ మంజూరు చేయాలని కవిత సిబిఐ ప్రత్యేక కోర్టును కోరారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. అయితే కవిత తరపున వాదించాల్సి న సీనియర్ న్యాయవాది అందుబాటులో లేక పోవడంతో ఈ విచారణను మరో తేదీకి వాయిదా వేయాలని కవిత తరపున కోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి కావేరి బవేజ కవిత డిఫాల్డ్ బెయిల్ పిటిషన్‌పై విచా రణను బుధవారానికి వాయిదా వేశారు. మరోవైపు తీహాడ్ జైల్లో ములాఖత్‌లో భాగంగా బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు మంగళవారం కవితను కలవనున్నారు. వీరిద్దరు ఇప్పటికే ఢిల్లీలో మకాం వేశారు.

# నౌహేరా గ్రూప్‌పై ముగిసిన ఇడి దాడులు

## రూ.90 లక్షలు, 12 లగ్జరీ కార్లు జప్తు

## రూ.400 కోట్లు అక్రమాలు జరిగినట్లు గుర్తింపు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఫిక్స్‌డ్ డిపాజిట్లు తీసుకుని బిచాణా ఎత్తేసిన నౌహేరా గ్రూప్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) సోదా లుముగిశాయి తెలంగాణ, మహారాష్ట్ర సహా ఇతర ప్రాంతాలలో నౌహేరా గ్రూప్‌పై 60కి పైగా కేసులు నమోదుకాగా ఈ కేసులకు స ంబంధించి ఈ సంస్థ ఛైర్మన్‌గా వున్న నౌహేరా షేక్ సహా ఇతర నిందితులు పలుమార్లు అరెస్టవడంతో పాటు బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా ఇదే క్రమంలో శనివారం ఈడీ అధికారులు మరో మారు హైదరాబాద్‌లోని షేక్‌పేట్‌లో గల నౌహేరా గ్రూప్ ఎండి నౌహేరా షేక్ ఇంటితో పాటు బంజారాహిల్స్‌లోని ఆ సంస్థ కార్యాలయంలో సోదాలు చేబట్టారు. ఈ సోదాలు ఆదివారం రాత్రివరకు సాగాయి. సోదాల సందర్భంగా 90లక్షల రూపాయల నగదును, 12 లగ్జరీ కార్లను కీలక పత్రాలను జప్తు చేశారు. నౌహేరా గ్రూపు సంస్థ ఎండి నౌహేరా షేక్ 400 కోట్ల రూపాయల తన సొంత అవసరాలకు వాడినట్లు ఈడీ విచారణలో తేలింది.

# బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుకు కృషిచేయండి

## జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి



చైర్మన్ హంసరాజ్ గంగారాంకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, సత్యం తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 5,ప్రభాతవార్త:** కేంద్రంలో బిసిలకు ప్రత్యేకమంత్రిత్వ శాఖఏర్పాటు చేయడంతోపాటు, కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు కేటా యిం పులను పెంచేవిధంగా చర్యలు తీసుకో వాలని జాతీయ బిసికమిషన్ చైర్మన్ హంజరాజ్ గంగారాంను ఆర్.కృష్ణయ్య కోరారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలోని చైర్మన్ కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లా డుతూ తెలుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఫీజుల రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకం దేశమం తటా అమలు చేసేవిధంగా రాజ్యాంగ బద్దసంస్థగా కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్లు గడిచినా 56శాతం జనాభా కలిగిన బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయకపోవడం వల్ల ఈ కులాల అభివృద్ధి జరగడం లేదన్నారు. కేంద్రబడ్జెట్ 45లక్షల 50వేలకోట్లు ఉంటే 56శాతం జనభాగల బిసిలకు కేవలం 2వేలకోట్లు కేటాయించారని ఇది ఏమూలకు సరిపోతుందని ప్రశ్నించారు. రాజ్యాంగ బద్దమైన మండల్ కమిషన్ అభవృద్ధికి 40సి ఫార్సులు చేస్తే అందులో ఆర్థికాభివృద్ధికి 16సిఫార్సులు చేశారని కానీ ఒక్కసిపార్స్‌ను కూడా అమలు చేయలేదన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ స్పందిస్తూ బిసిల న్యాయమైన డిమాండ్లు పరిశీలించి కేంద్రానికి సిఫార్స్ చేస్తామని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, గుజ్జసత్యం, మురళి, సురేష్, కిరణ్, శివ, ఉదయ్ పాల్గొన్నారు.

# వయనాడ్ బాధితులకు చిరంజీవి రూ.కోటి విరాళం



కార్గిల్ వార్ సందర్భంలో కానీ, గుజరాత్ భూకంపం సంభవించినప్పుడు, సునామీ వచ్చిన ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఉత్తరాఖండ్ వరదలు, కోనసీమ వరదల సమయంలో కానీ, వైజాగ్‌లో హుదూద్ వచ్చినప్పుడు, కోవిడ్‌తో ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పుడు..ఇలా ఒకటేమిటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారికి అండగా నిలబడతూ తనదైన స్పందన తెలియజేసే మొట్టమొదటి వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి. ఇప్పుడు కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగి పడి వందలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది సాయం కోసం ఎదురు చూస్తున్నారు. కేరళ ప్రభుత్వానికి సినీ ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు ఇపనపటికే తమ మద్దతుని తెలియజేసిన సంగతి తెలిసిందే. తాజాగా మెగాస్టార్ చిరంజీవి, రామ్‌చరణ్ వయనాడ్ బాధితుల కోసం కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించింది. 'వయనాడ్ జిల్లాలో ప్రాణాలు కోల్పోయిన వారి విషయంలో నా గుండె తరుక్కుపోతుంది. బాధితులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని ఆయన సోషల్ మీడియా వేదికగా సానుభూతిని ప్రకటించారు.

# 15న 'తంగలాన్' రిలీజ్

చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్' సినిమా పార్వతీ తిరువోతు, మాళవి మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ పీల్డ్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. 'తంగలాన్' సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్ నేపథ్యంలో యధార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. 'తంగలాన్' సినిమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల15న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. తాజాగా ఈచిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. డైలార్ రైటర్ రాకేందు మౌళి మాట్లాడుతూ, నేను విక్రమ్ పెద్ద అభిమానిని, ఆయనతో మా నాన్న వెన్నెలకంటి వర్క్ చేశారు. మా బ్రదర్ శంశాంక్ వెన్నెలకంటి విక్రమ్‌గారి నాన్న సినిమాకు వర్క్ చేశాను నేను ఈ సినిమాకు డైలాగ్స్ రాయడం సంతోషంగా వుంది. 'తంగలాన్' సినిమాని థియేటర్‌లో ఎంజాయ్ చేయండి. తప్పకుండా ఆగస్టు 15న చూస్తారని కోరుకుంటున్నానని అన్నారు. హాలీవుడ్ నటుడు డేనియల్ మాట్లాడుతూ,ఈ మూవీలోకి తీసుకొచ్చి జ్ఞానవేల్‌కు థ్యాంక్స్.'తంగలాన్' అమెజింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. థియేటర్లో చూడండని అన్నారు. హీరోయిన్ మాళవిక మోహనన్ మాట్లాడుతూ, 'తంగలాన్' సినిమాలో ఆరతి క్యారెక్టర్‌ను ఇచ్చిన దర్శకుడికి థాంక్స్. నా టీమ్ అందరికీ థాంక్స్. ఈ నెల 15న 'తంగలాన్' సినిమా థియేటర్లో చూడండని అన్నారు. నిర్మాత ఎస్‌కే ఎన్ మాట్లాడుతూ, ఈసినిమా ప్రేక్షకుల్ని ఒక కొత్త అనుభూతికిలోనుచేస్తుంది.'తంగలాన్' సినిమా టీమ్ అందరికీ బ్లాక్ బస్టర్ ఇవ్వాలని అన్నారు. డైరెక్టర్ కరుణకుమార్ మాట్లాడుతూ, 'తంగలాన్'లో విక్రమ్ పర్ఫార్మెన్స్ అద్భుతం. 'తంగలాన్' మూవీ ప్రతి ఒక్కరూ చూడాలని కోరుకుంటున్నాని అన్నారు.



డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడు తూ, ప్రేక్షకుల్ని మరో ప్రపంచానికి తీసుకెళ్లే సినిమా ఇది 'తంగ లాన్' సినిమా పెద్ద విజయాన్ని అందించాలని కోరుకుంటున్నానని అన్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ నుంచి శశి మాట్లాడుతూ, నాకీ అవకాశాన్నిచ్చిన జ్ఞానవేల్‌కి థ్యాంక్స్. ఆగస్టు15 రిలీజై 'తంగలాన్' సూపర్‌హిట్ కావాలని కోరుకుంటున్నాని అన్నారు. నిర్మాత ధనంజయ్ మాట్లాడుతూ, 'తంగలాన్' సినిమా మీ టీమ్‌తో పాటు ప్రేక్షకులకు మెమొరబుల్ మూవీ అవుతుంది. తప్పకుండా థియేటర్ల చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, 'తంగలాన్' ఒక అరుదైన ప్రయత్నం అని చెప్పాలి. పెద్దహిట్‌కావాలి అనిఅన్నారు. పాయల్ రాజ్ పూత్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్‌కు నన్ను ఇన్వైట్ చేయడం హ్యాపీగా వుంది. తంగలాన్ అన్ని బాక్సాఫీసుల రికార్డులుబ్రేక్ చేస్తుందన్నారు.

# 'సర్దార్2' హీరోయిన్‌గా ఆషికా రంగనాథ్

హీరో కార్తి 'సర్దార్2' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటీవలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో స్టార్ట్ అయింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్‌మిత్రన్ సర్దార్2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్ ఫిమేల్ లీడ్‌గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. తాజాగా మేకర్స్ మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. 'సర్దార్2'లో డాజ్లింగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ మరో ఫిమేల్ లీడ్‌గా కనిపించనున్నారు.



ఆషికా రంగనాథ్‌కు బర్త్‌డే విషెస్ అందించిన మేకర్స్ ప్రాజెక్ట్‌లోకి స్వాగతం పలికారు. సర్దార్2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్‌లో తెరకెక్కుతోంది. ఈ సినిమా టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ విలియమ్స్ ఫొటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బ రాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలు కుట్టి ఎడిటర్. ఎపి పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ.వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్.లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

తారాగణం : కార్తి,ఎస్‌జెసూర్య, మాళవిక మోహన్, ఆషికా, రంగనాథ్.

సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: పిఎస్‌మిత్రన్, నిర్మాత: ఎస్‌లక్ష్మణ్ కుమార్, బ్యానర్: ప్రిన్స్ పిక్చర్స్, సహనిర్మాత: ఎ వెంకటేష్, సంగీతం: యువన్ శంకర్‌రాజా, డీవోపీ: జార్జ్ సి విలియమ్స్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్ నంబియార్, స్టంట్స్: దిలీప్ సుబ్బరాయన్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ఏపీ పాల్ పాండి, పీఆర్వో: వంశీ-శేఖర్ తదితరులు.

# ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గొప్ప మనసు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కి దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులున్నారు. సినిమాలతో పాటు, ఆయన పలు సేవా కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొంటారు. ఇటీవల కేరళలోని వయనాడ్‌లో వరద సృష్టించిన విధ్వంసం మన అందరికీ తెలిసిందే. ఇప్పటికీ సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తన వంతుగా 25లక్షల రూపాయలని కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ప్రకటించారు అల్లు అర్జున్. తెలుగు రాష్ట్రాల తర్వాత, కేరళలో యెనలేని



అభిమానాన్ని సొంతం చేసుకున్న అల్లు అర్జున్, అక్కడ అందరికీ మల్లు అర్జున్‌గా సుపరిచితం సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా విరాళాన్ని ప్రకటించిన అల్లు అరుజన్ ఒక ట్వీట్ చేసారు. కేరళ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితి తనని బాధించిందని, అక్కడి ప్రజలు అంతన్ని ఎంతగానో ప్రేమించారని చెప్తూనే తన వంతు సాయంగా 25 లక్షల రూపాయలని విరాళంగా ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. అల్లు అర్జున్ ఇటువంటి సహాయక కార్యక్రమాల్లో ఎప్పుడూ చురుగ్గా పాల్గొంటారు. 2013లో ఉత్తరాఖండ్‌లో వరదలు వచ్చినప్పుడు పది లక్షల రూపాయలు, 2014లో ఆంధ్రప్రదేశ్‌లో హుద్ హుద్ తుఫానొచ్చినప్పుడు 25 లక్షల రూపాయలు, 2015లో చెన్నైలో తుఫా నొచ్చినప్పుడు 25లక్షల రూపాయలు, 2018లో తిట్లి తుఫాను సహాయక చర్యలను 25లక్షల రూపాయల విరాళంతో పాటు, మూడు ఆర్ ఓ వ్యాటర్ ప్లాంటని, ఒక బోర్ వెల్‌ని స్థాపించారు. అదే సంవత్సంలో కేరళలో వరద సహాయక చర్యలకు 25 లక్షల విరాళం అందించారు. అంతేకాకుండా, కారోనా సమయంలో అత్యధిక కోటి నలభై ఐదు లక్షల రూపాయలను, 2021లో ఆంధ్రప్రదేశ్ వరద సహాయక చర్యలకుగాను 25 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. ఇలాంటి కార్యక్రమాలే కాకుండా, 2019లో తన వంతు సొంతూరు పాలకొల్లులో పదిలక్షల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మించారు. ఇలా ఎప్పటికప్పుడు సాయం అందించడంలో అల్లు అరున్ ముందుం టూనే అభిమానులకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నారు.

# 'ఫస్ట్ లవ్' బిగ్ హిట్ : ఎస్ఎస్ తమన్

దీపు జాను, వైశాలిరాజ్ లీడ్‌రోల్స్‌లో బాల రాజు ఎం డైరెక్ట్ చేసి బ్యూటీఫుల్ మ్యాజికల్ ఆల్బం 'ఫస్ట్ లవ్'. వైశాలిరాజ్ నిర్మించిన ఈ ఆల్బం టీజర్ హ్యూజ్ బజ్ క్రియట్ చేసింది. తాజాగా సెన్సేషనల్ కంపోజర్ ఎస్ఎస్ తమన్ ఫస్ట్ లవ్ సాంగ్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. సాంగ్ ఈవెంట్‌లో ఎస్ఎస్ తమన్ మాట్లాడుతూ, ఫస్ట్‌లవ్ మ్యూజిక్ వీడియో చాలా బ్యూటీఫుల్‌గా వుంది. సాంగ్‌లో ఒక అద్భుతమైన కథ చూపించారు ఒక మంచి సినిమా చూసిన ఫీలింగ్ కలిగింది. కొత్తవారు చేసిన ఈ మంచి ప్రయత్నానికి సిద్ శ్రీరామ్ సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఈ ఈవెంట్‌కు రావడం చాలా ఆనందంగా వుంది. ఆల్బం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరోయిన్, ప్రొడ్యూసర్ వైశాలి రాజ్ మాట్లాడుతూ, మాస్పెషల్ గెస్ట్ తమన్‌కి థాంక్‌యూ సోమచ్. చాలా బీజీ వుండి కూడా మమ్మల్ని సపోర్ట్ చేయడానికి రావడం ఆనందాన్ని ఇచ్చింది. మేము చాలా కష్టపడి ప్రేమతో ఈ సాంగ్ చేశాం.మా సాంగ్ ఇంత అద్భుతంగా రావడానికి సాగర్ చాలా సపోర్ట్ చేశారని అన్నారు. థాంక్యూ ఆల్ అని అన్నారు.

దీపు జాను మాట్లాడుతూ, తమన్ గారికి థాంక్‌యూ సో మచ్. ఆయన ఈ వేడుకకు వచ్చి మా సాంగ్ పెద్దది చేశారు. డైరెక్టర్ ప్రొడ్యూసర్‌కి థాంక్‌యూ వెరీ మచ్.ఈ సాంగ్ అందరికీ నచ్చుతుందని, వైరల్ అవుతుంది అని అన్నారు.

డైరెక్టర్ బాలరాజు మాట్లాడుతూ, మా స్పెషల్ గెస్ట్ తమన్ గారికి థాంక్‌యూ సో మచ్.అందరూ సెలబ్రేట్ చేసుకునే చాలా స్పెషల్ ఆల్బం ఇది. దీపు,వైశాలి రాజ్ అద్భుతంగా పెర్మార్మ్ చేశారు. మా టీం అందరికీ థాంక్స్. ఈ సాంగ్ తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని అన్నారు. ఈ ఈవెంట్‌లో యూనిట్ అంతా పాల్గొన్నారు. నటీనటులు: దీపుజాను, వైశాలిరాజ్.

బ్యానర్: డి అండ్ డి పిక్చర్స్, రచన అండ్ దర్శకత్వం: బాలరాజు ఎం, నిర్మాత: వైశాలిరాజ్, డీవోపీ: మారుతి పెమ్మసాని, సంగీత దర్శకుడు: సంజీవ్.టి, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: మధు పొన్నాస్, సాహిత్యం: కిట్టువిస్సాప్రగడ, విఎఫ్ఎక్స్: దిలీప్, సునీల్, వెంకట్, డిఐ: విష్ణు బాలమురుగన్, ఎడిటర్: దుర్గా నరసింహ, పబ్లిసిటీ డిజైనర్, ఎమ్‌కెఎస్ మంజూ, వంశీకృష్ణ డిజైన్స్, పీఆర్వో: తేజస్వి సజ్జా, తదితరులు.





రాశి ఖన్నా
నయా లుక్

# 'మెకానిక్ రాకీ' ఫస్ట్ సింగిల్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్‌సేన్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించబోతున్నారు. డెబ్యూటెంట్ రవితేజ్ ముళ్లపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు. రీసెంట్‌గా రిలీజైన గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌కి కిక్ స్టార్ట్ చేస్తున్నారు. మెకానిక్ రాకీ ఫస్ట్ సింగిల్ గుల్లెదు గుల్లెదు ఆగస్టు 7న రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. సాంగ్ అనౌన్స్‌మేని పోస్టర్‌లో విశ్వక్, మీనాక్షి చౌదరి బ్యూటీఫుల్ కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ చార్ట్ బస్టర్ ఆల్బం అందించారు. సాంగ్స్ అన్నీ వైరల్ హిట్ కాబోతున్నాయి. ట్రైయాంగిల్ లవ్‌స్టోరీ వైరల్ హిట్ కాబోతున్నాయి. ట్రైయాంగిల్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తునానరు. మనోజ్ కటసారి డీవోపీ, అన్వర్ అలీ ఎడిటర్, కాంతిప్రియం ప్రొడక్షన్ డిజైనర్, సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబర్31న విడుదలకానుంది.



నటీనటులు: విశ్వక్‌సేన్, మీనాక్షి చౌదరి, నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘురామ్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రవితేజ ముళ్లపూడి, నిర్మాత: రామ్ తాళ్లూరి, ప్రొడక్షన్ బ్యానర్: ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మనోజ్ కటసాని,ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతిప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ, ఎడిటర్: అన్వర్ అలీ, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: సత్యం రాజేష్, విద్యా సాగర్‌జె.

# 'డబుల్ ఇస్మార్ట్' ట్రైలర్ లాంచ్

ఉస్తాద్ రామ్‌పోతినేని, డైనమిక్ పూరి జగన్నాద్ డెడ్లీ కాంబినేషన్‌లో అత్యంత భారీ బడ్జెట్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ అవ్వడంతో మెంటల్ మాస్ మ్యాడ్‌నెస్ థ్రిల్లింగ్ డోస్ నెక్స్ట్ లెవల్‌కి చేరుకుంది. డబుల్ ఇస్మార్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వైజాగ్‌లో చాలా గ్రాండ్‌గా జరిగింది. ట్రైలర్ డబుల్ ఇస్మార్ట్ స్టోరీలైన్‌లోని ఒక గ్రిప్పింగ్ గ్లింప్స్‌ని అందిస్తుంది. ఎక్స్‌యిటింగ్, హైస్టేక్స్‌తో కూడిన ప్లాట్‌ను రివిల్ చేస్తుంది. బిగ్ బుల్ సంజయ్‌దత్ అమరత్వం కోసం ఓ సెన్సేషనల్ ఎక్స్‌పరిమెంట్ చేస్తాడు. డబుల్ ఇస్మార్ట్ బాడీలోకి తన బ్రెయిన్‌ని ట్రాన్స్‌ఫ్లాంటేషన్ చేయడం అతనిప్లాన్. ఇది రెండు బిగ్ డైనమోల మధ్య ఇంటెన్స్‌వార్‌కి స్టేజ్‌ని సెట్ చేస్తోంది. ట్రైలర్ అన్ని కమర్షియల్ హంగులతో అదరగొట్టింది. లవ్ ట్రాక్ యూత్‌ఫుల్‌అయితే, మదర్ సెంటిమెంట్ మరో ఎలిమెంట్. అలాగే మూవీ పూరి ట్రేడ్‌మార్క్ మాస్, యాక్షన్ అంశాలు ఉన్నాయి. వన్‌లైనర్లు బుల్లెట్‌లా పేలాయి. పూరి టేకింగ్ చాలా స్టైలిష్‌గా వుంది. సినిమా విజువల్‌గా అద్భుతంగా వుంది. శివలింగం వద్ద క్లైమాక్స్ ఎపిసోడ్ మైండ్ బ్లోయింగ్‌గా వుంది. రామ్ డబుల్ ఇస్మార్ట్ పాత్రలో అద్భుతంగా కనిపించారు. తన పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్‌తో డబుల్ ఎనర్జీని తెచ్చారు. సంజయ్ దత్ బిగ్ బుల్‌గా టెర్రిఫిక్‌గా వున్నారు. కావ్యథాపన్ సూపర్-హాట్‌గా కనిపించింది. రామ్‌తో అద్భుతమైన కెమిస్ట్రీని పంచుకుంది. ట్రైలర్‌లో సినిమాటోగ్రాఫర్‌లు సామ్ కె నాయుడు, జియాని గియానెలీ ఎక్స్‌ట్రార్డినరీ వర్క్‌తో కట్టిపడేశారు, వారి విజువల్స్ మూవీని డైనమిక్ ఎనర్జీతో నింపింది, మణిశర్మ అద్భుతమైన మ్యూజిక్ స్కోర్ ట్రైలర్‌ను మరింత ఎలివేట్ చేసింది. పూరి కనెక్ట్స్ ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి. గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌కి ప్రామిస్ చేశాయి.స్టైలిష్ డైరెక్షన్, ఇంపాక్ట్‌ఫుల్ డైలాగ్‌లు, ఇంటెన్స్ యాక్షన్‌ల బ్లెండ్‌తో డబుల్ ఇస్మార్ట్ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమైంది. ఇది మెమరబుల్ సినిమాటిక్‌వండర్‌ని అందిస్తోంది. రామ్, పూరి కాంబో కలసి మాస్ హంగామా క్రియేట్ చేశారు. ఈ ట్రైలర్ నిస్సందేహంగా ఇటీవలి కాలంలో మనం చూసిన బెస్ట్ ట్రైలర్. భారీ అంచనాలను క్రియేట్ చేస్తూ సినిమా ఎఫెక్టివ్ స్టేజ్ చేసింది. పూరి జగన్నాధ్, ఛార్మీ కౌర్ నిర్మించిన ఈచిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఆగస్టు15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఉస్తాద్ పోతినేని మాట్లాడుతూ,2018లో పూరిని గోవాలో కలిశాను. ఎలాంటి సినిమాచేద్దామని అనుకుంటున్నప్పుడు పదేళ్ల తర్వాత గుర్తిండిపోయే క్యారెక్టర్‌చేద్దామనిఅన్నాను. ఆయన ఇస్మార్ట్ శంకర్ రాశాను. ఇస్మార్ట్ శంకర్ క్యారెక్టర్ గురించి చెప్పాలంటే మెంటల్ మాస్‌మ్యాడ్‌నెస్‌వాడు. కమర్షియల్‌సినిమా హిట్ అయితే ఆ కిక్ వుంటుందని ఆశిస్తున్నారు. అందరం చాలా ఇష్టపడి చేశాం. విష్ చాలా హార్డ్‌వర్క్ చేశారు. తను ఛార్మికి రైట్‌హ్యాండ్ చాలా కష్టపడ్డాడు. థాంక్‌యూ ఛార్మి ఫ్యాన్స్ నుంచి ఎనర్జీ వస్తుంది. వైజాగ్ వచ్చిన ప్రతిసారి ఆ ఎనర్జీ తీసుకెళ్లా. ఆగస్టు 15న కలుద్దాం. మార్ ముంతా చోడ్ చింతా, థాంక్‌యూ.



# '35 చిన్న కథ కాదు' సయ్యారే సయ్యా సాంగ్

నివేతథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్ '35- చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈ మాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్ చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ సయ్యారే సయ్యా పాట రిలీజైంది. ఫ్రెండ్షిప్‌ని సెలబ్రేట్ చేసుకునే ఈ పాట వివేక్‌సాగర్ చాలా లైవ్లీగా కంపోజ్ చేశారు. వినగానే మనసుని హత్తుకునే ఈ ట్యూన్ డిలైట్ ఫుల్‌గా వుంది. కిట్టు విస్సాప్రగడ రాసిన లిరిక్స్ చిన్ననాటి జ్ఞాపకాలను స్నేహాలను గుర్తుకు తెస్తోంది. సింగర్ కార్తీక్ ఈ సాంగ్ జాయ్‌ఫుల్‌గా పాడారు. ఇన్స్టంట్‌గా కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ ఫ్రెండ్ షిప్ డే పెర్ఫెక్ట్ ట్రీట్. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌లను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టిసి ప్రసన్న ఎడిటర్. '35- చిన్న కథ కాదు' ఆగస్టు 15న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. నటీనటులు: నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్.



# పెంపకాన్ని బట్టి ఎదుగుతారు..



**పిల్లలకు మొదటి పాఠశాల ఇల్లే.. తల్లిదండ్రుల ప్రభావం, వారి పెంపకంలోనే వ్యక్తిత్వం తీర్చి దిద్దుకుంటారు. భవిష్యత్తులోకి అక్కడి నుంచే అడుగులేస్తారు. పెంపకానికి ఇంతటి ప్రాముఖ్యం ఉంది. అయితే దీని వెనక ఉన్న తల్లిదండ్రులు, వారు పెంచే విధానాలు పలు రకాలు. వీటిని బట్టి పిల్లలెలా ప్రభావితులు అవుతారో నిపుణులు చెబుతున్నారిలా..**

దండించి చెబితే.. పిల్లలపట్ల తల్లిదండ్రులు నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తారు. క్రమశిక్షణ తప్పిందా.. దండిస్తారు. ప్రతి విషయం తమకు నచ్చేలా చేయాలని పిల్లలపూ ఒత్తిడి తెస్తారు. నియమనిబంధనలు పాటించేలా చేస్తారు. ఎదురు ప్రశ్నించే అవకాశాన్నివ్వరు. ఈ పెంపక ప్రభావంతో పిల్లలు యుక్త వయసుకొచ్చేసరికి నలుగురితో కలవలేకపోవడం, కుంగుబాటు లాంటి మానసిక అనారోగ్యా లకు లోనవుతారు. యూనివర్సిటీ ఆఫ్ లూవెన్ అధ్యయనంలో ఇది వెల్లడైంది కూడా. కొరవడిన ఆత్మవిశ్వాసంతో, చిన్న వైఫల్యాన్ని కూడా అంగీకరించలేని స్థితిలో ఉంటారు.

**మీరే లక్ష్యాన్ని నిర్ణయిస్తే..** ఈ రకమైన పెంపకంలో పిల్లలు తమ అభిప్రాయాలను చెప్పడానికి తల్లిదండ్రులు స్వేచ్ఛనిస్తారు. పొరపాట్లు చేస్తే వాటి నుంచి పాఠాలు నేర్చుకోవడానికి అవకాశాలన్నిస్తారు. అయితే తమ లక్ష్యాలనే పిల్లలు సాధించాలని కోరుతారు. పిల్లలకంటూ ప్రత్యేక అభిప్రాయం ఉండటం వీరికి నచ్చదు. తప్పటడుగు వేసినా, అనుకున్న ఆశయాలను వారు చేరలేకపోయినా శిక్షిస్తారు. ఇలా పెరిగిన పిల్లల్లో క్రమశిక్షణ ఉన్నా..నచ్చిన రీతిలో ఉండే స్వేచ్ఛ లేదనే వేదన ఉంటుంది. అందరికన్నా ముందు ఉండాలనీ, ఎదుటివారితో నిత్యం పోటీగా ఉంటూ.. అన్నింటిలో తామే నెగ్గాలనే ఆలోచన వీరిలో కనిపిస్తుంది. తల్లిదండ్రులకోసం నచ్చని లక్ష్యాన్ని చేరుకొని అసంతృప్తిగా జీవిస్తారు. స్నేహంగా ఉంటూ.. అరుదుగా పిల్లలను క్రమశిక్షణలో ఉంచుతారు. సంతానం నుంచి ఎక్కువగా ఆశించరు. పిల్లలతో స్నేహంగా ఉంటారు. వారి ఆశయాలు, లక్ష్యాలకు విలువనిచ్చి స్వేచ్ఛనిసానతరు. పిల్లలపట్ల బాధ్యతగా ఉంటారు తప్ప, అధికారాన్ని ప్రదర్శించరు. ఈ పెంపకంలో పిల్లలు అనుకున్నంత ఉన్నతస్థానాలు చేరుకోలేకపోయినా.. జీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా పరిష్కరించుకోగలుగుతారు. బాధ్యత లోపిస్తే... పిల్లలపట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్య ధోరణి ప్రదిర్శస్తారు. మాటామంతీ ఎక్కువ ఉండదు. కన్నందుకు బాధ్యత వహిస్తామనే ధోరణి కనిపిస్తుంది. అవసరాలన్నీ తీరుస్తారు తప్ప పిల్లల భవిష్యత్తును పరిగణనలోకి తీసుకోరు. సలహా సూచనల్విరు. మరి కొందరైతే పిల్లల బాధ్యతను కొంచెం కూడా పట్టించుకోరు. అవసరాలు తీర్చాలనే ఆలోచనా ఉండదు. వేధింపులకూ గురి చేస్తుంటారు. ఇటువంటి తల్లిదండ్రుల వద్ద పెరిగిన పిల్లలు యుక్తవయసుకొచ్చేసరికి స్వీయ నియంత్రణ కోల్పోతారు. పెద్దగా సక్సెస్ కాలేక, కారణం ఎదుటివారే అనే భావనలో ఉంటారు. □

# చేతి వృత్తులకు చేయూత ఇవ్వాలని..



**మన దేశంలో హస్తకళా నైపుణ్యానికి కొదవలేదు. కానీ, వాటికి సరైన ఆదరణ గుర్తింపు దక్కితేనే.. అది కలకాలం నిలుస్తుంది. దేశం ఆర్థికంగానూ స్థిరపడుతుంది. ఆ ఆశయంతోనే మా 'గ్రామ్యం' ఏర్పాటైంది అంటారు దీని కోఫౌండర్ రక్కీ తిమోతి.**

రక్కీ స్వస్థలం కేరళ. అర్థశాస్త్రంలో పిహెచ్‌డి చేశారు. ఆపై కొచ్చిలోని సెంటర్ ఫర్ సోషియో ఎకనామిక్ అండ్ ఎన్విరాన్మెంటల్ స్టడీస్‌లో ఫెలోషిప్ చేశారు. లేబర్ ఎకానమిస్ట్‌గా దేశ వ్యాప్తంగా పర్యటించారు. అప్పుడే, అసంఘటితకార్మికులు, చేతివృత్తుల కళాకారుల పరిస్థితిని గమనించారామె. అదే రక్కీ జీవితాన్ని మలుపు తిప్పింది. పేదరికంలో మగ్గుతూ కూడా కళను బతికించుకోవాలని తాపత్రయపడుతోన్న వారి గాథలు రక్కీ మనసుని తాకాయి. దాంతో వారికోసం ఏదైనా చేయాలనుకున్నారు. అయితే, భర్త ఉద్యోగరీత్యా వీరు కొంతకాలం సింగపూర్‌లో ఉండాల్సి వచ్చింది. అక్కడ ఉన్నా రక్కీ మనసంతా ఇక్కడే ఉండేది. తిరిగొచ్చాక ఇలాంటివారికోసం పనిచేయాలని భర్త సాయంతో 2020లో కొచ్చి కేంద్రంగా 'గ్రామ్యం' ప్రారంభించారు. యంత్రాల సాయం లేకుండా, పర్యావరణహితంగా చేసిన ఉత్పత్తులకు జాతీయ అంతర్జాతీయ స్థాయుల్లో గుర్తింపు తీసుకురావాలనుకున్నారు. వీటిని అమ్మేందుకు తమ సంస్థ పేరుతో ఓ ఈ-కామర్స్ సైట్‌నీ ఏర్పాటు చేశారు. ఇందుకోసం మొదటగా ఆయా భౌగోళిక ప్రాంతాల్లో పేరున్న కిల్లిమంగళం (నేచురల్ ఫైబర్) కుథంపుల్లి, చేందమంగళం (చేనేత), కన్నాడిపాయ(నేచురల్ డై), కలవూరు (బాస్కెటీ), అరువాకోడ్, నిలంబూర్ (టెర్రాకోట మట్టి పాత్రలు) చేసే వివిధ కమ్యూనిటీలతో పనిచేయడం ఆరంభించారు. ఆధునిక వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా వాటిని తీసుకువచ్చారు.

**నష్టపోయినా ఆపలేదు....**

ప్రొఫెషనల్స్‌గా కెరియర్ ఆరంభించిన రక్కీ జంట.. ఆమె స్థాపించిన సోషల్ వెంచర్‌ని విజయపథంలో నడిపించడానికి మొదట్లో చాలా కష్టపడ్డారు. ముందు దీనికోసం ఓ చిన్నపాటి పరిశోధన చేశారు. కొత్తతరం హస్తకళల మీద ఆసక్తి చూపించకపోవడానికీ, పాతవారు తమ వృతుల్ని కొనసాగించకపోవడానికీ.. తగిన ఆదాయం పొందలేకపోవడం, గౌరవం దక్కకపోవడమే కారణం అని గుర్తించారు. వారి భయాల్నీ, అపోహల్నీ తొలగించి భరోసా ఇచ్చారు. హమ్మయ్య అని ఊపిరి పీల్చుకునేలోగా దేశంలోకి అడుగుపెట్టిన కోవిడ్ వీరిని మరింత ఇబ్బందుల్లో ఇక నెట్టేసింది. అయినా, వెనక్కి తగ్గాలనుకోలేదు. ఒక్కక్కరుగా క్రాఫ్ట్ మెన్ పని మొదలుపెట్టారు. వీటి నాణ్యత, డిజైన్లు, ఎక్కువమందిని ఆకర్షించడంతో తక్కువ సమయంలోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించుకున్నారు. చీరలు, దుప్పట్లు, స్టోల్స్,



బుట్టలు, టెర్రాకోట సామగ్రి ఇలా ఒకటేమిటి ఎన్నో రకాలు ఇక్కడ దొరుకుతూన్నయి. ప్రస్తుతం వేలమంది కళాకారులు పనిచేస్తున్నారు. మహిళలే ఎక్కువ. ఇక, వీరిలో దుర్భరస్థితిని అనుభవిస్తోన్న కుటుంబాలకు చేయూత నిచ్చేందుకు లక్షల రూపాయలతో ఓ నిధినీ ఏర్పాటు చేశారు. ఆయా కుటుంబాలకు స్థిరమైన ఆదాయాన్నీ, మెరుగైన జీవితాన్నీ కల్పిస్తున్నారు. సంస్థకు వచ్చే లాభాల్లో ఇరవై ఐదు శాతాన్ని యువతకు ఉపాధి శోణ, మెరుగైన వసతి సౌకర్యాల ఏర్పాటు, కమ్యూనిటీ బిల్డింగ్‌ల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రాలకు తమ సేవల్ని విస్తరించనున్నామని చెబుతారు రక్కీ. □

# ఆడపిల్లలకు అందెలు







రెట్టింపు అందాన్ని తెచ్చిపెడతాయనడంలో సందేహం ఏముంది? ఇవి అమ్మాయిల మనసు దోచుకోవడమే కాదు.మగవారి గుండెల్లోనూ అలజడి రేపుతుంటాయట. అందుకే కాలి అందియలు ఘల్లుఘల్లుమన రాజహంసలా రావే..గజ్జె ఘల్లు మన్నాదిరో గుండె జల్లుమనానదిరో అంటే సినీ కవులు పట్టాల ప్రత్యేకతను చెప్పకనే చెప్పారు. పట్టీలు, అందియలు, గజ్జెలు..అంటూ ప్రాంతానికో పేరుతో పిలిచే ఇవంటే మగువలకు ఎంతో మురిపెం ఒకప్పుడు పెద్దా, చిన్నా తేడాలేకుండా ప్రతి మహిళా వీటిని ధరించేవారు. అయితే వీటిల్లో ఎక్కువగా వెండివే కనిపిస్తుంటాయి. ఇవి నాడుల్ని ప్రేరేపితం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయనేది పెద్దల నమ్మకం. బంగారాన్ని ధరించేవారు అరుదుగా ఉన్నా.. ఈ మధ్య కాలంలో అచ్చంగా పసిడిని తలపించేలా పంచలోహాలతో చేసిన పట్టీలకూ ప్రాధాన్యం పెరిగింది. పంచలోహాలంటే బంగారం, వెండి, రాగి, జింక్, ఇనుము అనే ఐదు లోహాల కలయిక. ఇవి అచ్చంగా పుత్తడిని పోలి ఉండటం, మెరుపై ఎక్కువ కాలంల నిలిచి ఉండటంతోవీటితో చేసిన అందెలకూ ఆదరణ లభిస్తోంది. □

# కీళ్ల నొప్పులకు రోజ్‌హిప్ టీ

అందం, ఆరోగ్యం కోసం.. సంప్రదాయ టీ స్థానంలోకి హెర్బల్ టీలు వచ్చాయి. వాటిల్లోనూ యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే రోజ్‌హిప్ టీ తీసుకోవడం వల్ల అధిక ప్రయోజనాలు పొందొచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు.

◆ సాధారణ హెర్బల్ టీలతో పోలిస్తే ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

◆ రక్తంలోని ట్రైగ్లిజరాయిడ్లని అదుపుచేసి.. గుండెజబ్బులు రాకుండా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది.

◆ తుంటి, కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అంతర్గత వాపుల రాకుండా చూస్తుంది.ఈ టీని నిత్యం తాగేవారికి విటమిన్ సి, విటమిన్ ఇ లు పుష్కలంగా అందుతాయి. ఈ విటమిన్లు.. చర్మంలో సాగే గుణాన్ని పెంపొందించి వయసు ఛాయలని వెనక్కి నెడతాయి. □

# మెరిసే అందం కోసం..



అందా నికీ, ఎంటర్‌టైన్ మెంట్‌కీ హద్దులుండ వుకదూ! అలా మనం అనుసరించే వారిలో కొరియన్లూ ఒకరు. ఆ చిత్రాలకే కాదు.. వారి చర్మతత్వానికీ మన అమ్మాయిలు ఫిదా అవుతుంటారు. అంతటి నున్నటి, మెరిసే చర్మం కావాలా.. వారి స్కిన్ కేర్ రొటీన్‌ను మీరూ అనుసరించేయండి.

డబుల్ క్లెన్సింగ్... మేకప్‌తో సంబంధం లేకుండా డబుల్ క్లెన్సింగ్‌కి ప్రాధాన్య మివ్వాలి. ముందు మిసెల్లర్ వాటర్ లేదా ఆయిల్ క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. లేదంటారా.. కొబ్బరి, ఆలివ్, బాదం నూనెల్లో నచ్చినదాన్ని తీసుకొని ముఖానికి పట్టించండి. మృదువుగా వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. చర్మరంధ్రాల్లోని మురికి బయటికి రావడమే కాదు. మర్దనా జరిగి రక్తప్రసరణా మెరుగవు తుంది. తర్వాత నచ్చిన లిక్విడ్ సోప్‌తో ముఖానినన శుభ్రం చేస్తే సరి. టోనింగ్ తప్పని సరి.. ముఖం కడిగేటప్పుడు చర్మ రంధ్రాలు తెరుచుకుంటాయి. వాటిని తిరిగి మూయడంలో దీనిదే ప్రధాన పాత్ర. చర్మానికి తాజాదనంతో పాటు తేమనీ అందిస్తుంది. మీ అవసరాలకు తగ్గట్టు విటమిన్ సి, నియాసినమైడ్, గ్రీన్ టీ.. నచ్చిన రకాలను ఎంచుకోవచ్చు. గ్లాసీ లుక్ కావాలి అనుకుంటే సెరమైడ్స్ ఉన్నవి ఎంచుకోండి. 30 దాటితే కొల్లాజెన్‌ను పెంచేవి వాడితే మంచిది. □

# సిస్టమ్‌ని తదేకంగాచూస్తే..



తదేకంగా సిస్టమ్‌ని చూస్తే.. ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసర మైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీ చూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి.ా. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్ల ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకు తుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే! తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలావరకూ వాటిపై భారం తగ్గుతుంది. □

**బరువు తగ్గడానికి మనలో చాలామంది ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటాం కదా! వాటిలో ఎక్కువమంది ఆకర్షిస్తోంది డుకన్ డైట్. జెన్నిఫర్ లోపేజ్ కీమ్ కర్దాషియన్ సహా ఎందరో తారలు దీన్ని ప్రయత్నించడంతో మనవాళ్ల చూపూ దీనిపై పడింది. ఇతకీ ఏమిటీ డైట్?**

ఎక్కువ ప్రొటీన్, తక్కువ మొత్తం కార్బోహైడ్రేట్.. ఈ డైట్ ప్రధాన సూత్రం. ఇంకా ఇది నాలుగు దశల్లోనూ సాగుతుంది. అవేంటంటే..

ఎక్కువ ప్రొటీన్, తక్కువ మొత్తం కార్బోహైడ్రేట్స్.. ఈ డైట్ ప్రధాన సూత్రం,

# ఆకర్షిస్తున్న డుకన్ డైట్



ఇంకా ఇదినాలుగు దశల్లోనూ సాగుతుంది, అవేంటంటే.

అటాక్ ఫేజ్:. ఇది వారం రోజులు ఉంటుంది. ఈ సమయంలో లీన్ ప్రొటీన్‌కే ప్రాధాన్యమివ్వాలి. అంటే స్కిన్‌లెస్ చికెన్, గుండ్లు, చేప, సోయాలతో పాటు కొవ్వులేని పాలు, పెరుగు, చీజ్ వంటివి తినొచ్చు. రోజులో నూనె స్పూనుకి మించకూడదు. కూరగాయలు,పండ్లు, కొవ్వులు, చక్కెరలను అసలు దగ్గరికి రానివ్వకూడదు. అందుకే స్పూను వరకూ ఓట్ బ్రాన్ తొనొచ్చు. వీటితోపాటు రోజూ 8 గ్లాసుల నీరు తప్పనిసరిగా తాగాలి.

క్రూయిజ్ ఫేజ్: ఇది 12 నెలల వరకూ ఉంటుది. ఈ సమయంలో పిండి పదార్థాలు లేని కాయగూరలు, ఆకుకూరలు, దుంపలు, మాష్రూమ్స్, ఉల్లి, బ్రకలీ, క్యాలీఫ్లవర్ వంటి వాటిని ప్రాధాన్యమివ్వాలి. ఒకరోజు లీన్ ప్రొటీన్ డైట్ తీసుకుంటే మరోరోజు కాయగూరలను తీసుకోవాలి. ఓట్ బ్రాన్, రెండు స్పూన్ల నూనెనీ తీసుకోవచ్చు. పండ్లు, బంగాళదుంప, మొక్కజొన్న, గోధుమ, వరి, బార్లీ, మిల్లెట్లు, చక్కెర వంటివి తినకూడదు. కన్సాలిడేషన్ ఫేజ్: బరువు తగ్గడం మొదలుయ్యాక ఇది ప్రారంభమవుతుంది. అరకేజీ తగ్గిన ప్రతిసారి దీన్ని పాటించాలి. ఇది అయిదురోజులు ఉంటుంది. ఈ సమయంలో లీన్‌ప్రొటీన్లు, పిండిపదార్థాలు లేనికాయగూరలతోపాటు కార్బొహైడేట్స్ కొవ్వు ఉన్న పదార్థాలు, ఒక పండునీ తీసుకోవచ్చు. ఒకరోజు రైస్, నిచ్చన ఆహారాలు తీసుకోవచ్చు. రెండు స్పూన్ల ఓట్ బ్రాన్ రోజూ తప్పనిసరి అయితే తీపిపదార్థాలు, అరటి, ద్రాక్ష, చెర్రీస్‌కి అనుమతి ఉండదు. ఈ సమయంలో రోజూ కనీసపం 25 నిమిషాలు ఏదైనా వ్యాయామం తప్పనిసరి.

స్టెబిలైజేషన్ ఫేజ్: కోరుకున్నంత బరువు తగ్గగానే క్రూయిజ్ ఫేజ్‌ని పక్కన పెట్టి, ఈ దశ కొనసాగిస్తూ వెళ్లొచ్చు. ఇక్కడ మరీ నోరు కట్టుకోవాల్సిన పని ఉండదు. లీన్ ప్రొటీన్లను వారానికోసారి తీసుకోవచ్చు. వారంలో 2-3 సార్లు అన్నం, తీప పదార్థాలు, రోజూ పండ్లు, కాయగూరలు తినొచ్చు. అయితే రోజూ 3 స్పూన్ల ఓట్ బ్రాన్ తప్పనిసరి. నచ్చినవన్నీ తినమన్నారు కదాని ఇష్టానుసారం లాగిస్తే బరువు పెరుగు తారు. □

# శంఖం



అర్జునుడి శంఖం సాగరాన్ని అమృతం కోసం మధించిన సమయంలో శ్రీలక్ష్మీదేవితో చంద్రుడు, కామధేనువు, కల్పవృక్షం, శంఖం ఆవిర్భవించాయి. వైకుంఠనాథుడైన శ్రీ మహా విష్ణువు పాంచజన్యం అనే శంఖవును ధరించాడు. అందుకనే శంఖానికి పవిత్రత చేకూరింది. లక్ష్మీదేవితో పాటు జన్మించి నందున ఆమె రూపమని కొలుస్తారు. శంఖం నుంచి వెలువడే శబ్దం అనేక రుగ్మతలను నివారిస్తుంది. కురుక్షేత్ర యుద్ధంలో అర్జున రథసారథిగా జగన్నాటక సూత్రధారియైన శ్రీకృష్ణుడు పాంచజన్యాన్ని పూరించగా ధనంజయుడు దేవదత్తం అనే శంఖాన్ని పూరిస్తాడు. అలాగే పాండవ అగ్రజుడైన ధర్మరాజు అనంత విజయం అనే శంఖాన్ని భీముడు పౌండ్రకమ్, నకులుడు సఘోషం, సహదేవుడు మణిపుష్పకం అనే శంఖాలు పూరించారు. శంఖం ఆవిర్భావానికి సంబంధించి బ్రహ్మవైర్త పురాణంలో మరో కథ ఉంది. శంఖచూడుడనే రాక్షసుడు బ్రహ్మ అనుగ్రహంతో కృష్ణకవచాన్ని పొందాడు. తర్వాత స్వర్గంపై దండెత్తగా ఇంద్రుడు ఆ శంకరుడిని శరణుకోరాడు. శంఖచూడుడిని నిర్మూలించేందుకు విష్ణుమూర్తి సాయాన్ని పరమేశ్వరుడు కోరాడు. దీంతో విష్ణువు బ్రాహ్మణ రూపంలో శంఖ చూడుని అభిమానాన్ని పొంది కృష్ణకవచ ఉపదేశం పొందాడు. తరువాత శివుడు ఆ రాక్షసున్ని సంహరించాడు. అతని దేహం సముద్రంలో పడిపోగా ఆయన సతీమని తులసి తన పాతివ్రత్య మహిమతో శంఖంగా మార్చిందని తెలుస్తోంది. శంఖంలో పోసిన నీరు కొద్ది గంటల తరువాత శక్తిగత నీరుగా మారుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. దీని వల్లనే శంఖంలో పోస్తేనే తీర్థం అన్న నానుడి వచ్చింది. శంఖాల్లో పలు రూపాలు న్నాయి. దక్షిణభాగం తెరచివుంటే దోణావర్త శంఖం అంటారు. ఇది శ్రేష్టమైనదిగా భావిస్తారు. పూజామందిరంలో శంఖాన్ని కింద పెట్టకుండా పళ్లెంలో పెట్టాలి. శంఖం ఊదడం కూడా సాధన ద్వారానే అలవడుతుంది. □

ఆధ్యాత్మికం

# చిన్నారులు అబద్ధాలా!



చిన్న వయస్సులో అబద్ధాలా! ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు. అంచనా వేయండి.. పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో గమనించి పరిష్కారం వెతకండి. వాస్తవాలను వివరించండి.. వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు. మీరే రోల్‌మోడల్.. చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణ లో తాము మాత్రం ఆ పనిచేయరు. పైగా ఒక్కోసారి చిన్నారు లతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొనుక్కున్నామని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్ధాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడకూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. □

# పెసర మామిడి పచ్చడి

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు-ముప్పావు కప్పు, పెసరపప్పు-అరకప్పు, ఎండుమిర్చి-ఎనిమిది, జీలకర్ర-టీస్పూన్, బెల్లం-అర టీస్పూన్, ఉప్పు తగినంత. తాలింపు కోసం: ఆవాలు-అర టీస్పూన్, మినపప్పు-అర టీస్పూన్, ఎండుమిర్చి-రెండు, ఇంగువ - చిటికెడు, కరివేపాకురెబ్బ- ఒకటి, నూనె టేబుల్ స్పూన్.

**తయారీ :** పెసరపప్పును తక్కువ మంట మీద ఎర్రగా వేయించి చల్లార్చుకోవాలి. అలాగే జీలకర్ర, ఎండుమిర్చిలను కూడా వేయించి,చల్లార్చాలి. ఇప్పుడు పెసరపప్పు; జీలకర్ర, ఎండుమిర్చిలను మిక్సీలో వేసి పొడి చేయాలి. తర్వాత మామిడికాయ ముక్కలు, ఉప్పు, బెల్లం వేసి కొద్దిగా నీళ్లు పోసి మిశ్రమంలా తయారుచేసుకుని పక్కన పెట్టాలి. ఇప్పుడు కడాయిలో నూనె పోసి ఆవాలు, మినపప్పు వేసి కాస్త వేగాక ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ వేసి కొనినన సెకన్లపాటు వేయించి స్టవ్ కట్టేయాలి. ఈ తాలింపును పచ్చడిలో వేయాలి. ఈ మామిడికాయ, పెసర పచ్చడి అన్నం, రోటీల్లోకే కాకుండా దోసెల్లోకీ బాగుంటుంది. □



# చరిత్ర సృష్టించిన మహిళల టేబుల్ టెన్నిస్ టీమ్

## పారిస్ ఒలింపిక్స్‌లో మనికా, శ్రీజ, అర్చనల హవా

## పరుగులో సెమీస్‌కు కిరణ్ పహాల్

## గోల్ఫ్‌లో నిష్క్రమించిన శుభంకర్, గగన్‌జిల్




**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల టేబుల్ టెన్నిస్‌లో భారత్ టీమ్ సంచలనం సృష్టించింది. టేబుల్ టెన్నిస్ టీమ్ ఈ వెంట్‌లో క్వార్టర్స్‌కు భారత్ చేరింది. ప్రిక్వార్టర్స్‌లో 3-2 తేడాతో రొమేనియాపై విజయం సాధించింది. దీంతో మనికా బాత్రా, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ, అర్చనా కామత్‌లతో కూడిన త్రయం ఒలింపిక్స్‌లో టేబుల్ టేబుల్ టెన్నిస్ మహిళల టీమ్ ఈవెంట్‌లో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న తొలి భారత్ జట్టుగా చరిత్ర లిఖించింది. సోమవారం జరిగిన టేబుల్ టెన్నిస్‌లో తొలుత డబుల్స్‌లో ఆకుల శ్రీజ, అర్చనా కామత్ జోడీ అద్భుతంగా ఆడి మూడు గేమ్‌ల్లోనూ ఆధిక్యంలో నిలిచింది. 11-9, 12-10, 11-7తో దయాకోను, సమర ఎలిజబెటాను ఓడించడంతో భారత్ ఆధిక్యం దిశగా దూసుకెళ్లింది. ఆ తర్వాత సింగిల్స్ మెదటి మ్యాచ్‌లో మనికా బత్రా చెలరేగిపోయింది. 11-5, 11-7, 11-7తో బెర్నాడెట్టేను మట్టికరిపించింది. తర్వాత రొమేనియా పుంజుకుంది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గి 2-2తో స్కోరును సమం చేసింది. హోరాహోరీగా సాగిని సింగిల్స్ రెండో మ్యాచ్‌లో శ్రీజ 11-8, 4-11, 11-7, 6-11, 8-11 ఎలిజబెటా చేతిలో పోరాడి ఓడింది. మూడో మ్యాచ్‌లో అర్చనా కామత్ 5-11, 11-8, 7-11, 9-11తో బెర్నాడెట్టే చేతిలో పరాజయం చవిచూసింది. ఫలితాన్ని తేల్చే ఐదో మ్యాచ్‌లో దయాకోనుపై తొలి గేమ్‌లో మనికా 11-5తో సునాయసంగా గెలిచింది. రెండో గేమ్‌లో ప్రత్యర్థి నుండి గట్టి పోటీ ఎదురైనా 11-9తో నెగ్గింది. కీలకమైన మూడో గేమ్‌లో మనికా 0-2తో వెనకబడినా, తదుపరి పుంజుకుని 8-5తో ఆధిక్యంలో నిలిచింది. తర్వాత ప్రత్యర్థి జోరు పెంచడంతో భారత్ త్రయం విజయంపై ఉత్కంఠ నెలకొంది. చివరకు మనికా 11-9తో మూడో గేమ్‌ను సొంతం చేసుకోవడంతో భారత్ క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది.

**షూటింగ్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో పోరు**

పారిస్ ఒలింపిక్స్ షూటింగ్‌లో భారత్‌కు మరో కాంస్య పతకం సాధించే అవకాశం లభించింది. స్కీట్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ షూటర్లు మహేశ్వరి చౌహాన్-అనంత్‌జిత్ సింగ్ కాంస్య పతక పోరుకు అర్హత సాధించారు. మూడు రౌండ్లలో కలిపి భారత్ 146 పాయింట్లు దక్కించుకుని నాలుగో స్థానంలో నిలిచింది. చైనా జోడీ జియాంగ్, జియాన్లిన్ కూడా 146 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచింది. మూడు రౌండ్లలో మహేశ్వరి వరుసగా 24, 25, 25 (మొత్తం 74), అనంత్ 25, 23, 24 (మొత్తం 72) సాధించారు.

**మెరుగైన ప్రదర్శన చేసి సెమీస్‌కు కిరణ్ పహాల్**

అథ్లెటిక్స్ మహిళల 400 మీటర్ల పరుగు తొలి రౌండ్‌లో కిరణ్ పహాల్ మెరుగైన ప్రదర్శన చేసింది. హీట్ 5లో 52.51 సెకన్లలో పరుగు పూర్తి చేసి ఏడో స్థానంలో నిలిచింది. దీంతో సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించేందుకు రేపిచేంజ్ రౌండ్ రూపంలో మరో అవకాశం దక్కించుకుంది. రేపిచేంజ్ రౌండ్ ఈ నెల 6వ తేదీన ప్రారంభం కానుంది.

**గోల్ఫ్‌లో నిరాశే**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ గోల్ఫ్ ప్లేయర్లు నిరాశనే మిగిల్చారు. విశ్వ క్రీడల్లో గోల్ఫ్ ప్లేయర్లు శుభంకర్, గగన్‌జిత్ ఆట ముగిసింది. పారిస్ వేదికగా జరిగిన గోల్ఫ ఇండివిజ్యువల్ స్ట్రోక్ ప్లే రౌండ్-4లో శుభంకర్, గగన్‌జిత్‌లు ఇరువురూ నిష్క్రమించారు. ఈ పోటీలో శుభంకర్ 283 స్కోర్‌తో 40వ స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. అలాగే గగన్‌జిత్ 285 పాయింట్లతో 45వ స్థానానికి చేరుకోవడంతో పోటీ నుండి వైదొలగాల్సి వచ్చింది. అయితే గోల్ఫ్‌లో తక్కువ స్కోర్‌తో ఉన్న ప్లేయర్లు మెరుగైన ర్యాంక్ దక్కించుకోవడం విశేషం.



# పాక్ పర్యటనకు భారత్ నో

## రూ.544 కోట్లతో ప్లాన్ బి.. ఛాంపియన్ ట్రోఫీ కోసం ఐసిసి ప్రత్యమ్నాయం

**ఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ-2025 టోర్నీ నిమిత్తం పాకిస్థాన్ పర్యటనకు భారత్ అంగీకరించకపోవడంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రత్యమ్నాయంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఛాంపీయిన్ ట్రోఫీ కోసం 544 కోట్ల రూపాయలతో ప్లాన్ బిని ప్రతిపాదించింది. ఇదే సమయంలో ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఎలా సిద్ధమైందనే దానిపై ఇప్పటికీ ఈ విషయంపై ఏమీ చెప్పలేకుండా ఉంది. భారత్ జట్టు పాకిస్థాన్ వెళ్లి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడే అంశంపై ఇంకా పాక్ క్రికెట్ బోర్డు ఆశతో ఎదురు చూస్తూనే ఉంది. అంతేకాకుండా శ్రీలంకలో జరగబోయే ఐసీసీ టోర్నీకి తాము రాబోమని, ఇలా రకరకాలుగా భారత్‌పై పాక్ వత్తిడి తెచ్చే యత్నం చేస్తోంది. అయినా పాక్ వెళ్లే విషంలో ఏ మాత్రం భారత్ నిర్ణయంలో ఎటువంటి మార్పు వచ్చే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. దీంతో పాక్ ఛాంపీయన్ ట్రోఫీకి సంబంధించిన సన్నాహాలు సందిగ్ధంగా మారాయి. అయితే దీనిపై క్రికెట్ కౌన్సిల్ సన్నద్ధమవుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు టీమిండియా పాకిస్థాన్ వెళ్లే అవకాశాలు కనిపించకపోవడంతో ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు క్రికెట్ కౌన్సిల్ 544 కోట్ల రూపాయలతో ప్లాన్ బితో సిద్ధంగా ఉంది. కొలంబోలో ఇటీవల ముగిసిన వార్షిక సమావేశంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇతర బోర్డు సభ్యుల ముందు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ఇచ్చిన 65 మిలియన్ డాలర్లు (544 కోట్ల రూపాయలు కంటే ఎక్కువ)కు సంబంధించిన ప్లాన్ బిలో సమాచారం అందించింది. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ కోసం ఈ మొత్తాన్ని పాకిస్థాన్‌కు ఇప్పటికే ఐసీసీ అందించినట్లు సమాచారం. ఈవెంట్ కోసం పిసిబి అందుకున్న మొత్తం, టోర్నమెంట్ కోసం టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లకపోవడం వల్ల అయ్యే ఖర్చులను కూడా కవలర్ చేస్తుంది. అంటే పిసిబి అదనంగా మరింత నిధులు అందిస్తోంది. ఈ సొమ్ముతో పాకిస్థాన్ వెలుపల వేరే వేదికలో టీమిండియా, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లను నిర్వహించేందుకు ఉపయోగించనుంది. అంటే భారత్, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లు హైబ్రీడ్ పద్దతిలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ పద్దతిన శ్రీలంక లేదా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశాల్లో జరిపే విషయమై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పరిశీలిస్తోంది. హైబ్రీడ్ పద్ధతిన పాక్‌తో మ్యాచ్‌ల ఆడేందుకు ఇప్పటికే భారత్ ముందుకువచ్చినా, అందుకు పాక్ క్రికెట్ బోర్డు వ్యతిరేకించింది. అయితే క్రికెట్ కౌన్సిల్ మాత్రం ప్రత్యమ్నాయంలో భాగంగా హైబ్రీడ్ పద్ధతిన భారత్, పాక్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు నిమిత్తమే ప్లాన్ బిని తెరముందుకు తెచ్చింది.



# పారిస్‌లో భారత్ హాకీ దూకుడు

## నేడు సెమీఫైనల్ పోరు

## విశ్వ క్రీడల్లో భారత్‌కు మంచి ట్రాక్ రికార్డు

## గత ఒలింపిక్స్‌లో హాకీ ఖాతాలో 12 పతకాలు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ హాకీ జట్టు దూకుడును ప్రదర్శిస్తోంది. ఇప్పటికే క్వారన్టర్ ఫైనల్లో ప్రపంచ నంబర్ 2 బ్రిటన్‌ను ఓడించి సెమీస్‌కు చేరింది. 6న సెమీ ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధమైంది. ఏ మైనా ఈ ఒలింపిక్స్‌లో కూడా పతకాన్ని సాధించాలనే పట్టుదలతో భారత్ హాకీ జట్టు ఉంది. కాగా గత విశ్వ క్రీడల్లో భారత్ హాకీ జట్టుకు మంచి ట్రాక్ రికార్డు ఉంది. ఇప్పటి వరకూ జరిగిన గత ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ హాకీ జట్టు 12 పతకాలను సాధించింది. వీటిలో 8 స్వర్ణ పతకాలు, 3 కాంస్య పతకాలు, ఒక రజత పతకం ఉన్నాయి. 1928లో జరిగిన ఆమ్ స్టర్ డామ్ ఒలింపిక్స్‌లో ఫైనల్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌ను 3-0తో ఓడించిన భారత్ హాకీ జట్టు తన ఖాతాలో తొలి పతకాన్ని నమోదు చేసింది. ఒలింపిక్స్‌లో భారత్‌కు ఇదే తొలి, బంగారు పతకం కావడం విశేషం. అలాగే 1932లో లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత్ మరోసారి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. ఈ ఫైనల్స్‌లో భారత్ హాకీ జట్టు అమెరికాను 24-1తో ఓటమిపాల్చేసింది. ఒలింపిక్స్ హాకీ చరిత్రలో ఇది అతి పెద్ద విజయంగా నమోదైంది. అలాగూ 1936లో బెర్లిన్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో దిగ్గజ ప్లేయర్ ధాన్య చంద్ నేతృత్వంలో భారత్ జట్టు జర్మనీని 8-1 తేడాతో ఓడించింది. దీంతో హ్యాట్రిక్ గోల్డ్ మెడల్స్‌ను సాధించింది. కాగా రెండో ప్రపంచ యుద్ధం కారణంగా 1940, 1944లో ఈ విశ్వ క్రీడలు జరగ లేదు. తదుపరి 1848లో లండన్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించింది. స్వాతంత్ర్యం అనంతరం భారత్ హాకీ జట్టు సాధించిన తొలి పతకం ఇదే కావడం గమనార్హం. ఇక 1952 హెల్సింకి ఒలింపిక్స్‌లో నెదర్లాండ్‌ను ఓడించి భారత్ బంగారు పతకాన్ని సాధించింది. వరుసగా భారత్ కాతాలో ఇది ఐదో గోల్డ్ మెడల్‌గా నమోదైంది. 1956 మెల్ బోర్న్ ఒలిపిక్స్‌లో పాకిస్థాన్‌ను ఓడించి భారత్ హాకీ జట్టు మరో స్వర్ణాన్ని సాధించింది. దీంతో ఒలిపింక్స్‌లో భారత్ హాకీ జట్టుకు వరుసగా 6వ బంగారు పతకంగా రికార్డు చోటు చేసుకుంది. అదేవిధంగా 1960 రోమ్ ఒలింపిక్స్‌లో ఫైనల్‌లో పాకిస్థాన్‌పై భారత్ హాకీ టమ్ ఓడిపోయింది. అయితే రెండో స్థానంలో ఉండటంతో భారత్‌కు రజత పతకం దక్కింది. 1964 టోక్యో ఒలిపిక్స్‌లో పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకారాన్ని తీర్చుకుంది. ఈ ఒలిపింక్స్‌లో పాకిస్థాన్‌ను ఓడించి మరో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. 1968 మెక్సికో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం, 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్లో పాక్ చేతిలో ఓడిన భారత్ హాకీ టీమ్ కాంస్యం సాధించింది. 1980 మాస్కో ఒలింపిక్స్‌లో ఫైనల్‌లో స్పెయిన్‌ను ఓడించిన భారత్ మరో స్వర్ణాన్ని ఖాతాలో వేసుకుంది. ఇక 41 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత 2021 టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌కు కాంస్యం దక్కింది. 5-4 తేడాతో జర్మనీని ఓడించి పతకాన్ని దక్కించుకుంది. ఇప్పుడు ఈ పారిస్ ఒలింపిక్స్‌లో కూడా అదరగొట్టి మరో పతకాన్ని ఖాతాలో వేసుకోవాలని భారత్ హాకీ జట్టు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

# పారిస్‌లో భారత్ పురుషుల హాకీ టీమ్‌కు షాక్

## నిబంధనల ఉల్లంఘనపై డిఫెండర్ అమిత్ రోమిదాస్ సస్పెన్షన్



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల జట్టుకు భారీ షాక్ తగిలింది. డిఫెండర్ అమిత్ రోహిదాస్ ఒక మ్యాచ్ సస్పెన్షన్‌కు గురయ్యాడు. అతడు తాజాగా గ్రేట్ బ్రిటన్‌తో జరిగిన క్వార్టర్ ఫనల్ మ్యాచ్‌లో హాకీ ఫెడరేషన్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించాడని ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఎఫ్ఐహెచ్) పేర్కొంది. ఈ మేరకు అమిత్‌ను ఒక మ్యాచ్ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఫెడరేషన్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో అతడు ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్ మ్యాచ్‌కు దూరం కానున్నాడు కాగా ఈ నెల 6వ తేదీన జర్మనీతో టీమిండియా హాకీ జట్టు తలపడనుంది. దీంతో భారత్ ఈ మ్యాచ్‌లో 16 మందితో ఆడాల్సి ఉండగా, అమిత్ సస్పెండ్‌తో 15 మంది స్క్వాడ్‌తోనే బరిలోకి దిగాల్సి ఉంటుంది.

# వాణిజ్యం

# రూ.15 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, ఆగస్టు 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీనష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఆరంభంలోనే 2,400 పాయింట్ల నష్టంతో ట్రేడింగ్‌ను ఆరంభించిన సెన్సెక్స్, ఇంట్రాడేలో 2600 పాయింట్ల వరకు నష్టాల్లోకి జారుకుంది. నిఫ్టీ 24,300 దిగువన ఖాతా తెరిచిన నిఫ్టీ, ఓ దశలో 24వేల స్థాయిని కోల్పోయింది. ఆఖర్లో కాస్త కోలుకుని 24వేల ఎగువన ముగిసింది. దలాల్ స్ట్రీట్‌లో ఒక్కసారిగా ఏర్పడిన కుదుపు కారణంగా రూ.15 లక్షల కోట్లు ఆవిరైంది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.457 లక్షల కోట్ల నుంచి రూ.442 లక్షల కోట్లకు పడిపోయింది. చివరికి సెన్సెక్స్ 2,222.55



పాయింట్లు నష్టపోయి 78,759.40 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 662 పాయింట్లు నష్టపోయి 24,055 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.02గా ఉంది. హిందుస్థాన్ యూనిలీర్, నెస్లే ఇండియా వంటి షేర్లు మాత్రమే లాభాల్లో కొనసాగాయి. టాటా మోటార్స్ 7.32శాతం, అదానీ పోర్ట్స్ 5.93శాతం, టాటా స్టీల్ 5.31శాతం, ఎస్‌బిఐ 4.34శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 4.19శాతం ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.35డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 2,465 డాలర్ల స్థాయిలో కొనసాగింది. అమెరికాలో జులైనెలలో ఉద్యోగాల కల్పన అంచనాల కంటే నెమ్మదించింది. దీంతో మాంద్యం ముంచుకొస్తుందనే ఊహాగానాలు బలపడ్డాయి. వ్యవసాయేతరరంగాల్లో జులై నెలలో 1.14 లక్షల ఉద్యోగాలు మాత్రమే నమోదైనట్లు అక్కడి లేబర్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. వాస్తవానికి ఇది 1.75 లక్షల వరకు ఉండొచ్చని ముందుగా అంచనా వేశారు. జనాభావృద్ధికి అనుగుణంగా ఉపాధి అవకాశాలను కల్పించాలంటే ఈ సంఖ్య 2 లక్షల వరకు ఉండాలని గణాంకాలు చెబుతున్నాయి. వాస్తవంగా ఆ సంఖ్య చాలా దిగువన ఉండడంతో మాంద్యం రావొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. మరోవైపు అక్కడ నిరుద్యోగిత రేటు 4.3 శాతానికి చేరుకుంది.

# నేటి నుంచే ఆర్‌బిఐ మానిటరీ పాలసీ మీట్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఆగస్టు 6 నుంచి 8 వరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మానిటరీ పాలసీ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీరేట్లను తగ్గిస్తారా లేదా అనేది నిర్ణయించనున్నారు. ఆర్‌బిఐ ఫిబ్రవరి 2023 నుంచి దేశంలో వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తోంది. మానిటరీ పాలసీకి సంబంధించి వివరాలనుఆగస్టు 8న ఆర్‌బిఐగవర్నర్ వెల్లడించనున్నారు. ఆర్‌బిఐ సమావేశం వేళ అందరి దృష్టి రెపో రేటుపైనే ఉంది. దాదాపు ఏడాదిన్నరగా ఆర్‌బిఐ రెపోరేటును 6.5శాతం వద్ద స్థిరంగా ఉంచింది. ఈ సారి కూడా రెపోరేటులో ఎలాంటి మార్పు ఉండబోదని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. వడ్డీరేట్లను తగ్గించే ముందు ఆర్‌బిఐ మరికొంత కాలం వేచి ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయంతో ప్రస్తుతం ఆర్‌బిఐ రెపోరేటులో ఎలాంటి మార్పును చేయడం లేదు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కూడా వడ్డీరేట్లను స్థిరంగా ఉంచింది. ఫెడరల్ రిజర్వ్ భవిష్యత్తులో వడ్డీరేట్లను తగ్గించే సూచనలు కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఆర్‌బిఐ ద్రవ్య విధాన



కమిటీ సమావే శానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ ఆర్థిక వృద్ధిరేటు కూడా సరైన వేగాన్ని కొనసాగిస్తోందని నిపుణులు చెబుతున్నారు. చివరి సారిగా ఫిబ్రవరి 2023లో సెంట్రల్ బ్యాంకు రెపోరేటును 6.5 శాతానికి పెంచింది. దీని తర్వాత 7 సార్లు దానిలో ఎటువంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం కూడా 5.1శాతంగా ఉంది. ఇది మరింత తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం తగ్గితే ఆర్‌బిఐ వడ్డీరేట్లను తగ్గించే అవకాశం ఉంది. ద్రవ్యో ల్బణాన్ని 4శాతం వద్దే ఉంచాలనుకుంటున్నామని ఆర్‌బిఐ గత సమావేశం తర్వాత చెప్పారు.

# 70 యేళ్లకు గౌతమ్ అదానీ రిటైర్‌మెంట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ తన వారసత్వ ప్రణాళికను ప్రకటించారు. 70యేళ్ల వయసులో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయన వయసు 62 యేళ్లు. 2023లో తన కుమా రులకు వ్యాపారాలను అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ విషయాలను ఆయన తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. బాధ్యతల బదిలీ ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా, సజావుగా జరగాలని రెండో తరానికి సూచించి నట్లు అదానీ పేర్కొన్నారు. ప్రస్తుతం



అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ దాదాపు 213 బిలియన్ డాలర్లు. మొత్తం 10 నమోదిత సంస్థలు ఉన్నాయి. మౌలికం, పోర్టులు, షిప్పింగ్, సిమెంట్, స్వచ్ఛ ఇంధనం, విమానాశ్రయాలు, మీడియా సహా పలు రంగాల్లోకి అదానీ గ్రూప్ విస్తరించింది. తన తర్వాత వ్యాపారాలను ఉమ్మడిగా నిర్వహిస్తారా లేక ఎవరికి వారు వేరుగా ఉంటారా అని కుమారులు కరణ్, జీత్‌లతో పాటు సోదరుల వారసులు ప్రణవ్, సాగర్‌లను ప్రశ్నించినట్లు ఈ ఇంటర్వ్యూలో గౌతమ్ అదానీ వెల్లడించారు.

# ఆరోగ్య బీమాపై జిఎస్‌టి..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంపై వస్తు, సేవల పన్ను తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జిఎస్‌టి రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఈ మేరకు లోక్ సభ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి సోమవారం లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జిఎస్‌టిని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ కూడా ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించాలంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18శాతం చొప్పున జిఎస్‌టి వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే పేదలు, దివ్యాంగుల కోసం ఉద్దేశించిన రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్, జన ఆరోగ్య బీమా పాలసీ, నిర్మయ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వంటి కొన్ని రకాల



బీమీ పాలసీ ప్రీమియంలను జిఎస్‌టి నుంచి మినహాయించినట్లు చౌధరిచెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.8,262.94 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.7,638 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.5,354 కోట్లు ఆరోగ్య బీమాపై జిఎస్‌టి రూపంలో వచ్చినట్లు మంత్రి చెప్పారు. జిఎస్‌టి తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# దిగివచ్చిన పప్పుల ధరలు!

**ముంబై, ఆగస్టు 5:** ఆకాశాన్నంటుతున్న ఆహార పదార్థాల ధరలతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు గుడ్‌న్యూస్ వచ్చింది. దాదాపు యేడాది కాలంగా పెరుగుతూ వస్తున్న పప్పుల ధరలు ఇప్పుడు తగ్గడం ప్రారంభించాయి. రానున్న నెలల్లో పప్పుల ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. గత నెల రోజులుగా దేశంలోని వివిధ మార్కెట్‌లలో పప్పుల ధరలు తగ్గుముఖం పట్టాయని కూడా కొన్ని కథనాలు



వెలువడ్డాయి. కందిపప్పు, పెసరపప్పు, మినప పప్పుల ధరలు తగ్గుతున్నాయని ఓ నివేదిక పేర్కొంది. పప్పుల రిటైల్ ద్రవ్యోల్బణం జనవరిలో 19.54శాతం ఉండగా, జూన్‌లో 16.07 శాతానికి తగ్గింది. వినియోగదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం కందిపప్పు రిటైల్ ధరలు కిలోకు రూ.160కి దిగివచ్చాయి. నెల క్రితంతో పోలిస్తే ఇది 5.8శాతం తగ్గదల నమోదు అయింది. మైసూర్ పప్పు నెల క్రితం కంటే 10శాతం తగ్గింది. గత నెల రోజులుగా ప్రధాన మండీల్లో కందిపప్పు, ఇతర పప్పు ధరలు 4శాతం తగ్గాయని అధికారులు చెబుతున్నారు. రానున్న నెల్లల్లో పప్పుల ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ప్రయత్నాల వల్ల దిగుమతులు పెరగడమే ధరలు తగ్గడానికి కారణంగా చెబుతున్నారు. పప్పుల ధరలను నియంత్రించడానికి, కందిపప్పు, పెసరపప్పు, మైసూర్ పప్పుల సుంకం రహిత దిగుమతిని ప్రభుత్వం 31 మార్చి 2025 వరకు పొడిగించింది. దీంతో పప్పుల దిగుమతి పెరుగుతోంది.

# దేశీయ రూట్లలోనూ ఇండిగో బిజినెస్ క్లాస్




**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కీలక నిర్ణయం తీసుకుంది. 12 ఎంపిక చేసిన దేశీయ మార్గాల్లో బిజినెస్ క్లాస్ సీట్లను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించింది. నవంబర్ మధ్య నుంచి ఇవి అందు బాటులోకి వస్తాయని తెలిపింది. సంస్థ కార్యకలాపాలు ప్రారంభమై 18 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ విషయాలు వెల్లడించింది. కొత్తగా ప్రవేశపెట్టనున్న బిజినెస్ క్లాస్ టిక్కెట్లు మంగళవారం నుంచే బుకింగ్‌కు అందుబాటులోకి వసానతయని ఇండిగో సిఇఒ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, విస్తారా మాత్రమే దేశీయ మార్గాల్లో బిజినెస్ క్లాస్ సీట్లను ఆఫర్ చేస్తున్నాయి. ఈ సంద ర్భంగా ఇండిగో బ్లూచిప్ పేరిట కస్టమర్ లాయల్టీ ప్రోగ్రామ్‌ను కూడా తీసుకొస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం మరో ఏడు అంతర్జాతీయ గమ్యస్థానాలకు విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు ఇండిగో తెలిపింది. ప్రస్తుతం ఈ సంస్థ రోజూ 2వేల విమాన సర్వీసులను 120 గమ్యస్థానాలకు నడుపుతోంది. వీటిలో 33 విదేశీ నగరాలున్నాయి. దేశీయ విమానయాన సర్వీసులలో ఇండిగో మార్కెట్ వాటా 61శాతం. జూన్ చివరి నాటికి ఈ కంపెనీ వద్ద 382 విమానాలున్నాయి. వీటిలో 18 లీజుపై తీసుకున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.